WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శుక్రవారం, 07 ఫిబ్రవరి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 37
పేజీలు: 08 | వెల: రూ.2:00



## జాతీయ హెూదా సాధ్యం కాదు

**ప్రాజెక్టులో సాంకేతిక, ఆర్థిక మదింపు లేకుండా ఇవ్వలేం**

**పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్ట్ పై కేంద్ర ప్రభుత్వం స్పష్టం**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి6(సాక్ష్యం): పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్ట్ కు జాతీయ హెూదా కల్పించడం సాధ్యం కాదని తేల్చి చెప్పింది. ప్రాజెక్టులో

మిగతా 2 లో..



## యూజీసీ నిబంధనలు దేశ సంస్కృతిపై దాడి

- ఆర్ఎస్ఎస్ భావజాలం జొప్పించే ప్రయత్నం
- డీఎంకే ఆందోళనలో రాహుల్ విమర్శలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి6(సాక్ష్యం): యూజీసీ ముసాయిదా విద్యాపరమైన చర్య మాత్రమే కాదని, ఇది మన చరిత్ర, సంప్రదాయం, సంస్కృతి, భాషలపై దాడి చేసేందుకు ఆరెస్సెస్ చేస్తున్న ప్రయత్నం అని కాంగ్రెస్ ఎంపి, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఇదే విషయాన్ని తాను కొంతకాలంగా చెబుతున్నానని అన్నారు.

మిగతా 2 లో..

# సమన్వయంతో సాగండి

### స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా దూసుకెళ్లాలి

### బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణలపై ప్రజలకు వివరించాలి

- విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాల్సిందే
- స్థానిక ఎన్నికల్లో ఏకగ్రీవాలపై దృష్టి సారించండి
- సమస్యలు ఉంటే నేరుగా నాతో చెప్పుకోండి
- సీఎల్పీ భేటీలో ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ దిశానిర్దేశం
- కులగణనపై విపక్షాల విమర్శలు తిప్పికొట్టాలి
- పీసీసీ కార్యవర్గం రూపకల్పనపై సలహాలు తీసుకున్నాం
- పార్టీ నిర్మాణం, పథకాల అమలుపై పరిపూర్ణంగా చర్చించాం
- ఈ నెలలోనే రెండు భారీ బహిరంగ సభలు నిర్వహిస్తాం
- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి



కులగణన, ఎస్సీ వర్గీకరణ నిర్ణయాలపై నెలాఖరులోగా రాష్ట్రంలో రెండు భారీ బహిరంగ సభలను నిర్వహించనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. కులగణన సర్వేపై సూర్యాపేటలో లక్షలాది మందితో.. ఎస్సీ వర్గీకరణపై గజ్వేల్ (లేదా) నర్సాపూర్‌లో భారీ బహిరంగ సభలు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఈ సభలకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ఆహ్వానించేందుకు ఢిల్లీ వెళుతున్నామన్నారు. దేశంలోనే తొలిసారి కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసిన తీరు గురించి రాహుల్‌కు, ఖర్గేకు వివరించనున్నట్లు వెల్లడించారు. కాగా.. ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేల్లో పలువురు.. తీన్మార్ మల్లన్న వ్యవహారశైలిని తప్పుబట్టారు. పార్టీ లైన్ దాటి మాట్లాడిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందేనని డిమాండ్ చేశారు. ఇక.. రైతు రుణమాఫీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు వంటి అనేక పథకాలు అమలు చేస్తున్నా వాటిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లలేక పోతున్నామని పార్టీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తదితరులు ఆవేదన వెలిబుచ్చారు.

హైదరాబాద్,ఫిబ్రవరి6(సాక్ష్యం): స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కొత్త, పాత నేతలు సమన్వయంతో సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి దీపాదాస్ మున్షీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల్లో కొత్త పాత నేతలు సమన్వయంతో సాగితేనే స్థానిక సంస్థల్లో పాగా వేయగలమని సూచించారు. కామారెడ్డి డిక్లరేషన్ కు అనుగుణంగా బీసీ కులగణన చేపట్టామని, ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతా చేస్తున్నాయని, వాటిని తిప్పికొట్టేందుకు ఉత్తర తెలంగాణలో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేద్దామని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన ప్రాభవాన్ని నిలబెట్టుకోవాలని, ప్రతీ స్థాయిలో విజయాన్ని సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలకు స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారు. అలాగే సమస్యలపై


మిగతా 2 లో..

## నేడు కేంద్ర కేబినెట్ ముందుకు కొత్త ఆదాయచట్టం

**ఆమోదం అనంతరం పార్లమెంట్‌కు..**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి6(సాక్ష్యం): ప్రస్తుత ఆదాయపు పన్ను చట్టం స్థానంలో త్వరలో కొత్త చట్టం రాబోతోంది. దీనికి సంబంధించిన బిల్లును వచ్చే వారం పార్లమెంట్‌లో కేంద్రం ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. పాత చట్టంతో పోలిస్తే ఇందులోని నిబంధనలు అందరికీ అర్థమయ్యేలా ఉండబోతున్నాయని

మిగతా 3 లో..



## సరికొత్తగా పరీక్షాపే చర్చా కార్యక్రమం

**ఫిబ్రవరి 10న ఢిల్లీ భారత్ మండపం వేదిక**

**ప్రధానితో పాటు దీపికా పడుకోనే జగ్గీవాసుదేవ్ తదితరుల రాక**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి6(సాక్ష్యం): విద్యార్థుల్లో పరీక్షలంటే భయాన్ని పోగొట్టేందుకు ప్రధానమంత్రి ఏటా 'పరీక్షా పే చర్చ' కార్యక్రమాన్ని నిర్వహిస్తోన్న మోడీ... ఈ ఏడాది కూడా ఫిబ్రవరి 10న దిల్లీలోని భారత్ మండపం టౌన్ హాల్‌లో ఏర్పాటుచేశారు. అయితే, ఎప్పటి మాదిరిగా కాకుండా ఈసారి 'పరీక్షా పే చర్చ

మిగతా 3 లో..

# అంబేడ్కర్‌ను ఏనాడూ గౌరవించని కాంగ్రెస్


### ఓట్ల కోసం జైభీమ్ నినాదాలు చేస్తోంది

- అంబేడ్కర్‌ను ఓడించేందుకు అనేక కుట్రలు చేసింది
- రాజ్యసభలో మరోమారు కాంగ్రెస్‌ను దుయ్యబట్టిన మోడీ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి6(సాక్ష్యం): రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ పట్ల కాంగ్రెస్‌కు ఏనాడూ గౌరవం లేదని ప్రధాని మోడీ అన్నారు. ఓట్ల రాజకీయంకోసం ఇప్పుడు ఆయన పేరును వాడుకుంటోందని మండిపడ్డారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై రాజ్యసభలో ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని మారోసారి టార్గెట్ చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పినదంతా.. కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించేదని అన్నారు.. బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ దుర్వినియోగం చేసిందని ఆరోపించారు, సామాజిక సంస్కర్త పట్ల ఆ పార్టీ దారుణంగా ప్రవర్తించిందన్నారు.. అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఎప్పుడూ గౌరవించలేదు.. అంబేద్కర్‌ను ఓడించేందుకు కుట్రలు చేసిందని విమర్శించారు.. కానీ, ఇప్పుడు ఓట్ల కోసం జై భీమ్ నినాదాలు చేస్తోంది.. కాంగ్రెస్ రంగులు మార్చే పార్టీ అని దుయ్యబట్టారు.. ఎస్సీ, ఎస్టీల ఆర్థిక వెనుకబాటు తనాన్ని అంబేద్కర్ తొలగించాలని

మిగతా 2 లో..



### వలసదారులను తిప్పిపంపడం

# కొత్తేమీకాదు

- ఏళ్లుగా అక్రమ వసలదారులను పంపిచేస్తున్న అమెరికా
- ఇది మన దేశానికే కాదు.. అన్ని దేశాలకు వర్తిస్తుంది
- రాజ్యసభలో విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రకటన
- వలసదారులకు బేడీలు వేశారని విపక్ష ఎంపిల ఆందోళన

న్యూఢిల్లీ,ఫిబ్రవరి6(సాక్ష్యం): అమెరికా నుంచి అక్రమ వలసదారుల తరలింపు పక్రియ కొత్తదేమీ కాదని భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. అమెరికాలో ఏళ్ల నుంచి అక్రమ వలసదారుల తరలింపు పక్రియ జరుగుతూనే ఉంది. ఇది ఏ ఒక్క దేశానికి సంబంధించిన విధానం కాదు. అన్నిదేశాల అక్రమ వలసదారులను అమెరికా వెనక్కి పంపిస్తోంది. 2012లో ఈ సంఖ్య 530గా ఉండగా.. 2019లో 2వేలకు పైగా ఉంది. అక్రమ వలసలను అరికట్టేందుకు కఠినంగా వ్యవహరించాలి. తమ దేశస్థులు విదేశాల్లో చట్టవిరుద్ధంగా ఉంటే వారిని స్వదేశాలకు రప్పించడం ఆయా దేశాల

మిగతా 2 లో..

## ఇమ్మిగ్రేషన్ చట్టాలను అమలు చేస్తున్నాం

**వలసదారులను పంపివేతపై అమెరికా వివరణ**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి6(సాక్ష్యం): తమదేశంలో అక్రమంగా ఉంటున్న భారత వలసదారులను వెనక్కి పంపడంపై అమెరికా స్పందించింది. తమ దేశం, ప్రజల భద్రత కోసం ఇమ్మిగ్రేషన్ చట్టాలను అమలు చేయడం అత్యంత ఆవశ్యకమని, అది తమ

మిగతా 3 లో..

## బంగ్లాదేశ్‌లో మళ్లీ హింస

**షేక్ హసీనా తండ్రి ఇంటికి నిప్పంటించిన ఆందోళనకారులు**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి6(సాక్ష్యం): బంగ్లాదేశ్‌లో నిరసనకారులు మరోసారి రెచ్చిపోయారు. మాజీ ప్రధాని షేక్ హసీనా తండ్రి, బంగబంధుగా పేరొందిన షేక్ ముజిబుర్ రెహమాన్ ఇంటికి నిప్పంటించారు. అది కూడా షేక్ హసీనా సామాజిక మాధ్యమం వేదికగా ప్రసంగిస్తున్న సమయంలో పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ఇంటిని ధ్వంసం చేశారు. ఈ ఘటనపై హసీనా స్పందిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు భవనాన్ని కూల్చివేయవచ్చు,

మిగతా 3 లో..

## తెలంగాణకు గుడ్‌న్యూస్ చెప్పిన కేంద్రం

**రూ. 176.5 కోట్ల విడుదలకు ఆమోదం**

హైదరాబాద్,ఫిబ్రవరి6(సాక్ష్యం): జాతీయ రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ "రాష్ట్రాలకు ప్రత్యేక ఆర్థిక పెట్టుబడి పథకం "కింద తెలంగాణకు రూ.176.5 కోట్ల విడుదలకు ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద నిర్దేశించిన మైలురాయిని సాధించినందుకు రాష్ట్రాలు ప్రోత్సాహక మొత్తాన్ని పొందేందుకు అర్హులు. తెలంగాణ రాష్ట్రానికి జాతీయ రోడ్డు రవాణా శాఖ అదనపు ప్రోత్సాహక సహాయం అందించింది. తెలంగాణ ఈ పథకం ద్వారా మైల్ స్టోన్ 1లో రూ.51.5 కోట్లు , మైల్ స్టోన్ 2లో రూ.125 కోట్లకు అర్హత పొందింది.

మిగతా 3 లో..



# యూజీసి జోక్యమెందుకు?

### వీసీల నియామకంలో యూజీసీ పెత్తనం సరికాదు



### విద్యార్థుల ప్రయోజనాలకు ఇది విఘాతం

### కేంద్రమంత్రికి కేటీఆర్ వినతి పత్రం అందచేత

### ఎన్‌హెచ్ 365 పొడిగించాలని గడ్కరీకి కేటీఆర్ వినతి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి6(సాక్ష్యం): యూజీసీ నూతన మార్గదర్శకాలపై తమ అభిప్రాయాలను కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు నివేదించినట్లు మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఈ మేరకు ఆయన దిల్లీలో మీడియాతో మాట్లాడారు. తమ అభిప్రాయాలను తెలియజేసేందుకు కేంద్ర మంత్రిని కలిసినట్లు చెప్పారు. రాష్ట్ర వర్సిటీల్లో సెర్చ్ కమిటీల బాధ్యతను గవర్నర్‌కు అప్పగించేలా నిబంధనలు రూపొందించారన్నారు. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసేలా కొత్త మార్గదర్శకాలు తీసుకొచ్చారని పేర్కొన్నారు. 'నూతన నిబంధనల వల్ల ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థులకు నష్టం జరుగుతుంది. గవర్నర్ల ద్వారా వర్సిటీలను కేంద్రం అధీనంలోకి తీసుకోవాలనుకుంటున్నారు. యూజీసీ నిబంధనల

మిగతా 3 లో..

# సంపాదకీయం

## రాజకీయాల్లో కూడా మాదిగలకు రిజర్వేషన్లు దక్కాలి !

ఎస్సీ వర్గీకరణ విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశానికి, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందనడంలో సందేహం లేదు. ఇదో చారిత్రక నిర్ణయంగానే చూడాలి. అయితే కేవలం ఉద్యోగాల్లో మాత్రమే గాకుండా ప్రథమంగా రాజకీయ రిజర్వేషన్లు దక్కాలి. అది కూడా ఎల్లకాలం ఒకే కుటుంబానికి ఎస్సీ రిజర్వేషన్లు దక్కరాదు. అంతేగాకుండా ఒకే కుటుంబం రిజర్వేషన్లు తన్నుకుపోవడం కూడా సరికాదు. నిజానికి నిజమైన ఉద్యమం ఇక్కడే మొదలు కావాలి. మందకృష్ణ వీలయితే రాజకీయ ఉద్యమం మొదలు పెట్టాలి. రాజకీయ పదవుల్లో రిజర్వేషన్లు రావాలన్న నినాదం ఎత్తుకోవాలి. తెలంగాణలో తీసుకుంటే కాకాగా పేరున్న వెంకటస్వామి కుటుంబమే మూడు రాజకీయ పదవులు పొందింది. ఇదో రకంగా రిజర్వేషన్లను అపహాస్యంచేయడమే. ఇది ఒకక ఎస్సీల్లోనే కాదు..అన్ని స్థానాల్లో కుటుంబానికి ఒక్కటే సీటు అన్న నినాదం రావాలి. నినాదం కాస్తా రాజ్యాంగ నిర్ణయం కావాలి. కేంద్రంలోసోనియా కుటుంబంలో మూడు పదవులు అంటే ముగ్గురు ఎంపిలుగా ఉన్నారు. తెలంగాణలోనే కెసిఆర్ కుటుంలో నలుగురై దుగురు, చంద్రబాబు కుటుంబంలో నలుగురైదుగురు ఉంటున్నారు. ఓవైసీ కుటుంబంలో ఇద్దరు అన్నదమ్ముల్లో ఇద్దరికిద్దరు జీవితాంతం ఎంపిగా, ఎమ్మెల్యేగా ఉంటున్నారు. ఇలాంటి వాటిపై ఆంక్షలు ఉండాలి. ఒకే కుటుంబ మూలాలు ఉన్న వారికి ఒక్కటే సీటు అన్న రాజ్యాంగ నిర్ణయం రావాలి. ఒక్కరు రెండు పర్యాయాలకు మించి రాజకీయ పదువులు పొందకుండా చూడాలి. ఎస్సీవర్గీకరణ నేపథ్యంలో ప్రజలంతా ఇలాంటి పోరాటాలు చేయాలి. వేల ఏళ్లుగా షెడ్యూల్డ్ కులాలు అట్టడుగు స్థాయిలో ఉంటున్నారు. వీరంతా వేల సంవత్సరాలనుంచి సామాజిక హక్కులు దక్కకుండా అస్పృశ్యత, అంటరాని తనాన్ని అనుభవించారు.వారికి రాజకీయంగా కూడా పదవులు గట్టిగా దక్కడం లేదు. దక్కినా బిచ్చం మాదిరిగా వేస్తున్నారు. రిజర్వేషన్లు ఉండబట్టి వీరంతా అక్కడక్కడా కొంత ప్రాతినిధ్యం పొందుతున్నారు. రాజ్యాంగంలో15 శాతం రిజర్వేషన్లు కల్పించారు. అయితే ఈ రిజజర్వేషన్లు కూడా కొందరికే దక్కుతు న్నాయి. ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ కారణంగా కొంత మెరుగు పడవచ్చు. మాదిగ ఉపకులాల్లో మరీ అధ్వాన్నంగా ఉన్న వారెందరో ఉన్నారు. షెడ్యూల్డ్ కులాల్లో (ఎస్సి)59 ఉపకులాలు ఉన్నాయని లెక్కలు చెబుతున్నాయి. అయితే ఇందులో ప్రధానంగా ఉన్న కులాలు మాదిగ, మాలలు. ఇందులోనూ మాలలే ఎక్కువ శాతం రిజర్వేషన్లు అనుభవిస్తున్నారు. జనాభాపరంగా అత్యధికంగా ఉన్నప్పటికీ సామాజికంగా బాగా వెనుకబడ్డ కులం మాదిగ వర్గం మాత్రమే. మాదిగ కులంలోనూ ఇంకా అట్టడుగు స్థాయికి చెందిన డక్కలి వంటి వారు ఉన్నారు. మెజారిటీ జనాభా గల మాదిగ కులానికి రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లలో తగిన వాటా దక్కకపోవడమే కారణంగానే మందకృష్ణ ఉద్యమించాల్సి వచ్చింది. కానీ రాజకీయాలు పెత్తందార్లు, ఉన్నత వర్గాల చేతుల్లో ఉన్న కారణంగా మాదిగల రిజర్వేషన్ పోరాటం మూడు దశాబ్దాలుగా కొనసాగింది. వీరి మధ్య అసమానతల నేపథ్యంలో మాల, మాదిగల మధ్య వైరుధ్యం పెరిగింది. అందుకే తమజాతికి న్యాయం జరగాలన్న పట్టుదలతో మంద కృష్ణమాదిగ నేతృత్వంలో 1994న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పడింది. దీని ఆధ్వర్యంలో ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణ ఉద్యమం మొదలైంది. దీంతో అనాటి ఉమ్మడి ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 1996లో వర్గీకరణ అంశంపై జస్టిస్ పి.రామచంద్ర రాజు కమిషన్ నియమించారు. ఈ కమిషన్ షెడ్యూల్డ్ కులాల్ని వెనకబాటుతనం ఆధారంగా ఎ, బి, సి, డిలుగా వర్గీకరణ చేయాలనీ సిఫార్సు చేసింది. ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణను విద్య, ఉద్యోగాల్లో వర్తింప చేయాలని సూచించింది. ఈ కమిషన్ నివేదిక మేరకు 2000 నుంచి అమలు పరిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సి ఉప వర్గీకరణను సుప్రీంకోర్టులో సవాల్ చేయడంతో 2004లో కొట్టివేశారు. దీంతో మాదిగ ఉప కులాలు నిరసన వ్యక్తం చేసి, వర్గీకరణ చట్టబద్ధతకై కేంద్రంపై ఒత్తిడి తెచ్చారు. ఈ నేపథ్యంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం 2007లో ఉషా మెహ్రా కమిషన్‌ను నియమించినది. ఈ కమిషన్ కూడా రిజర్వేషన్ల వర్గీకరణ అవసరమని నొక్కి చెప్పింది. కానీ ప్రభుత్వాలు ఓట్ల రాజకీయం కోసం ఇన్నాళ్లు దాటవేశారు. అయినా చివరకు పోరాటానికి గుర్తింపు దక్కింది. సుప్రీంకోర్టు కూడా ఈ విషయంలో వాస్తవాలు గుర్తించి వర్గీకరణకు ఆమోదం ఇచ్చింది. సుప్రీం కోర్టు తీర్పులో ఎస్సి కులాల్లో ఎక్కువ, తక్కువలున్నాయని దేశం గుర్తించింది. సామాజిక, ఆర్థిక స్థితిగతుల గణాంకాలు సేకరించి, వాటి ఆధారంగా ఉపవర్గీకరణ చేయాలనీ స్పష్టం చేసింది. మాదిగలు కన్నా తక్కువ సంఖ్యా బలం ఉన్న మాలల ఇంతకాలం రిజర్వేషన్‌లను అనుభవించారు. ఎస్సి వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును అధ్యయనం చేసిన తెలంగాణ ప్రభుత్వం , తీర్పును అమలు చేసేందుకు అసెంబ్లీ వేదికగా చర్చించి ఆమోదించడం శుభపరిణామం. ఈ క్రమంలో వీరికి రాజకీయంగా కూడా రిజర్వేషన్లు దక్కాల్సి ఉన్నాయి. దేశంలోని అన్ని రాష్ట్రాలు తెలంగాణను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాల్సి ఉంది. కేంద్రం కూడా రాజకీయ రిజర్వేషన్లలో వీరి వాటాను గుర్తించి రాజ్యాంగ సవరణలు చేస్తే మరీమంచిది. పనిలో పనిగా రాజకీయ రిజర్వేషన్లలో మార్పులు తీసుకుని రావాల్సిన ఆగత్యం గుర్తించాలి. ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణతోనే దళితుల్లో సామాజిక న్యాయం సాధ్యం కాదు. దీన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలి. అన్ని రంగాలలో వీరిని ముందుకు తీసుకువెళ్లాలి. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన ఎస్సి వర్గీకరణను విద్య, ఉద్యోగాలతో పాటు రాజకీయాల్లో కూడా వీరికి ప్రాధాన్యం దక్కేలా చేయాలి. ప్రభుత్వ పథకాలలో,కార్పొరేషన్ లోన్లలో కూడా ప్రాధాన్యం ఇవ్వాలి. జనాభా దామాషా, వెనుకబాటు ఆధారంగా జరుగుతున్న ఈ ఎస్సి వర్గీకరణను రాజకీయాల్లో కూడా దక్కినప్పుడే సంపూర్ణంగా న్యాయం చేకూరగలదు.



# సమన్వయంతో సాగండి

మిగతా 2లో..

ఎమ్మెల్యేలు నేరుగా తనను కలుసుకోవచ్చని అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ఎంసీహెచ్‌ఆర్డీలో జరిగిన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షత వహించారు.

ఈ సమావేశానికి ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం పార్టీ బలోపేతానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం ఎమ్మెల్యేలు పూర్తి స్థాయిలో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో కాంగ్రెస్ బలాన్ని పెంపొందించేందుకు గ్రామీణ ప్రాంతాల్లో అధిక సంఖ్యలో ఏకగ్రీవ విజయం సాధించే బాధ్యత ఎమ్మెల్యేలదేనని స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు నిదర్శనంగా అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం, ఆలయాల అభివృద్ధి, వివిధ నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయడం, నిధుల కేటాయింపు కోసం తక్షణమే సంబంధిత మంత్రులను కలవాలని సూచించారు. స్థానిక సంస్థల పదవుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. ఇది పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉండేలా, బీసీ వర్గాలకు న్యాయం జరిగేలా చూడాలని ఎమ్మెల్యేలను ఆదేశించారు. బీసీ నాయకత్వాన్ని ముందుకు తేవడానికి, వారికి అధికారంలో మద్దతుగా నిలిచేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని సీఎం పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల విజయమే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో మరింత దృఢంగా నిలిచేలా చేస్తుందని, అందుకే ప్రతి నియోజకవర్గం స్థాయిలో సమర్థవంతమైన ఎన్నికల ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రజలకు చేరువగా ఉంటూ ప్రభుత్వ పథకాలను గట్టిగా ప్రచారం చేయాలని ఎమ్మెల్యేలకు సూచించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పార్టీ విజయానికి శ్రమించాలని, ముఖ్యంగా గ్రామీణ స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. బీసీ కులగణను శాస్త్రీయంగా చేపట్టామని, దీనిపై ప్రతిపక్షాలు లేనిపోని అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని, ప్రతి ఎమ్మెల్యే నియోజకవర్గాల స్థాయిలోనే కౌంటర్ అటాక్ చేయాలని సూచించారు. అదే విధంగా ఎస్సీ వర్గకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబ ఉందని, చెప్పామని, దానిని అమలు చేసి చూపామని అన్నారు. ఎస్సీ వర్గీకరణను వివరించేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని ఈ మేరకు సమావేశంలో నిర్ణయించారని సమాచారం.

దీంతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపైనా చర్చ జరిగింది. ఎమ్మెల్యేలు ఏమైనా సమస్యలుంటే తన వద్దకు వచ్చి నేరుగా చెప్పుకోవచ్చని సీఎం చెప్పారు. ప్రభుత్వం అమలు చేసిన పథకాలను, గ్యారెంటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలపై ప్రతిపక్షాలు లేని పోని అపోహలు సృష్టిస్తున్నాయని, అదే స్థాయిలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా కౌంటర్ ఇవ్వాలని సూచించినట్టు సమాచారం. ఇదలావుంటే ఎంసీహెచ్‌ఆర్డీలో జరిగిన సీఎల్పీ సమావేశానికి బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన పదిమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దూరంగా ఉన్నారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకటరావు, గూడెం మహిపాల్ రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాశ్ గౌడ్, సంజయ కుమార్, కృష్ణమోహన్ రెడ్డి, అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి హాజరు కాలేదు. అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేయడం, కేసు సుప్రీంకోర్టులో ఉండటం.. టెక్నికల్ గా ఏ సమస్యా రాకుండా ముందు జాగ్రత్త చర్యలగా వీరు గైర్హాజరైనట్టు సమాచారం.స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దాదాపు ఐదున్నర గంటల పాటు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సీఎల్పీ సమావేశం జరిగింది. మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో జరిగిన సమావేశానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యనేతలు హాజరయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కులగణనపై విపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని వాటిని తిప్ఇకొట్టాలని కాంగ్రెస్ నిర్ణయించిందని పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఎమ్మెల్యేలకు సూచించామని అన్నారు. పీసీసీ కార్యవర్గం రూపకల్పనపై సలహాలు తీసుకున్నట్లు వెల్లడించారు. పార్టీ నిర్మాణం, పథకాల అమలుపై పరిపూర్ణంగా చర్చించాం. రాష్ట్ర ఆదాయం, అప్పులు, వ్యయంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించాం. ఫిబ్రవరిలో రెండు భారీ బహిరంగ సభలు నిర్వహిస్తాం. బహిరంగ సభలకు అధిష్ఠానం నేతలను ఆహ్వానించేందుకే దిల్లీ వెళ్తున్నాం. ఎమ్మెల్యేలు డిన్నర్ సమావేశాలు నిర్వహించుకోవటం తప్పేమీ కాదని కూడా అన్నారు. సీఎల్పీ సమావేశం ముగిసిన అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ మీడియాతో మాట్లాడారు. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికలు, ఎస్సీ వర్గీకరణ, కులగణన సర్వే, బడ్జెట్ అంశాలపై ప్రధానంగా చర్చించామని తెలిపారు. 'స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహం, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై చర్చించాం. సమావేశంలో ఎమ్మెల్యేలు కూడా వారి అభిప్రాయాలు చెప్పారు. పథకాలను ప్రజలకు వివరించాలని సీఎం సూచించారు. సుమారు మూడు గంటలకు పైగా సుదీర్ఘంగా జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలను చర్చించామని అన్నారు. ఈ క్రమంలో సమావేశంలో చర్చించిన అంశాల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. .స్వతంత్ర భారతదేశ చరిత్రలో మొదటిసారిగా కులగణన చేపట్టామని... రాహుల్ గాంధీ ఆశయం మేరకు పరిపూర్ణంగా సర్వే చేసి ఎవరు ఎంత సంఖ్యలో ఉన్నారో తేల్చామని అన్నారు. వాస్తవాలు తెలియక బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని అన్నారు. బీఆర్ఎస్ బీసీ సంఘాలను తప్పుదోవ పట్టిస్తోందని మండిపడ్డారు. చాలా అంశాలపై సీఎల్పీ సమావేశం జరిగిందని.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై డిప్యూటీ సీఎం భట్టి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని అన్నారు. సూర్యాపేటలో కులగణన జరిగిన తీరుపై బహిరంగ సభ నిర్వహించ నున్నామని.. ఈ సభకు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలను ఆహ్వానించటానికి ఢిల్లీ వెళ్తున్నామని అన్నారు. ఈ సమావేశం ద్వారా ఎమ్మెల్యేలకు ఉన్న అనుమానాలు నివృత్తి చేశామని అన్నారు. బీజేపీ పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకే కేటీఆర్ ఢిల్లీ వెళ్లారని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

## జాతీయ హోదా సాధ్యం కాదు

మిగతా 2లో..

సాంకేతిక, ఆర్థిక మదింపు లేకుండా.. జాతీయ హోదా ఇవ్వడం సాధ్యం అవ్వదని కేంద్ర ప్రభుత్వం వివరణ ఇచ్చింది. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును 2015 జూన్ నెలలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేశారు. గద్వాల జిల్లాలోని జూరాల ప్రాజెక్ట్ వద్ద కృష్ణా నది నుంచి 70 టీఎంసీల వరద నీటిని ఎత్తి పోయడ పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్ ముఖ్య లక్ష్యం. దీని ద్వారా



పాలమూరులో 7 లక్షల ఎకరాలకు, రంగారెడ్డి జిల్లాలో 2.7 లక్షల ఎకరాలకు, నల్గొండ జిల్లాలో 30వేల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టును మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలంలోని కరివెన వద్ద ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్న విషయం తెలిసిందే. 2023 సెప్టెంబర్ లో నాగర్ కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ మండలం, నార్లాపూర్ వద్ద పాలమూరు %-% రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. జాతికి కూడా అంకితం చేశారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు వల్ల ఆరు జిల్లాలకు మేలు జరగనుంది. హైదరాబాద్ మహా నగరానికి పారిశ్రామిక అవసరాలకు నీరు, అలాగే డ్రింకింగ్ వాటర్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వికారాబాద్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో తాగు నీరుతో పాటు సాగు నీరు కూడా అందించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టారు. నాగర్ కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ మండలంలోని ఎల్లూరు వద్ద శ్రీశైలం జలాశయం లోని నీటిని రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలం లక్ష్మీదేవి పల్లి వరకు నీటిని పంపించే లక్ష్యంతో పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారు. వర్షాకాలంలో 60 రోజుల పాటు వానలు బాగా పడే సమయంలో 1.5 టీఎంసీ చొప్పున మొత్తం 90 టీఎంసీల నీటిని ఎత్తిపోయాలి అనేది ప్రాజెక్ట్ ముఖ్య లక్ష్యంగా పెట్టుకుని పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును నిర్మించారు.

## యూజీసీ నిబంధనలు దేశ సంస్కృతిపై దాడి

మిగతా 2లో..

ఈ దేశంలో ఒకే చరిత్ర, ఒకే సంప్రదాయం, ఒకే భాష విధించాలనే ఆలోచనతోనే వారు రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని అన్నారు. వివిధ రాష్ట్రాల విద్యా వ్యవస్థపై వారు చేస్తున్న ఈ ప్రయత్నం తమ ఎంజెడాను ముందుకుతీసుకెళ్లేందుకే అని రాహుల్ విమర్శించారు. యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ ప్రవేశపెట్టిన నూతన ముసాయిదా నిబంధనలు భాజపాయేతర రాష్ట్రాలు



తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో ముసాయిదాకు వ్యతిరేకంగా డీఎంకే విద్యార్థి విభాగం గురువారం దిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరసనలకు దిగింది. ఈ నిరసనలో డీఎంకే ఎంపీ కనిమొళి కరుణానిధితో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ పాల్గొన్నారు. యూజీసీ ప్రవేశపెట్టిన ముసాయిదాను తాము వ్యతిరేకిస్తున్నట్లు అఖిలేశ్ యాదవ్ తెలిపారు. ఈ నూతన విధానం యూనివర్శిటీలను పారిశ్రామికవేత్తలకు అప్పగించే కుట్రగా ఆయన పేర్కొన్నారు. ఈ విధానానికి తాము ఎప్పటికీ మద్దతు ఇవ్వబోమన్నారు. వర్శిటీలు, కళాశాలల్లో అధ్యాపకులు, బోధనా సిబ్బంది నియామకం, పదోన్నతి కనీస అర్హతలు, ఉన్నత విద్యలో ప్రమాణాల నిర్వహణకు మార్గదర్శకాలు-2025 పేరిట యూజీసీ ఇటీవల ఓ ముసాయిదాను విడుదల చేసింది. అందులోని పలు అంశాలు బాగా వివాదాస్పదమవుతున్నాయి. ఇప్పటివరకు విశ్వవిద్యాలయాల అధిపతులైన ఉపకులపతుల నియామకం రాష్ట్ర ప్రభుత్వ అధికార పరిధిలో ఉంది. నూతన ముసాయిదా ప్రకారం ఆ అధికారం ఛాన్సలర్లుగా ఉన్న గవర్నర్ల చేతుల్లోకి వెళ్తుంది. ఈ మార్పును భాజపాయేతర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా నిరసిస్తున్నాయి. తమిళనాడు, కేరళ వంటివి ఈ ముసాయిదాను వ్యతిరేకిస్తూ చట్టసభల్లో తీర్మానం కూడా చేశాయి.

# అంబేడ్కర్‌ను ఏనాడూ గౌరవించని కాంగ్రెస్

మిగతా 2లో..

అన్నారు.. కానీ, కాంగ్రెస్ ఆ పని చేయలేకపోయిందన్నారు..కాంగ్రెస్ బీఆర్ అంబేద్కర్‌తో దారుణంగా వ్యవహరించింది? వారు ఆయనను వ్యతిరేకించారు.. బాబాసాహెబ్ చెప్పినదంతా కాంగ్రెస్‌ను వ్యతిరేకించేది అని ప్రధాని మోడీ అన్నారు. ప్రతిదానికీ డాక్యుమెంట్స్ ఎవిడెన్స్ ఉన్నాయి.. వాటిని ధృవీకరించవచ్చన్న ఆయన.. ఎన్నికల్లో



బాబాసాహెబ్ ఓడిపోయేలా కాంగ్రెస్ ఎటువంటి రాయిని వదిలిపెట్టలేదన్నారు.. ఎందుకంటే వారు ఆయనను సహించలేక పోయారు. భారతరత్నకు ఆయన అర్హుడని భావించలేదు అంటూ ఫైర్ అయ్యారు.. సబ్ కా సాత్ కాంగ్రెస్‌కు సాధ్యం కాదు అని స్పష్టం చేశారు.. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనేది కాంగ్రెస్ పార్టీకి అర్థం కాని విషయం అని పేర్కొన్నారు.. కాంగ్రెస్ విషయానికొస్తే? వారు సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ ఆశించడం పెద్ద తప్పు? అది వారి ఆలోచనలకు అతీతమైనది.. వారి రోడ్ మ్యాప్ కు కూడా సరిపోదు.. ఎందుకంటే అది ఒక పెద్ద పార్టీ.. ఒక రాజవంశానికి అంకితం చేయబడింది కాబట్టి.. వారికి సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ సాధ్యం కాదు అని విమర్శించారు..మేం స్కిల్ డెవలప్‌మెంట్‌తో వెనుకబడి వర్గాల జీవితాలను మెరుగుపరిచే ప్రయత్నం చేస్తున్నాం.. విశ్వకర్మ యోజనతో చేతివృత్తులవారి అభివృద్ధికి చర్యలు తీసుకున్నాం అన్నారు మోడీ.. కాంగ్రెస్ పాలనలో నిర్లక్ష్యం చేసిన పేదలను మేం గౌరవిస్తున్నాం.. పేదల అభివృద్ధే మా ప్రథమ ప్రాధాన్యం అని స్పష్టం చేశారు.. కేవలం అర్హులకే లబ్ధి చేకూరేలా పథకాలను రూపొందించి అమలు చేస్తున్నాం.. పదేళ్లలో సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ మార్పును గమనిస్తున్నాం.. ఎస్సీ, ఎస్టీలను బలోపేతం చేస్తున్నాం.. ఓబీసీలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇవ్వలేదు.. మేం వచ్చాక ఓబీసీల డిమాండ్‌ను నెరవేర్చాం.. దేశంలో దివ్యాంగుల గురించి మిషన్ మోడ్‌లో పనిచేస్తున్నాం.. దివ్యాంగుల కోసం ఎన్నో రకాల పథకాలు చేపట్టాం.. ట్రాన్స్‌జండర్స్ గౌరవంతో బతికేలా చర్యలు తీసుకున్నాం అని ప్రధాని మోడీ వెల్లడించారు..

## వలసదారులను తిప్పిపంపడం కొత్తేమీకాదు

మిగతా 2లో..

బాధ్యత' అని జైశంకర్ వివరించారు. తాజాగా అమెరికా 104 మంది భారతీయులను స్వదేశానికి పంపించడంపై ఈ మేరకు కేంద్రమంత్రి రాజ్యసభలో ప్రకటన చేశారు. వలసదారులకు సంకెళ్లు వేసి పంపిస్తున్నారని విపక్షాలు చేస్తున్న విమర్శలపై స్పందిస్తూ.. డీపోర్టేషన్ సమయంలో వలసదారుల పట్ల దురుసుగా వ్యవహరించకుండా చూసేందుకు అమెరికాతో సంప్రదింపులు చేస్తున్నామన్నారు. అమెరికా నుంచి అక్రమ వలసదారులను స్వదేశాలకు పంపించే పక్రియను ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చూసుకుంటుంది. వలసదారులను ఎయిర్‌క్రాఫ్ట్‌లో తరలించే విధానాన్ని 2012 నుంచి అమలు చేస్తుండగా.. నిబంధనల ప్రకారం వారిని నిర్బంధిస్తారు. టాయిలెట్‌కు వెళ్లే సమయంలో అవసరమైతే వాటిని తొలగిస్తారు. సైనిక ఎయిర్‌క్రాఫ్ట్, చార్టర్డ్ విమానాలకూ ఇది వర్తిస్తుంది. ఇందులో ఎటువంటి మార్పు లేదు. అయితే, మహిళలు, చిన్నారులను నిర్బంధించలేదని ఐసీఈ అధికారులు మాకు సమాచారం ఇచ్చారని ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. ప్రయాణ సమయంలో వారికి అవసరమైన ఆహారం, అత్యవసర వైద్య సదుపాయాలు సమకూర్చినట్లు తెలిపారు. భారతీయులను అమెరికా వెనక్కి పంపించిన విధానాన్ని లేవనెత్తిన విపక్షాలు పార్లమెంటులో నిరసనలు చేపట్టాయి. దీనిపై చర్చ జరపాలని డిమాండ్ చేశాయి. అమెరికా ప్రభుత్వ యంత్రాంగంతో తీసుకుంటున్న దౌత్యచర్యల గురించి వివరించాలని కోరాయి. దీనిపై లోక్‌సభ స్పీకర్ స్పందిస్తూ.. ఈ అంశం విదేశాంగ మంత్రిత్వశాఖకు సంబంధించినదని, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే దృష్టి సారించిందన్నారు. ఇలా ఉభయసభలకు అంతరాయం కలుగుతోన్న క్రమంలోనే రాజ్యసభలో కేంద్ర మంత్రి దీనిపై ప్రకటన చేశారు. దీనికి ముందు జైశంకర్ ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. మరోవైపు, వలసదారుల భద్రత కోసం కేంద్రం కొత్త చట్టం తెచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. భారత్‌కు చెందిన 104 మంది అక్రమ వలసదారులు బుధవారం అమృత్‌సర్‌లో దిగారు. వారిని అమానవీయ పరిస్థితుల్లో తరలించారంటూ విపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రధానితో విదేశాంగ మంత్రి భేటీ అయ్యారు. ఇక ప్రతిపక్ష ఎంపీల నిరసనలతో ఉభయ సభల కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం



ఏర్పడింది. దిగువసభ మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా పడింది. ఈ అంశంపై మంత్రి పార్లమెంట్‌లో ప్రకటన చేయనున్నారు. అలాగే విదేశాల్లో ఉన్న భారత విద్యార్థుల సంక్షేమాన్ని ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని తెలిపారు. ప్రస్తుతం వలసదారులు వెనక్కి రావడంతో కేంద్రం వారి భద్రత కోసం ప్రత్యేక చట్టం తీసుకువచ్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. విదేశాల్లో ఉపాధి కోసం సురక్షితమైన, క్రమబద్ధమైన వలసలను ప్రోత్సహించేలా ఈ కొత్త చట్టంలో విధివిధానాలు ఉండనున్నట్లు సమాచారం. 'గతంలోనూ భారత వలసదారులను స్వదేశానికి తరలించారు. కానీ ఈవిధంగా మాత్రం జరగలేదని కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ అన్నారు. మన పౌరుల చేతికి బేడీలు వేయడం అవమానకరం' అని థరూర్ విమర్శలు చేశారు. భారత వలసదారులచేతులకు సంకెళ్లు.. కాళ్లకు గొలుసులు వేసి స్వదేశానికి పంపించినట్లు కొన్ని దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. దీంతో ఇదికాస్తా రాజకీయ వివాదానికి దారితీసింది. ఈనేపథ్యంలో కేంద్రం దీనిపై స్పందించింది. ఆ ఫొటోల్లో ఉన్నది భారతీయులు కారని స్పష్టంచేసింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి చెందిన పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ డిపార్ట్‌మెంట్ ఆ ఫొటోలపై నిజ నిర్ధరణ పక్రియ చేపట్టింది. అందులో అవి 'ఫేక్' అని తేలినట్లు పీఐబీ వెల్లడించింది.

# సాక్ష్యం

హైదరాబాద్
శుక్రవారం, 07 ఫిబ్రవరి 2025




## ఒడిదుడుకులను ఎదుర్కొన్న సూచీలు

### భారీ నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై,ఫిబ్రవరి6(సాక్ష్యం): దేశీయ స్టాక్ మార్కెట్ భారీ నష్టాలతో ముగిసింది. అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు ఉన్నప్పటికీ.. శుక్రవారం ఆర్బీఐ పాలసీ వెలువడనుంది. దీంతో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం నుంచి కూడా సూచీలు ఒడిదుడుకులు ఎదుర్కొంటూనే ఉంది. చివరికి నష్టాలతో ముగిసింది. సెన్సెక్స్ 213 పాయింట్లు నష్టపోయి 78, 058 దగ్గర ముగియగా.. నిఫ్టీ 92 పాయింట్లు నష్టపోయి 23, 603 దగ్గర ముగిసింది. ఇక రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే 87.57 దగ్గర సరికొత్త కనిష్ట స్థాయిలో ముగిసింది. నిఫ్టీలో భారత్ ఎలక్ట్రానిక్స్, భారతీ ఎయిర్‌టెల్, టైటాన్ కంపెనీ, ఎన్‌టీపీసీ అత్యధికంగా నష్టపోగా.. సిప÷-లా, అదానీ పోర్ట్స్, ఇన్ఫోసిస్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, టాటా కన్స్యూమర్ లాభపడ్డాయి. రంగాలలో ఫార్మా, ఐటీ, ప్రైవేట్ బ్యాంక్ మినహా మిగతా అన్ని రంగాల సూచీలు ఆటో, ఎఫ్ఎంసిజి, రియాల్టీ, కన్స్యూమర్ డ్యూరబుల్స్ 1-2 శాతం మధ్య పడిపోయాయి. మెటల్, పీఎస్‌యు బ్యాంక్, ఎనర్జీ, మీడియా, ఆయిల్ అండ్ గ్యాస్ 0.4-0.8 శాతం క్షీణించాయి.

## నకిలీ ఐడి కార్డుతో సచివాలయ ప్రవేశానికి యత్నం

### అడ్డుకుని అరెస్ట్ చేసిన భద్రతా సిబ్బంది

హైదరాబాద్,ఫిబ్రవరి6(సాక్ష్యం): తెలంగాణ సచివాలయంలోకి నకిలీ తహసీల్దార్ వెళ్లేందుకు ప్రయత్నించిన ఘటన కలకలం రేపింది. తిప్పర్తి తహసీల్దార్ అని చెప్పి అంజయ్య అనే వ్యక్తి నకిలీ ఐడీ కార్డుతో సచివాలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా.. భద్రతా సిబ్బందికి అనుమానం వచ్చి అడ్డుకున్నారు. తిప్పర్తి ఎంఆర్‌వో కార్యాలయానికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవడంతో అంజయ్య నకిలీ తహసీల్దార్ అని తేలింది. ఎస్‌టీఎఫ్ ఎస్సై ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సైఫాబాద్ పోలీసులు అంజయ్యను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అంజయ్య వచ్చిన వాహనంపై కూడా తహసీల్దార్, ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అని స్టిక్కర్ ఉండటంతో పోలీసులు కంగుతిన్నారు.

## హాస్టళ్లలో రాత్రి బసతో వెన్నుతట్టిన కలెక్టర్

యాదాద్రి భువనగిరి,ఫిబ్రవరి6(సాక్ష్యం): జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థులందరూ ఉత్తీర్ణులు కావాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రయత్నాలు మొదలు పెట్టారు. వసతి గృహాల్లో బస, విద్యార్థుల ఇంటి తలుపు తట్టే కార్యక్రమాలను చేపట్టారు. సంస్థాన్ నారాయణపురంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో రాత్రి బస చేసిన కలెక్టర్.. తెల్లవారుజామున 5 గంటలకే కంకణాలగూడెం వెళ్లి పదో తరగతి విద్యార్థి ఇంటి తలుపు తట్టారు. జిల్లాలోని 86 గ్రామాల్లో జిల్లా కలెక్టర్ ఆదేశంతో ఇదే రోజున ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అ గ్రేడ్‌లో ఉన్న 800 మంది విద్యార్థుల ఇంటి తలుపు తట్టి వారిలో ప్రేరణ కలిగించే కార్యక్రమం చేపట్టారు

## సుపారీ గ్యాంగ్‌తో మమత హత్య

### కేసును ఛేదించిన పోలీసులు

కరీంనగర్,ఫిబ్రవరి6(సాక్ష్యం): కరీంనగర్ జిల్లాలో జరిగిన మహిళ హత్య కేసును పోలీసులు ఛేదించారు. బెల్లంపల్లికి చెందిన మమతను జనవరి 27న హత్య చేసి కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కొండన్నపల్లి శివారులో పడేసిన విషయం తెలిసిందే. వివాహేతర సంబంధమే మమత హత్యకు కారణమని పోలీసులు నిర్ధరించారు. ఈ కేసుకు సంబంధించి ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.వివరాల్లోకి వెళ్తే.. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం కాసిపేటకు చెందిన మమత.. జనవరి 27న తన కుమారుడితో కలిసి బెల్లంపల్లి నుంచి కారులో బయలుదేరింది. ఆ తర్వాత కరీంగనర్ జిల్లా కొండనపల్లి శివారులో శవమై కనిపించింది. తల్లితో పాటు ఉన్న నాలుగేళ్ల బాలుడు ధ్రువ కనిపించకుండా పోయాడు. స్థానికంగా ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో నిందితులు పరారైన కారు నంబర్ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. చివరికి చెన్నైలోని ఒక లాడ్జిలో బాలుడు క్షేమంగా ఉన్నట్లు సమాచారం రావడంతో పోలీసులు అక్కడికి వెళ్లి సంరక్షణలోకి తీసుకున్నారు. బాలుడిని అతని నానమ్మకు అప్పగించారు.నిందితుల ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలుగా ఏర్పడి పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు. ప్రాథమిక దర్యాప్తులో లభించిన ఆధారాల ప్రకారం వివాహేతర సంబంధమే హత్యకు కారణమని నిర్ధరించారు. ఆ దిశగా దర్యాప్తు చేపట్టారు. మమత.. భర్తతో విడిపోయి సింగరేణి ఉద్యోగి భాస్కర్‌తో కలిసి ఉంటుందని గుర్తించారు. మమతకు భారీగా డబ్బు ఇస్తున్నాడని భాస్కర్ కుటుంబం తీవ్ర ఆగ్రహంతో ఉండేది. ఈ క్రమంలోనే భాస్కర్ కుటుంబ సభ్యులు రూ.5 లక్షలు సుపారీ ఇచ్చి మమతను హత్య చేయించినట్లు పోలీసులు తేల్చారు. భాస్కర్ సోదరి, ఆమె స్నేహితుడు రఘు, సుపారీ కిల్లర్ కల్యాణ్, భాస్కర్ తండ్రి, అక్క సమీప బంధువును అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలతో ఆకర్శితులవుతున్నారు

### కాంగ్రెస్‌లో చేరిన ఆదిలాబాద్ నేతలకు సీతక్క ఆహ్వానం

హైదరాబాద్,ఫిబ్రవరి6(సాక్ష్యం):
తెలంగాణ రాజకీయాలు క్రమంగా వేడెక్కుతున్నాయి. బిసి కులగణనపై బిఆర్ఎస్ విమర్శలను అధికార పార్టీ నేతలు తిప్పికొడుతున్నారు. ఈ క్రమంలోనే మంత్రి సీతక్క తాజాగా బీఆర్ఎస్ పార్టీ విమర్శలు చేయడం అనవసరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు ఆకర్షితులై, పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని ఆమె పేర్కొన్నారు. గాంధీ భవన్లో జరిగిన కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ 'సంక్షేమ కార్యక్రమాలు, కులగణన, ఎూఅ వర్గీకరణ వంటి అంశాలు ప్రజలకు ఎంతో ఉ వ యెూ గ క ర ం గా మారాయన్నారు. ఈ కారణంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని ఆమె తెలిపారు. దీంతోపాటు ఉ చిత బస్ సేవ, రేషన్ కార్డు, కులగణన, ఎూఅ వర్గీకరణ సహా అనేక కార్యక్రమాలు చేపట్టినందుకు బీఆర్ఎస్ పార్టీ ప్రతి దానికి ఉల్టా



ప్రచారం చేస్తోందని సీతక్క విమర్శించారు. అసలు దేశంలో ఏ రాష్ట్రం కులగణన చేయలేదన్నారు. కానీ మన రాష్ట్రంలో కులగణన చేసి, దాని ఫలితాలను ప్రజలకు చూపించాం. బీఆర్ఎస్ చేయని పనులు మేము చేసినందున, వారు మాపై విమర్శలు చేయడం అనవసరమని వ్యాఖ్యానించారు. ఇంటి ఇంటికి తిరిగి సిబ్బంది పకడ్బందీగా సర్వే చేశారు. ఈ సర్వేలో కొన్ని అంశాలు తక్కువగా ఉన్నాయని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ కామెంట్స్ చేస్తున్నాయి. కానీ బీఆర్ఎస్ పార్టీ గతంలో సర్వే చేసి వివరాలు పూర్తిగా బయట పెట్టలేదని మంత్రి అన్నారు. ప్రజల సంక్షేమం కోసం మేము చేస్తున్న పనులు, కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయి. అందుకే ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నారని సీతక్క తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం మేము చేస్తున్న కార్యక్రమాలు, బీఆర్ఎస్ పార్టీకి ఇబ్బందిగా మారుతున్నాయని, అందుకే ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని సీతక్క అన్నారు.

## నేడు కేంద్ర కేబినెట్ ముందుకు కొత్త ఆదాయచట్టం

మిగతా 2లో..

య్యేలా ఉండబోతున్నాయని ప్రభుత్వవర్గాలు చెబుతున్నాయి.
ఈ బిల్లుపై శుక్రవారం కేబినెట్‌లో చర్చించి ఆమోద ముద్ర వేయనున్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఆరు దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం, 1961 స్థానంలో కొత్త బిల్లు తీసుకు రానున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల బ్జడెట్‌లో వెల్లడించిన సంగతి తెలిసిందే. కొత్త బిల్లులో ఆదాయపు పన్ను రేట్లు, శ్లాబులు, బ్జడెట్‌లో ప్రతిపాదించిన టీడీఎస్ నిబంధనలు సైతం పొందుపరచనున్నారు. ఈ బిల్లులో సుదీర్ఘ వాక్యాలు ఎక్కడా ఉండబోవని ఆర్థిక శాఖ కార్యదర్శి తుహిన్‌కాంత పాండే తెలిపారు. కొత్తగా ఎలాంటి పన్నులు గానీ, అదనపు భారాలు గానీ ఉండబోవన్నారు. కేవలం న్యాయ కోవిదులకే కాకుండా సామాన్యులు సైతం సులువుగా అర్థం చేసుకునే విధంగా ఉండాలన్న సంకల్పంతో ఈ బిల్లును రూపొందిచినట్లు తెలిపారు.

## సరికొత్తగా పరీక్షాపే చర్చా కార్యక్రమం

మిగతా 2లో..

2025 ను కొత్త ఫార్మాట్‌లో సరికొత్తగా నిర్వహించనున్నట్లు తెలుస్తోంది.
ఈ ఏడాది ప్రధాని మోదీతో పాటు బాలీవుడ్ నటీనటులు, ఇతర రంగాల ప్రముఖులు కూడా ఇందులో పాల్గోనున్నట్లు అధికారులు వెల్లడించారు.
సద్గురు జగ్గీ వాసుదేవ్, నటీనటులు దీపికా పదుకొణె , విక్రాంత్ మస్సే, భూమి పడ్నేకర్, దిగ్గజ బాక్సర్ మేరీ కోమ్, పారా అథ్లెట్ అవని లేఖరా, రచయిత రుజుతా దివేకర్, ఎడెల్‌వీస్ మ్యూచువల్ ఫండ్ సీఈఓ రాధికా గుప్తా, మానసిక నిపుణురాలు సోనాలీ సబర్వాల్, ఫుడ్ ఫార్మర్ రేవంత్ హిమత్‌సింగ్కా, టెక్నికల్ గురూజీ గౌరవ్ చౌధరీ వంటి ప్రముఖుల పాడ్‌కాస్ట్ ఎపిసోడ్స్‌ను ప్రదర్శించనున్నారు. వీరు తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకుని వారిలో స్ఫూర్తి నింపనున్నారు. పరీక్షా పే చర్చ కోసం గతేడాది డిసెంబర్ 14న రిజిస్ట్రేషన్లు ప్రారంభం కాగా... జనవరి 24 ఉదయం 10గంటల వరకు వరకు దేశవ్యాప్తంగా 9.72 లక్షల మంది విద్యార్థులు, 1.01లక్షల మంది టీచర్లు, 24,289 మంది తల్లిదండ్రులు రిజిస్టర్ అయినట్లు అధికారులు వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. ఈ ఈవెంట్‌లో పాల్గొనేందుకు 2500 మందిని ఎంపిక చేస్తారు. వారికి కేంద్ర విద్యాశాఖ నుంచి పీపీసీ కిట్‌లు అందిస్తారు. పరీక్షా పే చర్చలో పాల్గొనేవారిని ఎంపిక చేసేందుకు ఆన్‌లైన్ మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలతో ఓ పోటీ నిర్వహిస్తారు. ఎంపికైన విద్యార్థులు ప్రధానితో నేరుగా జరిగే చర్చా కార్యక్రమంలో పాల్గొంటారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు మోదీ సమాధానమిస్తారు. విద్యార్థులకు తగిన సూచనలు చేస్తారు.

# యూజీసీ జోక్యమెందుకు?



మిగతా 2లో..

అభ్యంతరాలపై 6 పేజీలతో నివేదిక ఇచ్చాం. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిర్ణయం తీసుకోవద్దని విన్నవించాం. మరోవైపు ఎన్‌హెచ్-365బి రహదారిని పొడిగించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కోరామని కేటీఆర్ తెలిపారు. కెటిఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ నేతల బృందం ఢిల్లీలో కేంద్రమంత్రులను కలిసింది. యూజీసీ ముసాయిదా నిబంధనలపై కేంద్రానికి బీఆర్ఎస్ నేతలు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు వినతిపత్రం సమర్పించింది. ఆ తర్వాత 365బీ జాతీయ రహదారిని సూర్యాపేట-సిరిసిల్ల రహదారిని కోరుట్ల వరకు విస్తరించాలంటూ నితిన్ గడ్కరీని కోరింది. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. యూజీసీ నిబంధనల పేరుతో రాష్ట్రాల హక్కులను హరిస్తున్నారని ఆరోపించారు. నూతన నిబంధనలతో విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు. మా అభిప్రాయాలు తెలియజేసేందుకు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసినట్లు తెలిపారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో వీసీల నియామకానికి సంబంధించిన సెర్చ్ కమిటీల బాధ్యతను రాష్ట్ర గవర్నర్ల ద్వారా కేంద్రం నియంత్రించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరూద్ధమన్నారు. సెర్చ్ కమిటీల బాధ్యతలను గవర్నర్‌కు అప్పగించేలా నిబంధనలు రూపొందించారన్నారు. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసేలా వ్యవహరిస్తూ.. కొత్త నిబంధనలు రూపొందించారని.. గవర్నర్ల ద్వారా వర్సిటీలను కేంద్రం తమ ఆధీనంలోకి తీసుకోవాలని అనుకుంటుందని ఆరోపించారు. నూతన నిబంధనలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. యూజీసీ నిబంధనలపై అభ్యంతరాలను ఆరు పేజీలతో నివేదిక కేంద్రమంత్రికి ఇచ్చినట్లు వివరించారు. నిబంధనలను సవరించాలని మంత్రిని కోరామన్నారు. ఇలా సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిర్ణయం తీసుకోవద్దని చెప్పామన్నారు. అలాగే, జాతీయ రహదారి 365బీని పొడిగించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కోరామన్నారు. ఇక పార్టీ పిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు పడాల్సిందేనన్నారు. అనర్హత వేటు పిటిషన్లపై న్యాయవాదులతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు.

# పనామా కెనాల్‌పై నెగ్గిన ట్రంప్ పంతం

### పనామా, అమెరికాల మధ్య కుదరని ఒప్పందం

వాషింగ్టన్,ఫిబ్రవరి6(సాక్ష్యం):
పనామా కెనాల్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొంతమేరకు పంతం నెగ్గించుకొన్నారు. తమ యుద్ధ నౌకలు ఈ కెనాల్ నుంచి ప్రయాణించినప్పుడు ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేకుండా ఆ దేశం అంగీకరించిందని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సె వెల్లడించారు. ఈ మేరకు అమెరికా రక్షణ మంత్రి హెగ్సే, పనామా పబ్లిక్ సెక్యూరిటీ మంత్రి ఫ్రాంక్ అలెక్స్‌కు మధ్య ఒప్పందం కుదిరింది. తాజాగా కుదిరిన ఒప్పందం ప్రకారం అమెరికా ప్రభుత్వ నౌకలకు దీని నుంచి భారీ మొత్తంలో నగదు మిగులుతుందని పేర్కొన్నారు. అదే సమయంలో అక్రమ వలసదారులపై ఆ దేశం అవకాశం ఉందని ఆయన సంకేతాలు ఇచ్చారు. దీంతో ఒక్కసారిగా ఆ చిన్న దేశంలో ఆందోళన మొదలైంది. అమెరికాకు చెందిన 40 శాతం కంటైనర్లు పనామా నుంచి ప్రయాణిస్తాయి. ఇక్కడ చైనాకు చెందిన సంస్థలు ఇక్కడి ఓడరేవుల్లోనే పెట్టుబడి పెట్టడాన్ని ట్రంప్‌తో సహా ఆయన విదేశాంగ మంత్రి రూబియో కూడా తప్పుపట్టారు. ఈ ఒత్తిడి తట్టుకోలేక తాము చైనాకు చెందిన బీఆర్ఐ ప్రాజెక్టులోని కాంట్రాక్టులు పునరుద్ధరించుకోమని పనామా అధ్యక్షుడు జాస్ రౌల్ మోలినో హామీ ఇచ్చారు. ట్రంప్ ఇప్పటికీ అసంతృప్తిగా ఉన్నా.. ఆ దేశం కొన్నింటికి అంగీకరించడంతో కొంత మెత్తబడ్డారు. నౌకాయాన భారం తగ్గిస్తూ.. అట్లాంటిక్-పసిఫిక్ సముద్రాలను



తీవ్రస్థాయిలో విరుచుకుపడుతోందని మెచ్చుకొన్నారు. ఈ ఒప్పందం విషయాన్ని అమెరికా విదేశాంగశాఖ కూడా ధ్రువీకరించింది. 'అమెరికా ప్రభుత్వ నౌకలు ఇప్పుడు పనామా కెనాల్ నుంచి ఎటువంటి ఛార్జీలు లేకుండా ప్రయాణించవచ్చు' అని ఎక్స్‌లో చేసిన పోస్టులో పేర్కొంది. వాస్తవానికి కొన్నాళ్ల క్రితమే పనామా అమెరికాకు కొన్ని రాయితీలు ఇవ్వాలని నిర్ణయించుకొంది. ఈవిషయాన్ని ఆదివారమే విదేశాంగ మంత్రి రూబియో సూచాయగా వెల్లడించారు. నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన నాటినుంచి ట్రంప్ పనామా కాల్వను తిరిగి స్వాధీనం చేసుకొంటామని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇందుకోసం సైనిక శక్తిని కూడా వాడే కలుపుతూ అమెరికా భారీ వ్యయప్రయాసలతో పనామా కాల్వను 1914లో నిర్మించింది. దీనిని తొలుత అమెరికానే నిర్వహించింది. కానీ, పనామా దేశంలో దీనిపై తీవ్ర అసంతృప్తితో ఘర్షణలు చెలరేగడంతో.. 1977లో నాటి అమెరికా అధ్యక్షుడు జిమ్మీకార్టర్ కీలక నిర్ణయం తీసుకొన్నారు. ఈ కాల్వను ఆ దేశానికి అప్పజెబుతూ ఒప్పందం చేసుకొన్నారు. ఈ కాల్వ తటస్థంగా ఉండి తీరాలని అమెరికా షరతు విధించింది. ఇక్కడ ఎటువంటి ముప్పు వచ్చినా అమెరికాకు దానిని రక్షించుకొనే హక్కు ఉంటుందని పేర్కొంది. ఆ తర్వాత పనామా ప్రభుత్వం కూడా ఈ కాల్వ అభివృద్ధికి భారీ మొత్తంలోనే ఖర్చు చేసింది.

## ఇమ్మిగ్రేషన్ చట్టాలను అమలు చేస్తున్నాం

మిగతా 2లో..

విధానమని పేర్కొంది. ఆ విమాన ప్రయాణం గురించి ఇంతకుమించి ఏం చెప్పలేమని వ్యాఖ్యానించింది. ఈ మేరకు భారత్‌లోని యూఎస్ దౌత్యకార్యాలయ ప్రతినిధి మాట్లాడారు. భారత్‌కు చెందిన 104 మంది అక్రమ వలసదారులతో అమెరికా నుంచి బయలుదేరిన సైనిక విమానం బుధవారం అమృత్‌సర్‌కు చేరుకున్న సంగతి తెలిసిందే. నిన్న మధ్యాహ్నం శ్రీ గురు రాందాస్ జీ అంతర్జాతీయ విమానాశ్రయంలో సీ-17



గ్లోబ్‌మాస్టర్ విమానం దిగింది. ఇందులో హరియాణా, గుజరాత్, పంజాబ్, మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్.. తదితర రాష్ట్రాలకు చెందినవారు ఉన్నారు. ఈ తరలింపు వేళ వలసదారులతో అమానవీయంగా ప్రవర్తించారని విపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. ఈ తరుణంలో విదేశాంగమంత్రి జై శంకర్ పార్లమెంట్‌లో ప్రకటన చేశారు. తరలింపు ప్రక్రియ కొత్తదేమీ కాదని అన్నారు. 'అమెరికాలో ఏళ్ల నుంచి అక్రమ వలసదారుల తరలింపు ప్రక్రియ జరుగుతూనే ఉంది. ఇది ఏ ఒక్క దేశానికి సంబంధించిన విధానం కాదు. అన్నిదేశాల అక్రమ వలసదారులను అమెరికా వెనక్కి పంపిస్తోంది. 2012లో ఈ సంఖ్య 530గా ఉండగా.. 2019లో 2వేలకు పైగా ఉంది. అక్రమ వలసలను అరికట్టేందుకు కఠినంగా వ్యవహరించాలి. తమ దేశస్థులు విదేశాల్లో చట్టవిరుద్ధంగా ఉంటే వారిని స్వదేశాలకు రప్పించడం ఆయా దేశాల బాధ్యత' అని జైశంకర్ స్పష్టం చేశారు.

## ప్రభుత్వ స్థలాలు కబ్జా

### స్థానికుల ఫిర్యాదుతో అక్రమ కట్టడాలను కూల్చివేసిన అధికారులు

హైదరాబాద్,ఫిబ్రవరి6(సాక్ష్యం): నగరంలో భూములకు బాగా డిమాండ్ ఉండటంతో ఖాళీ స్థలం కనిపిస్తే చాలా కబ్జాదారులు అక్కడ వాలిపోయి కబ్జాలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలోనే సుమారు రూ. 300 కోట్ల విలువచేసే ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు కొంతమంది ప్రభుత్వ సూచిక బోర్డు ఉన్నా దానిని తొలగించి ఆ స్థలంలో షెడ్లు, టెంట్లు వేసి ప్రైవేట్ సైన్యాన్ని కాపలాపెట్టారు. సమాచారం అందుకున్న రెవెన్యూ అధికారులు కూల్చివేతలు చేపట్టారు. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 10 తట్టిఖానాలో జలమండలి కార్యాలయం పక్కనే ప్రభుత్వానికి చెందిన మూడెకరాల స్థలం ఉంది. గత ఏడాది డిసెంబర్‌లో కొంతమంది ఈ స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించగా రెవెన్యూ సిబ్బంది అడ్డుకుంది. కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే కొన్నిరోజులు స్తబ్దుగా ఉన్న కబ్జాదారులు మళ్లీ స్థలంలో షెడ్లు, రెండు టెంట్లు వేసి ప్రైవేటు సైన్యాన్ని కాపలాగా పెట్టారు. ప్రభుత్వ సూచిక బోర్డులను తొలగించారు. సమాచారం అందుకున్న షేక్‌పేట తహసీల్దార్ అనితారెడ్డి సిబ్బందితో వెళ్లి షెడ్లను, టెంట్లను తొలగించి ప్రభుత్వ బోర్డులను ఏర్పాటు చేశారు.



## తెలంగాణకు గుడ్‌న్యూస్ చెప్పిన కేంద్రం

మిగతా 2లో..

అంతే కాకుండా.. మోటార్ వెహికల్ ట్యాక్స్ కన్సెషన్ పథకం కింద తెలంగాణ రూ.50 కోట్లు అర్హత సాధించింది. మైల్ స్టోన్ -2 కింద రాష్ట ప్రభుత్వం 15 సంవత్సరాలు పైబడిన రవాణా వాహనాలను తొలగించేందుకు స్క్రాపింగ్ ప్రణాళికను పంపించింది. ఈ స్క్రాపింగ్ పథకంతో మరో రూ.75 కోట్లు అర్హత సాధించింది. రాష్ట్రంలోని మొత్తం జిల్లాలలో 21 జిల్లాలు ప్రాధాన్యతగా తీసుకుని పని చేయడం ద్వారా తెలంగాణ రూ.31.5 కోట్లు అర్హత పొందింది. ప్రాధాన్యత లేని జిల్లాలకు రూ.20 కోట్లు పొందేందుకు అర్హత పొందింది. ఈ మైలురాయి కింద మొత్తం అర్హత కలిగిన ప్రోత్సాహకం రూ.51.5 కోట్లు. ఈ ఆర్థిక సాయం రాష్ట్రంలో రవాణా రంగం అభివృద్ధికి ఉపయోగపడనుంది. ఇంతలో హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రానికి అనుసంధానించే లింక్ రోడ్డు, జిల్లా కేంద్రం నుంచి రాష్ట్ర రాజధానితో అనుసంధానించే రోడ్లు, ప్రస్తుత రహదారి మౌలిక సదుపాయాల అప్ గ్రేడ్ అనే మూడు విభాగాలుగా వర్గీకరించబడిన పనులను చేపట్టడంలో నియమాలను పాటించాలని మంత్రి అధికారులను కోరారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద రోడ్లకు సంబంధించిన వివరణాత్మక ప్రాజెక్టు నివేదికలను సిద్ధం చేయడానికి కన్సల్టెంట్లను గుర్తించాలని ఆదేశించారు. అధ్వాన్నంగా ఉన్న రోడ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద చేపట్టిన రోడ్ల పురోగతిని సమీక్షించడానికి సీనియర్ ఆర్ అండ్ బీ అధికారులతో సమావేశమైన మంత్రి.. ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

## బంగ్లాదేశ్‌లో మళ్లీ హింస

మిగతా 2లో..

కానీ చరిత్రను కాదని గుర్తించుకోవాలని పేర్కొన్నారు. మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేయాలని అవామీ లీగ్ పార్టీకి షేక్ హసీనా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో షేక్ హసీనా ప్రసంగిస్తే బుల్డోజర్ ఊరేగింపు నిర్వహించాలని నిరసనకారులు పోస్టలు పెట్టారు. బుధవారం వామీ లీగ్ నిర్వహించిన సమావేశంలో షేక్ హసీనా వర్చువల్‌గా పాల్గొన్నారు. ఆమె ప్రసంగిస్తున్న సమయంలోనే హసీనా తండ్రి రెహమాన్ నివాసం వద్ద ఆందోళనకారులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీగా వచ్చారు. ఇంట్లోకి చొరబడి అక్కడ ఉన్న వస్తువులను. రెహమాన్ చిత్రపటాలను ధ్వంసం చేసి నిప్పంటించారు. ఈ ఇల్లు అధికారవాదం, ఫాసిజానికి చిహ్నమని, అంతేకాక 1972 నాటి రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని నిరసనకారులు ప్రతిజ్ఞ చేశారు. హసీనా తండ్రి ముజిబర్ రహ్మాన్‌కు బంగబంధుగా పేరుంది. బంగ్లాదేశ్



విముక్తి పోరాటాన్ని భారత్ సాయంతో పూర్తిచేశారు. అనంతరం 1975లో ఆయన అధికార నివాసంలో ఉండగా సైన్యం దాడి చేసి ఆయనతో సహ ఇంట్లో వారిని చంపేసింది. రహ్మాన్‌తో సహా ఆ కుటుంబంలో మొత్తం 18 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ సమయంలో హసీనా, ఆమె సోదరి రెహనా జర్మనీలో ఉండటం వల్ల బతికిపోయారు. బంగ్లా చరిత్రలో ముజిబుర్ నివాసం ఒక ఐకానిక్ చిహ్నంగా గుర్తింపు పొందింది. అవామీ లీగ్ పాలనలో దీన్ని మ్యూజియంగా మార్చారు. మరోవైపు భారత్‌లో ఆశ్రయం పొందుతున్న షేక్ హసీనాను స్వదేశానికి రప్పించడానికి అన్ని ప్రయత్నాలూ చేస్తున్నామని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం పేర్కొంది. మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడిన ఆరోపణలపై ఐసీటీలో విచారణలో ఉన్న వారిని తిరిగి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నామని పేర్కొంది. నిందితులను తిరిగి తీసుకురావడానికి చట్టపరమైన ప్రయత్నాలు కొనసాగుతున్నాయని దేశ హోం శాఖ సలహాదారు, విశ్రాంత లెఫ్టినెంట్ జనరల్ ఎండీ జహంగీర్ ఆలం చౌదరి బుధవారం తెలిపారు.

## పోలీస్ వారు ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీ పోటీలు



**దేవరకొండ: నేరడుగోమ్ము: ఫిబ్రవరి 6 (సాక్ష్యం)** నేరేడుగోమ్ము మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో ఏ ఎస్ పి మౌనిక .నేరెడుగొమ్ము ఎస్సై సతీష్ పాల్గొన్నారు.ఏ ఎస్ పి మౌనిక మాట్లాడుతూ మండల స్థాయి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ఉంటాయి . మండల స్థాయిలో గెలిచినవారు జిల్లా స్థాయిలో జిల్లా స్థాయిలో గెలిచినవారు రాష్ట్రస్థాయిలో ఆడే అవకాశం ఉందని యువత ప్రతిభ గుర్తించి వాళ్ళని మంచి పౌరులుగా తీర్చిదిద్దే విధంగా ఈ క్రీడలు జరుపబడు చున్నాయి. కావున యువత ఈ అవకాశాన్ని సద్వినియోపరుచు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి మౌనిక , ఎస్సై సతీష్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి. రఘు మా రెడ్డి, నరేందర్ రెడ్డి. చెన్నయ్య .యాదయ్య. పూర్ణమ్మ. గోవిందు. మస్తాన్.మోడల్ స్కూల్ పిటి.శీను నా యక్. సాక్ష్యం న్యూస్ రిపోర్టర్ ధనరాజ్ యాదవ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్



**సాక్ష్యం (మెదక్ ప్రతి నిధి)** జిల్లాలో పని చేస్తున్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి 3వ తేది నుండి 6 వ తేది వరకు సిద్దిపేట్ జిల్లా రాజ్ గోపాలపేట్ లో ఉన్న ఫైరింగ్ రేంజ్ నందు ఫైరింగ్ శిక్షణ ఇచ్చి ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించడం జరిగింది.వార్షిక శిక్షణలో భాగంగా జిల్లాలో పని చేస్తున్న సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణ ను జిల్లా ఎస్పీ . డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్, సందర్శించి సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణ ను పర్యవేక్షించారు. అనంతరం ఎస్పీ, ఫైరింగ్ ప్రాక్టీస్ చేశారు అందులో జిల్లా ఎస్పీ,అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ కూడా అధునాతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవడం తో పాటుగా అన్ని రకాల ఆయుధ పరిజ్ఞానం కూడా కలిగి ఉండాలని, సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.ఈ శిక్షణలో నేర్పించిన మెలకువులను శ్రద్ధతో అభ్యసించి సమయా నుకూలంగా శాంతిభద్రతలు పరిరక్షణకు ఉపయోగించాలని అన్నారు. ఫైరింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులను సిబ్బందిని ఎస్పీ అభినదించారు.ఈ శిక్షణలో బాగంగా జిల్లా అదనపు ఎస్పీ.ఎస్. మహేం దర్, తూప్రాన్ డీస్పీ. ఎస్. వెంకట్ రెడ్డి,మ రియు మెదక్ డీస్పీ. ప్రసన్న ఎస్పి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి,మరియు డీసీఆర్ బి ఇన్స్పెక్టర్ మధు సుధన్ గౌడ్ మరియు మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు మరియు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ శేఖర్ రెడ్డి మరి యు అల్లదుర్గ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ .రేణుక రెడ్డి, మరియు తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగా కృష్ణ మరియు రామాయంపేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్ రాజా గౌడ్ మరియు నర్సాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జనా రెడ్డి ఆర్ ఐ శైలందర్ మరియు జిల్లాకు చెందిన ఎస్ఐలు,సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య కళాశాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి



* నర్సంపేటఆసుపత్రి వైద్య కళాశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మల్లేష్ (సాక్ష్యం న్యూస్ ) :** ప్రభుత్వ వైద్య కళాశాల లో విద్యార్థుల కు మెరుగైన వసతులు కల్పించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అధికారులను ఆదేశించారు.నర్సంపేట లోని ప్రభుత్వ ఆసుపత్రి,వైద్య కళాశాలను గురువారం కలెక్టర్ సందర్శించారు.ఆసుపత్రి ఆవరణ తో పాటు కళాశాల లెక్చర్ హాల్ హాస్టల్ యందు పర్యటించి వైద్య విద్యార్థుల లో మాట్లాడి వారికి అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది సంబంద అంశాలు తన దృష్టికి వచ్చిందన్నారు.శానిటేషన్ గురించి నర్సంపేట మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయనున్నట్లు హాస్పిటల్ యందు ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ఆపరేషన్ థియేటర్ఏర్పాటు చేసి పేషెంట్ సేవలు అందించేందుకు చర్యకు చేపడతామని తెలిపారు.అధికారులు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు.అంతకు ముందు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో గల డయాలసిస్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ నిర్వహిస్తున్న రిజిస్టర్ ను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సదుపాయాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిని వైద్య కళాశాల నియంత్రణ లోకి తెస్తూ తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టి వి వి పి)ఇటీవల ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు.ఇందుకు సంబంధించిన విషయాల తో పాటు వైద్య కళాశాల లో పూర్తి స్థాయి లో చేయాల్సిన ఏర్పాట్ల పై త్వరలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.మోహన్ దాస్ ప్రో.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిసిసిబి బ్యాంకును సందర్శించిన మాజీ ఎమ్మెల్యే





**సాక్ష్యం న్యూస్ నారాయణఖేడ్ నియోజకవర్గం:** నారాయణఖేడ్ పట్టణంలో నూతనంగా నిర్మించిన డీసీసీబీ బ్యాంకును గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి సందర్శించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ...గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు డీసీసీబీ బ్యాంక్ నూతన భవనాన్ని గౌరవ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు గారి సహకారంతో నారాయణఖేడ్ కు మంజూరు చేయించామని తెలిపారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే గారిని బ్యాంకు మేనేజర్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేశం, నాయకులు విజయ్, పవన్ పాటిల్, సుధాకర్ తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు మంజూరు అయ్యేలా పక్కా పర్యవేక్షణ చేపట్టాలి



రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతమ్

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు గ్రామాలలో స్వీకరించిన ఎల్-1, ఎల్-2, ఎల్-3 దరఖాస్తులను పక్కాగా పర్యవేక్షణ చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు.బుధవారం జనగామ జిల్లాకలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల స్వీకరణపై జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ప్రభుత్వ మార్గదర్శకాలను హౌసింగ్ అధికారులు, ఎంపీడీఓ లకు తెలియజేస్తూ అవగాహన కల్పించారు.ఎల్-1నివేదికలో సొంత ఇంటి స్థలం ఉన్న అర్హులైన లబ్దిదారుల పేర్లు నమోదు చేయాలని, ఎల్-2 నివేదికలో ఇంటి స్థలం లేనివారి లబ్దిదారుల పేర్లు తీసుకోవాలన్నారు.అర్హులు కాని వారు ఎల్-3 నివేదికలో నమోదు చేయాలన్నారు.మండలానికి ఒక గ్రామం చొప్పున సేకరించి లబ్దిదారులలో అర్హులైన వారి పేర్లు ఎల్-3లో ఉంటే ఎల్-1లోకి తీసుకోవాలని సూచించారు.లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని, ఎటువంటి తప్పులు లేకుండా పారదర్శకంగా నివేదిక రూపొందించి అందించాలన్నారు. అనర్హులకు మంజూరు జరిగితే భాద్యులు అవుతారన్నారు.ఇందిరమ్మ ఇల్లు 600 ఎస్ ఎఫ్ టీ కన్నా ఎక్కువ కాకుండా, 400 ఎస్ ఎఫ్ టీ తక్కువ కాకుండా ఇందిరమ్మ ఇల్లు నిర్మించడం జరుగుతుందన్నారు.అంగన్ వాడి, ఆశ వంటి ఔట్ సోర్సింగ్ సిబ్బంది ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులేనని తెలియజేసారు.గతంలో మంజూరైన ఇండ్లు పక్కాగా నిర్మించుకునేందుకు, మరమ్మతులు చేపట్టేందుకు, అదనంగా పెంచుకునేందుకు,ఇంటిపై మరో ఇల్లు నిర్మించుకునేందుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఇవ్వరాదన్నారు.

అనంతరం అదనపు కలెక్టర్ (స్థానికసంస్థలు) పింకేష్ కుమార్ అధికారులతో మాట్లాడుతూ... జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కొరకు ఒక లక్ష 43వేల187 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు. ప్రతి మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని ఆ గ్రామంలో స్వీకరించిన ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 దరఖాస్తులలో అర్హులైన వారు ఉంటే ఎల్3 నుండి ఎల్1 లో చేర్చాలన్నారు. ఫిబ్రవరి 20వ తేదీలోగా జిల్లాలో అన్ని గ్రామాలలో దరఖాస్తుల పరిశీలన చేపట్టి వేగవంతంగా పూర్తి పూర్తిచేయాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హౌసింగ్ పి.డి.మాతృ నాయక్ , మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, హౌసింగ్ డి.ఈ.లు బజరంగ్ లాల్ ,సాయిరాం రెడ్డి చంద్రశేఖర్, ఎంపీడీఓ లు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

* కేంద్ర బడ్జెట్ ను నిరసిస్తూ ఈనెల 8న నిరసన

*ఎంసిపిఐ(యు)జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



**నర్సంపేట ఫిబ్రవరి 6 (సాక్ష్యం న్యూస్ ):** కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కనీస కేటాయింపులు లేకపోవడం అన్యాయమని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు బడ్జెట్ రూపొందించకుండా దోపిడి వర్గాలకు అనుకూలంగా బడ్జెట్ ప్రవేశపెట్టడం సిగ్గుచేటని ఎం సి పి ఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ ను , తెలంగాణ పట్ల వివక్షపూరిత కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈనెల 8న కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలను దగ్ధం చేసి నిరసన తెలుపాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ మేరకు వరంగల్ జిల్లా నర్సంపేట పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆదాని అంబానీ లాంటి కార్పోరేట్ శక్తుల కోసమే కేంద్ర బడ్జెట్ అన్నట్లుగా ప్రవేశపెట్టి రైతులను కూలీలను కార్మికులను మహిళలను సామాజిక తరగతులను విస్మరించారని విమర్శించారు. కనీసం గతంలో కేటాయించిన విధంగానైనా ఈ బడ్జెట్లో నిధులు కేటాయిం చకుండా కోతలు విధించి ప్రజా వ్యతిరేక బడ్జెట్ గా దోపిడి వర్గాల పాలకులుగా నిరూపించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దేశానికి వెన్నెముక అయిన వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించేందుకు నిధులు పెంచాల్సింది పోయి సబ్సిడీలు తగ్గించారన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఉపాధి దొరకకుండా బడ్జెట్ లో కోత విధించారని పంటల ధరల నియంత్రణకు బడ్జెట్ కేటాయింపులే లేవని ఈ బడ్జెట్ పేదలపై భారాలు-కార్పోరేట్ శక్తులకు వరాలు అన్న మాదిరిగా ఉందన్నారు. ఇంకొక వైపు తెలంగాణ రాష్ట్రానికి ఏ విధమైన బడ్జెట్ కేటాయింపులు లేకుండా తీరని అన్యాయానికి వివక్షతకు గురి చేశారన్నారు. రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న ఒరిగింది శూన్యమని గత ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని పరిపూర్ణంగా అమలు చేసే విధంగా బడ్జెట్ లేదన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్ర అభివృద్ధికి వివిధ తరగతులు వర్గాల అభ్యున్నతికి ప్రాధాన్యత ప్రకారం నిధులు కేటాయించే విధంగా పోరాడాలన్నారు. ఈ క్రమంలో ఈనెల 8న కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ పిలుపుమేరకు ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మల దహనం నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.

## విద్యతో పాటు నైతిక విలువలు పెంపొందించాలి




ఘనంగా సెయింట్ జోసెఫ్ సిసిఆర్ విద్యానిలయం వార్షికోత్సవం

**కోదాడ ఫిబ్రవరి 6 (సాక్షం)** విద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్, గుంటూరు ప్రొవెన్సియల్ ఉడుముల శౌరిలమ్మ అన్నారు. గురువారం కోదాడ పట్టణంలో ఉన్న సెయింట్ జోసెఫ్ సిసిఆర్ విద్యా నిలయం 49వ వార్షికోత్సవం సందర్భంగా వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. విద్య అంటే గణితం సైన్సు ఐఐటి ఎంసెట్ పరీక్షల్లో మార్కులు మాత్రమే కాదని పిల్లల్లో దాగి ఉన్న నైపుణ్యతను గుర్తించి వారికి ఇష్టమైన రంగాల్లో ప్రోత్సహించడమే నిజమైన విద్య అని అన్నారు. కోదాడ సిసిఆర్ పాఠశాల లో ఎంతో మంది విద్యార్థులు చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకొని దేశ నలుమూలల నుంచి వివిధ హోదాలలో సేవలందిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.అనంతరం చదువులో, క్రీడ ల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభకనపరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఆన్ జ్యోతి, ఫాదర్ చిన్నపరెడ్డి, డాక్టర్ అభిరామ్, పార్థు, శ్యాంసుందర్, రజని, జిల్లా సైన్స్ అధికారి దేవరాజ్, ముత్తవరపు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలను ప్రారంభించిన డిఎస్పీ:శివరాంరెడ్డి



సైబర్ మోసాల పట్ల అప్రమత్తత అవసరం

**చిట్యాల ఫిబ్రవరి 06 (సాక్ష్యం);** నల్లగొండ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశాలతో మిషన్ పరివర్తన్ యువతేజం కార్యక్రమంలో భాగంగా చిట్యాల పట్టణంలోని లయోలా టెక్నో స్కూల్ లో నిర్వహిస్తున్న మండల స్థాయి కబడ్డీ పోటీలను డిఎస్పీ కె.శివరాం రెడ్డి ప్రారంభించి మాట్లాడారు.గ్రామీణ,పట్టణ యువత లో ఉత్సాహాన్ని నింపుతూ పోలీసు శాఖ తో సత్సంబంధాలు పెంపొందించాలనే ఉద్దేశ్యం లో బాగంగా కబడ్డీ పోటీలనీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.యువత ముఖ్యంగా మీ చుట్టూ జరుగుతున్న పరిస్థితుల అవగాహన కలిగి ఉండాలని మత్తు పదార్థాలకి,చెడు వ్యసనాలకి దూరంగా ఉండాలని,సైబర్ మోసాలు,ఆన్ లైన్ మోసాలు,సోషల్ మీడియాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సైబర్ మోసాలకి గురైతే వెంటనే సైబర్ క్రైమ్ 1930 నంబర్ కి డయల్ చేసి పిర్యాదు చేయాలని లేదా స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలనీ తెలిపారు. మండల,డివిజన్,జిల్లాస్థాయిలో ఈ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఆటలలో గెలుపు ఓటమలు సహజం కానీ చివరకి విజయం సాధించేది మాత్రం ఒక జట్టు మాత్రమే గెలుపు ఓటమి నీ సమానంగా చూడాలని అన్నారు.అనంతరం కబడ్డీ పోటీలను ప్రారంభించి విద్యార్థులతో కొద్దిసేపు క్రీడల్లో పాల్గొని వారిని ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో సీఐ కైగూరి నాగరాజు,ఎస్ఐ ఎన్.ధర్మ,ఎంఈఓ సైదా నాయక్,లయోలా స్కూల్ చైర్మన్ సుందర్ రాజ్, ప్రిన్సిపాల్ జమీరుద్దీన్,గ్రీన్ గ్రో డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జడ్పీ హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీదేవి, జానకి,గఫర్ లు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి



**చిట్యాల ఫిబ్రవరి 06(సాక్ష్యం);** జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న రెలింగ్ ఢీ కొట్టి హోనప్ప రాజు (22) అనే వ్యక్తి మృతి చెందడం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారము గ్రామం యేర్గేరా,జిల్లా రాయచూర్, కర్ణాటక రాష్ట్రానికి చెందిన మృతుడు తన స్నేహితుడు మల్లేష్ నాయక్ (20) తో కలిసి గురువారం నాడు నెంబరు గల KA36EX4871 ద్విచక్ర వాహనంపై విజయవాడ కనకదుర్గమ్మ గుడికి బయలుదేరగా మార్గమధ్యంలో హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శివారులోకి రాగానే ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న రెలింగ్ ఢీకొని మృతుడు తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే మృతి చెందాడు అతని స్నేహితుడు కాళ్లకు చేతులకు గాయాలు కావడంతో హాస్పిటల్ కు తరలించడం జరిగింది అని తెలిపారు మృతుడి తల్లి హోనప్ప నర్సమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నకిరేకంటి ధర్మ తెలిపారు.

## సాయిబాబా మందిరంలో అన్నదానం,పూజలు



**కోదాడ ఫిబ్రవరి 6 (సాక్ష్యం)** మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలో సాయిబాబా మందిరంలో గురువారం అష్టోత్తర పూజలు నిర్వహించారు. అనంతరం దాతలు గాయం కేశారెడ్డి, తులిశమ్మ కుటుంబ సభ్యుల సహకారంతో భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు నల్లపాటి నరసింహారావు, అర్చకుడు సాయిశర్మ, ముండ్రా నరసింహారావు, గురవయ్య, ఎం రామారావు, గుంజా శ్రీను, ధనలక్ష్మి, రమాదేవి పాల్గొన్నారు.

## చిరంజీవి మృతి బాధాకరం: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**కోదాడ ఫిబ్రవరి6( సాక్ష్యం)** మండల పరిధిలోని గణపవరం గ్రామానికి చెందిన చిరంజీవి మరణం బాధాకరమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ లు అన్నారు.చిరంజీవి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు గురువారం తెలిపారు.చిరంజీవి అంత్యక్రియలలో స్వేరో వ్యవస్థాపక అధ్యక్షులు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని చిరంజీవి భౌతిక దేహం పై పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి సంతాపాన్ని తెలిపారు.అంత్యక్రియలలో ప్రత్యేకంగా పాల్గొని ఇద్దరు నాయకులు చిరంజీవి పడెను మోసి కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు భార్య,సంధ్య,అన్నలు బల్గూరి కాశయ్య, మైసయ్య, దుర్గయ్య పిడమర్తి వెంకటేశ్వర్లు,మాతంగి ప్రభాకర్ రావు,స్వేరోస్ రాష్ట్ర నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుకి ఘన సన్మానం



**కోదాడ, ఫిబ్రవరి6 (సాక్ష్యం)** కోదాడ నియోజక వర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా ఎన్నికైన నినాదం పత్రిక కోదాడ నియోజక వర్గ ఇంచార్జ్ కొలిచలం నరేష్‌కు గురువారం బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ఘనం గా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కోదాడ నియోజకవర్గంలో పలు సమస్యల మీద పేదల బతుకు చిత్రాల మీద నిరంతరం వార్తలు రాస్తూ సమస్య పరిష్కారానికి కృ షి చేస్తున్న కొలిచలం నరేష్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. నరేష్ నాయకత్వంలో జర్నలిస్టు సమస్యల పరిష్కార అవుతా యని అన్నారు. జర్నలిస్టుల హక్కుల కోసం బీసీ సంఘాల తరపు న తమ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రవితేజ మాలు, సతీష్ ,నరేష్, లింగరాజు, రాంబాబు, రవి పాల్గొన్నారు.

## ఏఎస్ఐగా పదోన్నతి పొందడం సంతోషకరం

**కోదాడ ఫిబ్రవరి 6 ( సాక్ష్యం)** హెడ్ కానిస్టేబుల్ గా శ్రీనివాస్ ఏఎస్ఐ గా పదోన్నతి పొందడం సంతోషకరమని కోదాడ నియోజవర్గ యూనైటెడ్ పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు రివరెండ్ వి యేసయ్య పాస్టర్ అన్నారు.. సూర్యాపేట జిల్లా కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ ఏఎస్ఐగా పదోన్నతి పొందిన శుభ సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... విధుల పట్ల బాధ్యతగా నిర్వర్తించినందుకే పోలీస్ అధికారులు గుర్తించి పదోన్నతి ఇవ్వడం జరిగిందని ఆనంద వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో ప్రభుదాస్, తోటి పాస్టర్లు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల దేవాలయం పార్కింగ్ నియంత్రణపై శాశ్వత పరిష్కారానికి పగడ్బందీగా చర్యలు



**జిల్లాకలెక్టర్ రాహుల్ రాజ్**

**సాక్ష్యం (మెదక్ ప్రతినిధి)** గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏడుపాయల దేవాలయం పార్కింగ్ నియంత్రణకు శాశ్వత పరిష్కారం, మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జాతర నిర్వహణకు శాఖల వారీగా కార్యచరణ పై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏడుపాయల వనదుర్గ అమ్మవారి దేవాలయం ఆదివారం రోజు భక్తులు తండోపతండాలుగా అమ్మవారి దర్శనానికి విచ్చేస్తారని పార్కింగ్ నియంత్రణ చాలా కష్టతరమైతున్న తరుణంలో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి శాశ్వత పరిష్కారానికి ప్రణాళిక ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు.అనంతరం రానున్న మహాశివరాత్రి సందర్భంగా ఏడుపాయల జాతర నిర్వహణ ఏర్పాట్లపై శాఖల వారీగా నిర్వహించే కార్యక్రమాలపై సమగ్ర కార్యచరణ తయారు చేసి సోమవారం లోగా సమర్పిస్తే అటువంటి నివేదికలను ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న రోజుల్లో రాజకీయాల్లో యువతే కీలకం



**మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మల్లేష్ (సాక్ష్యం న్యూస్ )** : రానున్న రోజుల్లో రాజకీయాల్లో యువత పాత్ర కీలకమని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం హన్మకొండలోని వారి నివాసంలో సంగెం, గీసుగొండ, ఖిలా వరంగల్ మండలాలకు చెందిన బిఆర్ఎస్ యూత్ నాయకులతో సమావేశయ్యారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూరాష్ట్ర ప్రజలు మళ్ళీ బిఆర్ఎస్ నే కోరుకుంటున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలపై ప్రజలు గుర్రుగా ఉన్నారన్నారు. బిఆర్ఎస్ కు త్వరలోనే మంచిరోజులు రాబోతున్నాయ్.యువత రాజకీయాల్లో రావాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో బిఆర్ఎస్ పై చేస్తున్న తప్పుడు ప్రచారాలు తిప్పికొట్టాలన్నారు.420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. హామీలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెట్టడం హేయమైన చర్య అని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమకేసులకు బయపడేది లేదన్నారు.ప్రతి కార్యకర్తకు అండగా ఉండి కంటికిరెప్పలా కాపాడుకుంటానన్నారు.ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను,అక్రమాలను గమనిస్తున్నారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.గ్రామంలో ప్రతి కార్యకర్త సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో ఏఆర్ఎస్ఐ ఆత్మహత్య



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యంన్యూస్)**: ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రా లో విషాద ఘటన చోటు చేసుకుంది.భద్రాది కొత్తగూడెం జిల్లా బయ్యారంలో ఏ ఆర్ ఎస్ ఐగా విధులు నిర్వహిస్తున్న నర్సయ్య గురువారం ఉదయం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. నరసయ్య భార్య సునీత ప్రభుత్వ ఉపాధ్యాయు లుగా విధులు నిర్వహిస్తుం ది. భార్యాభర్తల మధ్య నెలకొన్న గొడవల వల్లనే నర్సయ్య ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని బంధువులు ఆరోపిస్తున్నారు. భార్య సునీత పై చర్యలు తీసుకోవాలని మృతుని బంధువులు డిమాండ్ చేస్తున్నారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## టీఎన్ఓఏ క్యాలెండర్ ఆవిష్కరణ



తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీఎన్ఓఏ) క్యాలెండర్‌ను గురువారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్ కుమార్, టీఎన్ఓఏ జిల్లా అధ్యక్షురాలు ఏ. లక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ కె. సుమలత, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.డి. ఇమ్రాన్ అలీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలందించాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది ఆర్ఎంఓ ఆంజనేయులు, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ సందీప్, మైక్రోబయాలజిస్ట్ డాక్టర్ స్నేహ జిగిషా, అడిషనల్ డైరెక్టర్ విజయ శాంతి, నర్సింగ్ సూపరింటెండెంట్ పద్మ, టీఎన్ఓఏ కార్యదర్శి ఆర్. నాగేందర్, సహాయ కార్యదర్శి ఆర్. సురేష్, కోశాధికారి ఎం. సంగ్రామ్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ఎ. గోపాల్, ఈసీ సభ్యులు కె. జ్యోతి, ఎం.డి. షఫీ, పి. సుధాకర్ రెడ్డి, పి.జి. మన్మోహన్, సిహెచ్. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో మహా కుంభాభిషేకం మహోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మల్లేష్ (సాక్ష్యం న్యూస్ )**: జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో కాళేశ్వర ముక్తేశ్వర స్వామి పుణ్య క్షేత్రంలో మూడు రోజుల పాటు జరిగే మహా కుంభాభిషేకం మహోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో ఫిబ్రవరి 7 నుండి 9వ తేదీ వరకు నిర్వహించనున్న మహా కుంభాభిషేకం మహోత్సవాల రోజు వారి కార్యక్రమాల షెడ్యూల్ ను గురువారం ఆయన ప్రకటించారు. మహా కుంభాభిషేకం మహోత్సవ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. స్వామి వారి తీర్థ ప్రసాదాల కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భద్రతా పరమైన చర్యలు ట్రాఫిక్ నియంత్రణ పారిశుద్ధ్య ఏర్పాట్లను పటిష్టంగా అమలు చేసేందుకు అధికారులకు విధులు కేటాయించినట్లు తెలిపారు. 42 సంవత్సరాలు తరువాత జరుగుతున్న అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ మహోత్సవాలను సమన్వయంతో విజయ వంతం చేయాలని సూచించారు. అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మహోత్సవాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. మహోత్సవాలకు విచ్చేయు భక్తులు జిల్లా యంత్రాంగం సలహాలు సూచనలు పాటించాలని ఆయన సూచించారు. చుట్టుప్రక్కల జిల్లాల నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున పటిష్టమైన బందోబస్తు రద్దీ నియంత్రణ వాహనాలు పార్కింగ్ వంటి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

## క్రీడలు కొత్త పుంతలు తొక్కించడంతోపాటు మనోరంజింపజేస్తాయి



ఎస్పీ



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,(ఫిబ్రవరి 06);** క్రీడలు మనిషి శక్తిని కొత్త పుంతలు తొక్కించడంతోపాటు మనోరంజింప చేస్తాయని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ అన్నారు .గురువారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ హేమచంద్రపురం క్రీడా మైదానం లో పోలీసుల యాన్యువల్ స్పోర్ట్స్ 2025 ప్రారంభోత్సవ కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పోలీస్ శాఖలోని విభాగాల వారీగా చేసిన అద్భుతమైన పెరేడ్ ను తిలకించారు.అనంతరం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మీట్ ఫ్లాగ్ ను ఎస్పీ ఆవిష్కరించి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖలో పనిచేసే పోలీస్ అధికారులు , సిబ్బంది నిత్యం తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారని అన్నారు.విధుల నిర్వహణలో భాగంగా నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తున్న పోలీసు అధికారులు,సిబ్బందికి ఆటవిడుపు, మానసికొల్లాసం కొరకు ఈ క్రీడలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.మూడు రోజుల పాటు జరగనున్న ఈ క్రీడలలో ఆసక్తిగల పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొంటారని అన్నారు .క్రికెట్,వాలీబాల్,చెస్,క్యారమ్స్,టగ్ ఆఫ్ వార్,కబడ్డీ,షటిల్ బాడ్మింటన్,అథ్లెటిక్స్,5 కిలోమీటర్ల పరుగు పందెం వంటి క్రీడలను నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.గెలుపోటములు సహజమని క్రీడాకారులందరూ స్పోర్టింగ్ స్పిరిట్ తో ఆడాలని అన్నారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది తమ తమ శారీరక సామర్థ్యాన్ని పెంచుకోవడానికి,మానసికోల్లాసానికి ఏర్పాటుచేసిన ఈ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ స్పోర్ట్స్ మీట్ పేరెడ్ ఏర్పాట్లను అద్భుతంగా తయారుచేసిన అధికారులను అభినందించారు. అనంతరం ముందుగా హోంగార్డ్స్ టీమ్ ,పాల్వంచ సబ్ డివిజన్ మధ్య జరిగిన వాలీబాల్ మ్యాచ్ ను టాస్ వేసి ఎస్పీ ప్రారంభించారు.అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయ టీం ,ఇల్లందు సబ్ డివిజన్ టీమ్ ల మధ్య ఉత్కంటభరీతంగా జరిగిన క్రికెట్ మ్యాచ్ ను ఆయన తిలకించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు , పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి గుండుసున్నా




**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 6 (సాక్ష్యం)**ఫిబ్రవరి 1న పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై తెలంగాణ ప్రజా సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఏటూనాగారం బస్టాండ్ సెంటర్లో మండల ప్రజా సంఘాల పోరాటవేదిక ఆధ్వర్యంలో కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ కాపీలను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా సంఘాల పోరాట వేదిక కన్వీనర్. సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎండి దావూద్ మాట్లాడుతూ. సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ఎస్ఎఫ్ఐ, గీతా కార్మిక సంఘం, తెలంగాణ ఆదివాసి సంఘం. సంఘాల నాయకులు పాల్గొన్నారు . ఈ పార్లమెంట్ సమావేశాల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణ కు ఏ మాత్రం బడ్జెట్ కేటాయించకుండా సవితి తల్లి ప్రేమ చూపారని రాష్ట్రంలో బిజెపికి చెందిన 8 మంది పార్లమెంట్ సభ్యులు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి ఏమి ప్రయోజనమని ఉన్నా కూడా లేనట్టేనని ఆంధ్ర ప్రదేశ్ కు మాత్రం ప్రభుత్వం నిలబడటానికి కారణమయ్యారు కాబట్టి వారికి మాత్రం బడ్జెట్ కేటాయించి తెలంగాణ పై ఇంత వివక్ష చూపడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను చట్టబద్ధం చేసి ఎం.ఎస్.పి చట్టం తెచ్చేది లేదని అందుకు అవసరమైన నిధులు కేటాయించబోమని పార్లమెంట్లో స్పష్టం చేసి రైతన్నలను నడ్డి విరిచి మార్కెట్ శక్తుల దోపిడీకి వదిలేసి. ఎరువులపై సబ్సిడీలో కోత పెట్టి ధరల పెరుగుదలకు కారణమవుతూ రైతుల ఆత్మహత్యలకు కారణం అవుతూ. రుణమాఫీ ఊసే లేదని అదేవిధంగా ఉపాధి హామీ పనులకు రెండు లక్షల కోట్లు బడ్జెట్ కేటాయించాల్సింది పోయి 86 వేల కోట్లు మాత్రమే కేటాయించడంలో ఆంతర్యం ఏమిటని దావూద్ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. కార్మికులకు కనీస వేతనాల పెంపుదల కోసం గాని. ఇతర శ్రామిక ప్రజల ఆదాయాల మెరుగుదలకు గాని ఈ బడ్జెట్లో ఎలాంటి ప్రతిపాదనలు లేవుగాక లేవు గాని యాజమాన్యాల కోసం తెచ్చిన లేబర్ కోడ్స్ ను అమలు జరపాలని సరళీకృత విధానాల అమలు మరింత వేగవంతం చేయాలని బడ్జెట్లో ప్రతిపాదిస్తూ ఎన్నో పోరాటాలు అమరుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న 8 గంటల పని దినాలను 12 గంటలకు పెంచాలని పెట్టుబడిదారులు పదేపదే తహతహలాడుతున్నారని వెంటనే ప్రభుత్వం తమ సవితి తల్లి ప్రేమ విధానాన్ని విడనాడాలని ప్రభుత్వాన్ని దావూద్ హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో ఆయా ప్రజా సంఘాల జిల్లా ,మండల నాయకులు ఎండి యాకూబ్. బండారి నరసింహులు. బోట కృష్ణ. నాయిని కృష్ణ. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు కే బాలు. డివిజన్ కమిటీ నెంబర్ గణేష్ .మండల అధ్యక్షుడు ధనుష్. తెలంగాణ ఆదివాసి గిరిజన సంగం ఎట్టి చలపతి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం, పిసిసి చిత్రపటాలకు క్షీరాభిషేకం

✻ బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లు ఆమోదంపై ప్రభుత్వానికి కృతజ్ఞతలు



**నందిపేట్, సాక్ష్యం, ఫిబ్రవరి 6 :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో డొంకేశ్వర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పి సి సి అధ్యక్షుడు మహేశ్ గౌడ్ చిత్రపటాలకు గురువారం పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ సెల్ అధ్యక్షుడు గణేశ్ గౌడ్ మాట్లాడుతూ, ఎన్నికల హామీలను వరుసగా నెరవేర్చుతున్న సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం రాష్ట్రంలోని బీసీ వర్గాలకు చారిత్రక విజయం అని గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు దశ గౌడ్ పేర్కొన్నా రు.అలాగే, రైతులకు రైతు భరోసా పథకం కింద నిధులను వారి ఖాతాల్లో జమ చేయడం, సీఎం ఇచ్చిన హామీలను నిలబెట్టు కోవడాన్ని సూచిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు భూమేశ్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు ప్రజా సంక్షేమానికి దోహదపడుతుండటంతో పాటు అన్ని వర్గాలకు న్యాయం జరుగుతోందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పలువురు మాజీ సర్పంచ్ హరిదాస్, బీసీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సమస్యలపై సెక్రటరీలు ప్రత్యేక దృష్టి సారించాలి



డిఎల్పిఓ సుధీర్ కుమార్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,( ఫిబ్రవరి 06 ):** గ్రామపంచాయతీలో ప్రాథమికంగా ఉండే సమస్యలపై సెక్రటరీలు ప్రత్యేక దృష్టి సారించాలని డిఎల్పిఓ సుధీర్ కుమార్ సూచించారు. గురువారం ఆయన పినపాక మండలం లో ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపీఓ వెంకటేశ్వరరావు తో కలిసి సీతారామపురం గ్రామపంచాయతీని పరిశీలించారు. గ్రామపంచాయతీలో డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక, కంపోస్ట్ ఎరువు తయారు చేసే విధానాన్ని పరిశీలించారు. ప్రతిరోజు సేకరించిన చెత్తలో తడి చెత్తలో పొడి చెత్తను వేరుచేసి కంపోస్ట్ ఎరువుగా తయారు చేయడానికి ఆయన పరిశీలించి తగు సూచనలు సలహాలు చేశారు. గ్రామ సెక్రటరీలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. వేసవిలో త్రా గునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి , పైప్ లీకేజీ పనులు ఉంటే సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత పంచాయతీలది అన్నారు. అనంతరం సీతంపేట, భూపాలపట్నం గ్రామ పంచాయతీలలో రికార్డులను పరిశీలించారు. ప్రతిరోజు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఇంటి పన్నులు సకాలంలో వసూలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీలు, గ్రామపంచాయతీ సిబ్బంది , తదితరులు, పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి రైతుకు రైతుబంధు అందిస్తాం గొడిశాల రామనాథం



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,( ఫిబ్రవరి 06):** అర్హులైన ప్రతి రైతుకు రైతుబంధుతుందని పినపాక కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుడిసెల రామనాథం అన్నారు .గురువారం ఏడుల్ల బయ్యారం క్రాస్ రోడ్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మాట ఇచ్చిందంటే మాట తప్పే పార్టీ కాదని, ఆరు నూరైనా ఇచ్చిన హామీలు అమలు చేస్తుందని అన్నారు. ఒక ఎకరం లోపు గల రైతులకు అందరికీ రైతు బంధు నిధులు జమ అయ్యాయని తెలిపారు. కొద్దిరోజుల్లోనే రైతులందరికీ రైతుబంధు అందుతుందన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చని బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలకు ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తుందని మండిపడ్డారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే పాయం హయాంలో నియోజకవర్గం మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి సాధిస్తుందన్నారు. రాబోయే గ్రామపంచాయతీ , ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ ఢంకా మ్రోగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నవాతి శ్రీను, అర్జున్, సీతయ్య ,తదితరులు, పాల్గొన్నారు.

## ఇసుక టిప్పర్లు మొరం అక్రమ రవాణా..



**కోటగిరి , ఫిబ్రవరి 6, (సాక్ష్యం):** కోటగిరి పోతంగల్ ఉమ్మడి మండలాల్లో పర్మనెంట్ పేరుతో గురువారం మూడు ట్రిప్పులు మొరం పోసే టిప్పర్ పర్మిషన్ లేకుండా ఉన్నతాధికారులు పట్టించుకోకుండా 30 ట్రిప్పులు ప్రైవేట్ వ్యక్తులకు మొరం పోసి వ్యాపారం సొమ్ము చేసుకున్న వైనం. నిలదీసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ కార్యదర్శి వహీద్ తెలిపారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 6 (సాక్ష్యం)** ములుగు జిల్లా కన్నా యి గూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన నాగేశ్వరరావు చికి త్స పొందుతూ గురువారం తెల్లవారు జామున మృతి చెందారు. తనకు ఇందిరమ్మ ఇల్లు రాలేదని గత నెల 23న జరిగిన ప్రజా పాలన గ్రామసభలో అధికారుల సాక్షిగా పురుగుల మందు త్రాగడం జరిగింది. వరంగల్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ. మృతి చెందడం జరిగిందని కుటుంబ సభ్యులు గ్రామస్తులు వాపో తున్నారు. మిత్రుడికి భార్య శాంతి. ఇద్దరమ్మాయిలు పూజిత. ప్రణీత. కుమారుడు కార్తీక్ ఉన్నారు.మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవా లని. బీఆర్ఎస్. బిజెపి. నాయకులు ల క్ష్మణ్ బాబు. బడే నాగ జ్యోతి. వావిలాల జనార్ధన్. సమ్మక్కలు. కోరారు.

## రూ. 12 కోట్ల గంజాయి, నిషేధిత మత్తు మందుల కాల్చివేత

✻ 1700 కేజీల గంజాయి, 64 కేజీల ఆల్ఫ్రాజోలం దాహనం



**నిజామాబాద్, సాక్ష్యం, ఫిబ్రవరి 6:** నిజామాబాద్, బోధన్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో 154 కేసుల్లో పట్టుబ డిన రూ. 12 కోట్ల విలువ చేసే గంజాయి, మత్తు పదార్థాలను గురువారం కాల్చివేశారు.నిజామాబాద్ డిప్యూటి కమిషనర్ సోమిరెడ్డి డిస్పోజల్ అధికారిగా ఇచ్చిన అదేశాల నిజామాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్ కే. మల్లారెడ్డి ఇతర యంత్రాంగం నిమాబాద్ జి ల్లా జక్రాన్‌పల్లిలో ఉన్న ప్రభుత్వ అమోదిత కాల్చివేత కంపెనీ శ్రీ మేడికేర్‌లో గంజాయి, మత్తు పదార్థాలను కాల్చివేశారు. కాల్చివేసిన వాటిల్లో 1700.5 కిలోల గంజాయి, 64.27 కిలోల ఆల్ప్రాజోలం, 72.2 కిలోల డెజోఫా మ్, ఒక గంజాయి మొక్కను కాల్చివేశారు. గంజాయి, మత్తు మందులను కాల్చివేసిన నిజామాబాద్ ఎక్సైజ్ అధికారులను ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి .కమలాసన్‌రెడ్డి అభినందించారు.

## హైకోర్టు న్యాయమూర్తి తుకారాంజీని కలిసిన బార్ అసోసియేషన్...



**నిజామాబాద్, సాక్ష్యం, ఫిబ్రవరి 6:** నిజామాబాద్ జిల్లా అడ్మినిస్ట్రేటీవ్ జడ్జిగా నియమితులైన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్. తుకారాంజీ ని హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలుసుకుని పూలగుచ్ఛం అందజేసి రెండు పేజీల వినతిపత్రం అందజేసినట్లు నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ తెలిపారు. సీనియర్ న్యాయమూర్తి గా తమ అనుభవంతో జిల్లాకోర్టు లోని పలు సమస్యలను పరిష్కరించాలని కోరినట్లు ఆయన వివరించారు. జిల్లాకోర్టు లో ఖాళీగా ఉన్న న్యాయాధికారుల పోస్టులను భర్తీ చేయాలని, ఓల్డ్ విద్యాశాఖ కార్యాలయ స్థలాన్ని జిల్లాకోర్టు అవసరాలకు కేటాయించే విదంగా చొరవ చూపాలని కోరినట్లు జగన్ తెలిపారు. హైకోర్టు ప్రాంగణంలోనే గల అడ్వొకేట్ జనరక్ సుదర్శన్ రెడ్డిని, అదనపు గవర్నమెంట్ ప్లీడర్ మహేష్ రాజ్ లను మర్యాద పూర్వకంగా కలిసి నిజామాబాద్ బార్ అసోసియేషన్ ను సందర్శించాల్సిందిగా కోరినట్లు తెలిపారు.

# మహిళల ఆరోగ్యమే లక్ష్యం..



డాక్టర్ దుర్గ భవాని..

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,(ఫిబ్రవరి 06);** మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా ప్రసవానంతర వైద్యసేవల కోసం రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అమ్మ కోసం అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గా భవాని తెలియజేశారు. గురువారం పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అమ్మకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రసవానంతరం తక్షణం వచ్చే ఇన్ఫెక్షన్లు, కాళ్ల వాపు, నొప్పులు, ఇతర సమస్యలు, మానసిక ఆరోగ్య సమస్యలకు పరిష్కారం చూపుతామని తెలిపారు. ప్రసవం తర్వాత కొంత ఆలస్యంగా వచ్చే ఆరోగ్య సమస్యలపైనా ప్రత్యేక శ్రద్ధ ఉంటుందని తెలిపారు. అమ్మ కోసం కార్యక్రమం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల ద్వారా అమలవుతుందని మహిళలను ఏడాదిపాటు పర్యవేక్షిస్తూ సమస్యలుంటే వైద్యం అందిస్తామని జాతీయ ఆరోగ్య మిషన్ లో భాగంగా ఈ కార్యక్రమాన్ని అమలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది , ఆశాలు , తదితరులు,పాల్గొన్నారు.

# సీఎం దిష్టిబొమ్మ దహనం



**కోటగిరి, ఫిబ్రవరి 6, (సాక్ష్యం):** నిజామాబాద్ జిల్లా ఎస్సీ వర్గీకరణను నిరాసిస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో మాల కులస్తులు గురువారం కోటగిరి లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు వర్గీకరణకు మద్దతు తెలిపిన సీఎం మాలలకు తీరని అన్యాయం చేశారని ఆవేదనను వ్యక్తం చేశారు ఎస్సీలకు కేటాయించిన 15% రిజర్వేషను 25 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు అధ్యక్షుడు సాయన్న, సాయిలు, గంగారం, దేవేందర్, సతీష్, నగేశ్ ,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి



**మహబూబ్ నగర్ ప్రతినిది సాక్ష్యం ఫిబ్రవరి6:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని న్యూ టౌన్ లో గురువారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు.టూటౌన్ సిఐ ఇజాజోద్దీన్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబ్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో రేడియాలజీ మొదటి సంవత్సరం చదువుతున్న శశాంక్ (19), బీఎస్సీ రెస్పిరేటరి కోర్సు అభ్యసిస్తున్న జ్ఞానేశ్వర్ (19)లు మోటార్ సైకిల్ పై న్యూటౌన్ వైపు వేగంగా వెళ్లుతున్న సమయంలో రోడ్డు పై ఆగి ఉన్న డిసియంను వెనక నుంచి బలంగా డీ కొట్టారు.ఈ ఘటనలో నారాయణపేట కు చెందిన శశాంక్ ,నల్గొండ జిల్లా నాంపల్లి గ్రామానికి చెందిన జ్ఞానేశ్వర్ లు అక్కడిక్కడే మృతి చెందారు. వేగంగా వెళ్తూ న్యూ టవున్ లో రోడ్డుపై ఆగి ఉన్న డీసీఎం ను వేగంగా ఢీ కొట్టగా ఇద్దరు అక్కడిక్కడే మృతుల మృతదేహాలను టూ టౌన్ పోలీసులు పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించినట్లు సీఐ ఇజాజోద్దీన్ తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.


# రెడ్డెన్షియల్ స్కూల్‌లో 10వ తరగతి బాలిక మృతి



* బాలిక కుటుంబానికి తక్షణ సహాయం కింద 50,000/- రూపాయలు అందించిన జడ్చర్ల శాసన సభ్యులు అనిరుధ్ రెడ్డి

**బాలానగర్ సాక్ష్యం ఫిబ్రవరి 6:** మహబూబ్నగర్ జిల్లా బా లానగర్ మండలం లోని ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న బాలిక ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనపై మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ స్పందించి రెసిడెన్షియల్ స్కూల్ అధికారులతో మాట్లాడారు .ఈ విషయం తెలుసుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి బాధ్యత కుటుంబానికి తక్షణ సాయం కింద రూ 50000 అందించారు.సిఎల్పీ సమావేశం లో ఉన్నందున రెసిడెన్షియల్ హాస్టల్ కు రాలేక పోతున్నానని, ఆ మృతిరాలీ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలమూరు జిల్లా ఓబీసీ చైర్మన్ తిరుపతి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పరంగా అండగా ఉంటానని తక్షణ సహాయం కింద 50,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.విషయం తెలుసుకున్న వెంటనే శాసన సభ్యులు అనిరుధ్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.సమస్యలు అందరికీ ఉంటాయి కానీ ప్రతి సమస్యకూ ఆత్మహత్య పరిష్కారం కాదు అని ఎలాంటి సమస్య ఉన్న నియోజక వర్గం విద్యా ర్థులు నా దృష్టికి తీస్కొని రావాలి అని అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఓబీసీ మండల అధ్యక్షులు యాదయ్య,రంగారెడ్డి గూడ రాములు గౌడ్,ఎఎంసి డైరెక్టర్ భాస్కర్ గౌడ్, యాదయ్య, రమేష్ నాయక్,యువకులు పాల్గొన్నారు.

# వ్యవసాయంలో అధికారులు రైతులకు భరోసా కలిపించాలి



ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ ప్రతినిది సాక్ష్యం ఫిబ్రవరి 6:** రైతుకు వ్యవసాయం లో సాయంగా ఉండాలని , నూతన వ్యవసాయ పద్దతులపైన రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ అధికారులకు సూచించారు. తెలంగాణ అగ్రికల్చర్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ను మరియు డైరీని ఆయన ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మరియు ఇతర సంక్షేమ పథకాలను రైతులకు వివరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్ యశ్వంత్ రావు, వ్యవసాయ అధికారులు ప్రత్యూష, రాంపాల్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న జర్నలిస్ట్ కప్ క్రికెట్ పోటీలు




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,( ఫిబ్రవరి 06);** పినపాక మండలం గోపాలరావుపేట గ్రౌండ్ లో జర్నలిస్ట్ కప్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు గత నాలుగు రోజులుగా కొనసాగుతూ ఉన్నాయని జర్నలిస్టులు తెలిపారు. గురువారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ కప్ పోటీలలో అన్ని శాఖల అధికారులు, అన్ని పార్టీల నాయకులు, జర్నలిస్టులు పాల్గొంటున్నారని అన్నారు. గత పది సంవత్సరాలుగా జర్నలిస్ట్ కప్ నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. విజేతలకు బహుమతులతోపాటు షీల్డు అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు బిళ్ళ నాగేందర్, సుధాకర్ రెడ్డి,బూరా శంకర్, సనప భరత్, కట్టా శ్రీనివాసరావు, సంతోష్, జర్నలిస్టులు, తదితరులు,పాల్గొన్నారు.

# తల్లితండ్రులను పట్టించుకోని పిల్లలపై చట్టపరమైన చర్యలు ఆస్తులు వాపస్

* కుమారులు పట్టించుకోవడం లేదని సీపీకి పిర్యాదు చేసిన తల్లితండ్రులు






**పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 6, సాక్ష్యం:** రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయానికి పోతారం గ్రామం, ముత్తారం మండలం, పెద్దపల్లి జిల్లాకి చెందిన గుజ్జుల సాయిలు, గుజ్జుల చిలకమ్మ అను ఇద్దరు వచ్చి తమకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు కలరు. అందులో పెద్దకొడుకు మల్లికార్జున్ ఆర్మీ లో ఉద్యోగం చేస్తున్నాడు. ఇతనిపైకి 2 ఎకరాల పొలం, చిన్న కొడుకు రమేష్ విద్యుత్ శాఖ లో లైన్ మెన్ గా పని చేస్తున్నాడు. ఇతని పేరు పై 1 1/2 ఎకరాలు భూమిని తల్లితండ్రులు రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. అట్టి పొలం కొనడానికి 10 లక్షల రూపాయలు అప్పు చేయడం జరిగింది అని ఇప్పుడు మేము అప్పు కట్టే పరిస్థితిలో లేము మరియు కుమారులు మా గురించి పట్టించుకోవడం లేదు. కనీసం నిత్య అవసరాల నిమిత్తం ఖర్చులు కూడా చూసుకోవడం లేదని సిపి గారికి ఫిర్యాదు చేయగా వాళ్ళ సమస్య తెలుసుకొన్న సీపీ గారు, వారి కుమారులని పిలిపించి సమస్య తెలుసుకొని తొందరగా వారి సమస్య చట్ట ప్రకారంగా పరిష్కరించేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినారు. ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ... వృధ్యాప్యంలో ఉన్న తల్లిదండ్రుల విషయంలో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా పార్లమెంటు ఓ చట్టాన్ని రూపొందించింది అని వృద్ధ తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం, మెయింటెనన్స్ యాక్ట్ 2007 పేరుతో దీన్ని అమలులోకి తీసుకొచ్చారు. కేంద్రం రూపొందించిన చట్టానికి అనుగుణంగా వివిధ రాష్ట్రాల్లో నిబంధనలు రూపొందించారు అన్నారు.

# పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల ఆకస్మిక దాడి

* ముగ్గురు పేకాట రాయుళ్ళ అరెస్ట్
* 13,120/- రూపాయల నగదు, మూడు సెల్ పోన్లు స్వాధీనం
* ఐదుగురు జూదాగాళ్ల పరారీ



**పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 6, సాక్ష్యం:** రామగుండం సిపి. శ్రీనివాస్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు సీఐ రాజ్ కుమార్ , టాస్క్ ఫోర్స్ ఎస్ఐ లు ఉపేందర్, లచ్చన్న, టాస్క్ ఫోర్సు సిబ్బంది కలిసి లక్సెట్టి పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మోదెల గ్రామం పత్తి చేను ఏరియాలోని పొదలలో కొంతమంది జూదరులు రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై ఆకస్మిక దాడి నిర్వహించారు. పేకాట ఆడుతున్న ముగ్గురు పేకాట రాయుళ్ళని పట్టుకుని వారి వద్ద నుండి 13120/- రూపాయల నగదు, మూడు సెల్ ఫోన్లు ని స్వాధీనం చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం లక్షెట్టి పేట్ పోలీస్ లకు అప్పగించారు.అనంతరం నిందితుల వివరాలు వెల్లడించారు.1) రావుల.రవి తండ్రి. రాజన్న,45yrs, Caste: పెరక Occ: కూలి, R/o: గంపల పల్లి , లక్షెట్టిపేట్ ,2) తనుగుల ప్రశాంత్ S/o. దుర్గయ్య, 32yrs, Caste : పెరిక occ : కూలి, R/o: గంపలపల్లి, లక్షెట్టిపేట్,3) ఎగ్గడి సత్తయ్య S/o. రామయ్య, 50yrs, Occ. కూలి,Caste. పెరిక, R/o. గంపలపల్లి, లక్షెట్టిపేట్,పరారిలో వున్నవారు.4). రావుల మహేష్ తండ్రి. సత్తయ్య,5) బలరాం తండ్రి శంకరయ్య,6) నల్లాపు తిరుపతి,7) రమేష్ తండ్రి పోశం 8) కుమ్మరి మహేష్

# ఫారెస్ట్ ఆఫీసర్ హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదు

12 మంది నిర్దోషులుగా విడుదల...

**నిజామాబాద్ క్రైం, సాక్ష్యం, ఫిబ్రవరి 6 :** నిజామాబాద్ జిల్లాలో సంచలనం సృష్టించిన ఇందల్వాయి ఫారెస్ట్ రేంజ్ అధికారి గంగయ్య హత్యకేసుపై హై కోర్టు తీర్పు ఇచ్చింది. ఫారెస్ట్ సిబ్బంది పై హత్యాయత్నం కేసులలో నల్లవెల్లి గ్రామానికి చెందిన వడ్డె భాస్కర్ తదితరులపై నేర నిర్ధారణ చేస్తు నిజామాబాద్ షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలపై అత్యాచారాలను విచారించే ప్రత్యేక న్యాయస్థానం 25 సెప్టెంబర్, 2017 న మొత్తం 37 మంది ముద్దాయిలలో 14 మందికి జీవిత కారాగార శిక్ష విధిస్తు తీర్పు వెలువరించింది.నాటి ధర్పల్లి మండలం నల్లవెల్లి గ్రామ శివారులోని పెద్ద బండ ఫారెస్ట్ భూమిలో ట్రాక్టర్లతో చదును చేసి అక్రమించుకుంటున్నారనే సమాచారంతో 14 సెప్టెంబర్,2013 న అక్కడికి వెళ్లిన గంగయ్యను హత్య చేసి, ఇతర సిబ్బందిపై హత్యాయత్నం చేసి,ఇతర అభియోగాలు ఉండేవి. నేర విచారణ చేసి 14 మందికి జీవితఖైదు విధించిన విషయం విదితమే. ప్రధాన ముద్దాయి వడ్డె భాస్కర్, దోష నిర్ధారణ అయిన మరో 13 మంది రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో అప్పీలు దాఖలు చేశారు.గురువారం తీర్పు వెలువరించిన రాష్ట్ర హైకోర్టు ప్రధాన దోషిగా తేలిన భాస్కర్ కు జీవిత కారాగార శిక్షకు ఖారారు చేసింది. మిగతా 13 మందిని దోష క్తులను చేస్తు నిర్దోషులుగా విడుదల చేస్తూ లును పరిష్కరించింది.


# కాంగ్రెస్ సంబరాలు




* కుల గణన సర్వే విజయవంతమైన సందర్భంగా బాణాసంచా పేల్చి సంబరాలు

**మేడ్చల్,:** బీసీ కుల గణన ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించిన సందర్భంగా మేడ్చల్ లో కాంగ్రెస్ నేతలు సంబరాలు జరుపుకున్నారు. మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి బాణా సంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి లు మాట్లాడుతూ ఏడు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న బలహీన వర్గాలు,మైనారిటీల ఆకాంక్షలకు అనుగుణంగా పకడ్బందీ ప్రణాళికతో సామాజిక, ఆర్థిక, విద్యా,ఉపాధిరాజకీయ,కుల గణన (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే 2024) సర్వేను విజయవంతంగా పూర్తి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుల గణన ఎస్ సి వర్గీకరణ బిల్లులు ఆమోదించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ కే దక్కిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి సి సెల్ అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్,మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగు రాజు కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ,మేడ్చల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ,మేడ్చల్ మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్లు జాకట దేవరాజ్,కొడే మహేష్ కురుమ,డబిల్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ సంజీవ రావు,సోమారం గ్రామ మాజీ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుర్గం వెంకటేష్ ముదిరాజ్,రాజశేఖర్ రెడ్డి నడికొప్పు రంజిత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ హెచ్ ఓగా బాధ్యత స్వీకరించిన కే,శ్రీనివాస్‌ను సత్కరించిన అహ్మద్ గూడ వాసులు



**కీసర,** కీసర మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎస్.కె మౌలా కీసర పోలీస్ స్టేషన్ లో నూతనంగా ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు స్వీకరించిన సిఐ కే శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూల మాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. తదనంతరం ఎస్ఐ లు లక్ష్మణ్, నాగరాజులను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం షేక్ మౌల మౌలా మాట్లాడుతూ మండలంలో కొంతమంది యువత మద్యం మత్తు పదార్థాలు అలవాటు పడుతున్నారని చెడు మార్గం నుంచి మంచి మార్గానికి వచ్చేలా కృషి చేయాలని వారు కోరారు. మండలంలో జరిగే కొన్ని నేరాలను అదుపు చేయాలని సి ఐ శ్రీనివాస్ కు మనవి చేశారు. భద్రత భరోసా కల్పించాలని పోలీసు శాఖ అంటే శ్రీరామరక్ష లాగా ఉండాలని కోరారు.

అనంతరం శ్రీనివాస్ సీఐ మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం 24గం లు అందుబాటులోనే ఉంటాను. ఏదైనా ఆపద వస్తే, అవసరమైతే అర్ధరాత్రి కూడా ఫోన్ చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రవి రాజ్ రాథోడ్, మురళి నాయక్, శ్రీనివాస్, జరుపల హరి నాయక్, మహేందర్ నాయక్, కే అక్షయ్, తదితరులు పాల్గొన్నారు.

# 2లక్షల 50 వేలరూపాయల ఎల్ ఓ సి

* అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల, ఫిబ్రవరి 06,( సాక్ష్యం ) :** జగిత్యాల 17వవార్డు కి చెందిన గుండారపు రాజశేఖర్ గుండె సంబంధిత వ్యాధితో భాదపడుతుండగా స్థానిక యువ నాయకులు ప్రభాత్ సింగ్ ఠాగూర్ రాజశేఖర్ ఆరోగ్య పరిస్థితిని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. దీనితో నిమ్స్ హాస్పిటల్ లో గుండె శస్త్ర చికిత్స నిమిత్తం 2 లక్షల50 వేల రూపాయల ఎల్ ఓ సి ని రాజశేఖర్ కుటుంబ సభ్యులకు హైదరాబాద్ జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ 2లక్షల50వేల రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే కు రాజశేఖర్ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మందకృష్ణను సత్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

* మందకృష్ణ మాదిగను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**సాక్ష్యంన్యూస్ ఫిబ్రవరి06 (దంతాలపల్లిప్రతినిధి)** పద్మశ్రీ అవార్డు గ్రహీత,మాదిగ రిజర్వేషన్ పోరాట వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను గురువారం హైదరాబాద్ లక్డికాపూర్ లో మహబూబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి,అభినందనలు తెలిపారు. ఆయనను కలసిన వారిలో జిల్లా అధ్యక్షుడు శాగంటి రమేష్,దంతాలపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సోమవరపు లింగయ్య మాదిగ,భార్గవ్,మద్దిరాల పరుశరాములు, మహేందర్, కొత్తపల్లి వెంకన్న,చంచల వెంకన్న,నాగేష్ పరుశరాములు, ధర్మారావు తదితరులు ఉన్నారు.

# గ్రూప్ ఇన్సూరెన్స్ డబ్బులు అందజేసిన సొసైటీ చైర్మన్

**బయ్యారం:** బయ్యారం మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులుగా సభ్యత్వం కలిగి ఉన్న వారికీ ఇచ్చే గ్రూప్ ఇన్సూరెన్స్ డబ్బులు ఇటీవల బయ్యారం గ్రామపంచాయతీ చెందిన కుంజ రాజబాబు మరణించడంతో వారికి ఇచ్చే గ్రూప్ ఇన్సూరెన్స్ డబ్బులు 50 వేల రూపాయలను బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి చేతుల మీదుగా కుంజా రాజబాబు భార్య కుంజ బాయమ్మ కి బయ్యారం ప్రాథమిక సహకార సంఘ కార్యాలయ ఆవరణంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్, బయ్యారం సహకార సంఘ సీఈఓ అనూష,సంఘ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.



## కీలక నిర్ణయాలకు ఏపీ ప్రభుత్వం ఆమోదం

అమరావతి,ఫిబ్రవరి6(సాక్ష్యం): ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆసక్తి కర నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. ఈఏపి ప్రాజెక్టులు మినహా ఏపి సీఆర్డీఏ చేపట్టే పనులకు టెండ ర్ల పరిమితి పెంపు కోసం నిభందనల సవరణ కోసం కేబినెట్ లో చర్చించారు. నామినేటెడ్ పదవుల్లో బీసీలకు ఇకపై 34 శాతం రిజర్వేషన్‌కు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో బీసీలకు కీలక పదవులు దక్కే అవకాశం ఉంది. మొత్తం 21 అంశాలు ఏజెండాగా ఏపీ కేబినెట్ సమావేశం కొనసాగుతోంది. ఏపీ మంత్రివర్గ భేటీలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. నామినేటెడ్ పోస్టుల్లో బీసీ ఎస్సి ఎస్టీ, మైనారిటీ లకు 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ 2019 లో చేసిన చట్టాన్ని వెనక్కు తీసుకుంటూ నిర్ణయం తీసుకున్నారు. ఇదే సమయంలో ఆ చట్టంలో లోటుపాట్లు సవరించేలా కొత్తం చట్టం తెచ్చే ప్రతిపాదన పై కేబినెట్ లో చర్చించి ఆమోదం తెలిపారు. టిటిడిలో పోటు లో పని చేసే వర్కర్ లను సూపర్ వైజర్ లుగా అప్గ్రేడ్ చేస్తూ కేబినెట్ లో చర్చించారు. వీరిని సీనియ ర్ అసిస్టెంట్ కేడర్ కు పదోన్నతి కల్పించే ప్రతిపాదనకు ఆమోదం తెలిపినట్లు తెలుస్తోంది. స్టాంపు లు రిజిస్ట్రేషన్ల శాఖ లో డాక్యుమెంట్ ల రిజిస్ట్రేషన్ కు డైనమిక్ క్యూ మేనేజ్మెంట్ సిస్టమ్ ప్రవేశ పెట్టే ప్రతిపాదన పై కేబినెట్ చర్చించింది. తిరుపతి జిల్లా లోని చెన్నై – బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ లో భూములు కోల్పోయిన వారికి పరిహారం గా ఎకరానికి 8 లక్షల చొప్పున ఇచ్చేందుకు కేబినెట్ లో ప్రతిపాదించారు. భారత్ లో తయారైన విదేశీ మద్యం , బీర్, ఎఫ్ ఎల్ స్పిరిట్ ల పై అదనపు రిటైల్ ఎక్సైజ్ టాక్స్ సవరణ కు కేబినెట్ లో ఆమోదం తెలిపినట్లు సమాచారం. విశాఖ గాజువాక రెవెన్యూ గ్రామ పరిధిలో వెయ్యి గజాల వరకు అభ్యంతరం లేని భూముల నిర్మాణానికి క్రమబద్ధీకరణకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. గాజువాకను ప్రత్యేకంగా తీసుకుని ఈ ప్రాంతంలో వెయ్యి గజాల వరకు కూడా సవరణ చేయలని నిర్ణయం తీసుకున్నారు. కొంత కాలంగా చర్చగా ఉన్న పట్టాదారు పుస్తకం విషయంలో కూడా చట్టసవరణకు వచ్చిన ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోద ముద్ర వేసింది. ఏపీ నాలెడ్జ్ సొసైటీ, కెపాసిటీ బిల్డింగ్ 2025కు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎమ్ఎస్ఏఈ పాలసీని గతంలోనే రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. ఎస్సీ, ఎస్టీ మహిళా పారిశ్రామికవేత్తలకు సంబంధించి వారికి మరిన్ని ప్రోత్సహకాలు అందించే విధంగా కేబినెట్‌లో కీలక నిర్ణయం తీసుకు న్నారు. పరిశ్రమలను రాష్ట్రానికి రప్పించడంతో పాటు.. రాష్ట్రంలోని మహిళా పారిశ్రామికవేత్త లను ప్రోత్సహించాలని నిర్ణయించారు. మరోవైపు పోలవరం నిర్వాసితులకు పునరావాసం కల్పించే అంశం పైన కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించారు. సంక్షేమ పథకాల అమలు.. ఎమ్మెల్సీ ఎన్నికల తో పాటుగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణ పైన మంత్రివర్గంలో చర్చించినట్లు తెలుస్తోంది.

## అమరావతి టెండర్లకు ఇసి అనుమతి

అమరావతి,ఫిబ్రవరి6(సాక్ష్యం): ఏపీ రాజధాని అమరావతిలో నిర్మాణ పనులకు సంబంధించి టెండర్లు పిలిచేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతిచ్చింది. కృష్ణ-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో సీఆర్డీఏ పరిధిలో చేపట్టబోయే పనులకు అనుమతి కోసం ఇటీవల సీఆర్డీఏ అధికారులు ఈసీకి లేఖ రాశారు. దీనిపై స్పందించిన ఈసీ.. రాజధానిలో పనులకు అభ్యంతరం లేదని లేఖ ద్వారా స్పష్టం చేసింది. టెండర్లు పిలిచేందుకు అనుమతించింది. అయితే, ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యాక మాత్రమే టెండర్లు ఖరారు చేయాలని లేఖలో పేర్కొంది.

## జైలులో దస్తగిరి బెదిరింపులు

### విచారణకు ఆదేశించిన ప్రభుత్వం

అమరావతి,ఫిబ్రవరి6(సాక్ష్యం) :వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అప్రూవర్‌గా మారిన షేక్ దస్తగిరిని కడప జైలులో బెదిరించటం, ప్రలోభపెట్టిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. విచారణ అధికారిగా రాజమండ్రి సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ రాహుల్‌ను నియమించింది. శుక్రవారం ఉదయం కడప జైలులో దస్తగిరిని విచారణ అధికారి ప్రశ్నించనున్నారు. అనంతరం చైతన్యరెడ్డి, ప్రకాశ్‌రెడ్డిని విచారణకు పిలవనున్నారు. శుక్రవారం, శనివారం కడప జైలులో విచారణ కొనసాగనుంది. దస్తగిరి ఫిర్యాదుతో ఇప్పటికే.. వివేకా హత్య కేసులో నిందితుడైన దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి కుమారుడు డా.దేవిరెడ్డి చైతన్యరెడ్డితో పాటు కడప కేంద్ర కారాగారం సూపరింటెండెంట్ ఐఎన్ఎస్ ప్రకాశ్, జమ్మలమడుగు డీఎస్పీ నాగరాజు, ఎర్రగుంట్ల సీఐ ఈశ్వరయ్యలపై కేసు నమోదైంది. అక్రమ నిర్బంధం, నేరపూరిత బెదిరింపు, ఉద్దేశపూర్వక దాడి, హాని కలిగించటం, తప్పుడు సాక్ష్యాలివ్వాలని బెదిరించటం తదితర అభియోగాలు వారిపై నమోదయ్యాయి. 2023 అక్టోబరు, నవంబరు నెలల్లోనే తనను బెదిరించారని అప్పట్లో దస్తగిరి, ఆయన భార్య పలుమార్లు చెప్పినా వైకాపా అధికారంలో ఉండటంతో కేసు నమోదవలేదు. ఆనాటి ఘటనపై దస్తగిరి రెండు రోజుల కిందట ఫిర్యాదు చేశారు. దీంతో పులివెందుల అర్బన్ పోలీసుస్టేషన్‌లో ఫిబ్రవరి 5న కేసు నమోదైంది.

## జగన్‌వి ఉత్తర కుమార ప్రగల్భాలు

### 30 ఏళ్లు అధికారం అంటూ పగటి కలలు
### మండిపడ్డ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది

కడప,ఫిబ్రవరి6(సాక్ష్యం): మళ్లీ అధికారంలోకి వస్తాం.. జగన్ 2.0 వేరుగా ఉంటుంది.. ఈసారి అధికారంలోకి వస్తే 30 ఏళ్లు మనదే పాలన ఉంటుందంటూ వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఎదురుదాడి చేశారు. వైఎస్ జగన్ ప్రతిపక్ష హోదా కోల్పోయారు. 30 ఏళ్ల నా పాలన, 175 /175 ఎమ్మెల్యే, 25/25 ఎంపీలు అనే వారు అంటూ ఎద్దేశా చేశారు.. ఇక, ఢిల్లీ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకోబోతోంది.. ఇక, ఏపీలో వికసిత భారత్ ద్వారా నీకు రాజకీయం లేకుండా



చేస్తాం అంటూ హెచ్చరించారు.. నా వెంట్రుక కూడా పికలేరు అనుకుంటున్నారు.. అయితే, అభివృద్ధి ద్వారా నీకు భవిష్యత్ లేకుండా చేస్తాం అన్నారు.. నేను బటన్ నొక్కా.. బటన్ నొక్కా అని చెబుతున్న జగన్.. బటన్ నొక్కి ప్రజలకు బటర్ మిల్క్ ఇచ్చాడు అంటూ సెటైర్లు వేశారు. ఇక, వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో గుండెపోటు అన్నారు.. వైఎస్ అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేయడానికి పోలీసులు వెళ్తే అడ్డుకున్నారు.. వైఎస్ జగన్ రెప్పకు దెబ్బతగిలితే అది హత్య, మీ చిన్నాను హత్య చేస్తే కనపడదా..? అంటూ నిలదీశారు ఆదినారాయణరెడ్డి.. జమ్మలమడుగులో మా గ్రామానికి చెందిన వ్యక్తి ఎదో చేస్తే అది నేను చేశాను అట? అసాంఘిక కార్యకలాపాలు చేయించే వ్యక్తిని చెప్పుతో కొడతా.. అంటూ హెచ్చరించారు.. నేనే పోలీసులులను అదేశించా? అసాంఘిక కార్యకలాపాలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరాను అన్నారు.. నా కార్యకర్తలకు ఉద్యోగాలు కోసం పోరాడుతున్నాను.. అంతే తప్ప నేను పరిశ్రమలకు పెట్టే వారికి వ్యతిరేకంగా పని చేయలేదని స్పష్టం చేశారు.. వాల్తేరు డివిజన్ కాదని, విశాఖ కు రైల్వే డివిజన్ ఇచ్చాం.. దవోస్ లో చర్చలు జరిగాయి.. 10 వేల కోట్లతో కడపకు స్టీల్ ఎ÷–లాంట్ రాబోతోంది.. జగన్ ను ఏకాకిని చేస్తాం అని ఆదినారాయణరెడ్డి అన్నారు. జలజీవన్ మిషన్ కు భారీగా నిదులు తెచ్చాం? జగన్ సార్ ది పెద్ద అంగడి, అవినాష్, పెద్దిరెడ్డి, విజయ సాయి రెడ్డి వీళ్లది సూపర్ మార్కెట్, మిగిన వైసీపీ వారిది చిల్లర అంగడి అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## టాక్స్ వసూళ్లలో నిర్లక్ష్యం వద్దు: జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి, సాక్ష్యం, ఫిబ్రవరి 6 : ప్రాపర్టీ టాక్స్ వంద శాతం వసూలు చేయాలనీ జిల్లా



కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి మున్సిపల్ అధికారులు, సిబ్బందితో ఆస్తి పన్ను వసూళ్లు, నీటి చార్జీలు, త్రాగునీటి సరఫరా, శానిటేషన్ పనులు, మొక్కలకు వాటరింగ్, భవన నిర్మాణ పనులకు అనుమతులు, ఇంజనీరింగ్ పనులు, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంటిపన్ను వసూళ్లు, గత ఎరియర్స్, లను వసూళ్లు చేయాలని తెలిపారు. బిల్ కలెక్టర్లు డిమాండు మేరకు పన్నుల వసూళ్లు చేయాలని అన్నారు. రోజువారీ వసూళ్ల వివరాలు బిల్ కలెక్టర్ల వారీగా నివేదికలను ప్రతీ రోజు సాయంత్రం 6 గంటలకు తనకు సమర్పించాలని ఆదేశించారు. మున్సిపల్ కమీషనర్ లు పన్నుల వసూళ్లపై రోజువారీ బిల్ కలెక్టర్ల వారీగా సమీక్షించాలని అన్నారు. అదేవిధంగా నీటి చార్జీలు వసూలు చేయాలనీ తెలిపారు. పారిశుధ్య కార్యక్రమాలకు ప్రతీ రోజూ ఉదయం 5 గంటలకు పారిశుధ్య సిబ్బంది, శానిటరీ ఇన్స్పెక్టర్ క్షేత్ర స్థాయిలో ఉండాలని, అటెండెన్స్ తీసుకోవాలని తెలిపారు. ఇంటింటి చెత్త సేకరణ నిర్వహించాలని తెలిపారు. శానిటరీ వర్కర్లకు గ్లౌసెస్, ఇతర



వస్తువులు సమకూర్చాలని తెలిపారు. రోజు వారీ నివేదికలు ఉదయం 7 గంటలకు నివేదికలు సమర్పించాలని తెలిపారు.
మున్సిపల్ కమీషనర్ లు క్షేత్ర పర్యటనలు నిర్వహించాలని తెలిపారు. మున్సిపల్ ప్రాంతాల్లో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, కొత్త ట్యాంకర్లు కొనుగోలు చేయాలని, పాత వాటికి మరమ్మత్తులు చేయించాలని తెలిపారు. వేసవి కాలంలో మొక్కలకు వాటరింగ్ నిర్వహించాలని అన్నారు. వివిధ దశల్లో ఉన్న ఇంజనీరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వైకుంఠ ధామల నిర్వహణ, ఎనిమల్ బర్త్ సెంటర్ ల నిర్వహణ చేపట్టాలని అన్నారు. మున్సిపల్ ఆధీనంలోని దుకాణాల సముదాయంలోని అద్దెలు వసూళ్లు చేయాలనీ తెలిపారు. భవన నిర్మాణాలకు సంబంధించిన ఆన్ లైన్ అనుమతులు మంజూరు చేయాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ లు, ఇంజనీరింగ్ అధికారులు, శానిటరీ ఇన్స్పెక్టర్ లు, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు.

## మహిళలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా జడ్జి సునీత

నిజామాబాద్ అర్బన్, సాక్ష్యం, ఫిబ్రవరి 6 : ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో తమ సత్తా చాటుతున్నారని, పని ప్రదేశంలో స్త్రీలపై లైంగిక వేధింపులు పెరుగుతుండటం ప్రగతి ప్రతిబం







ధకంగా మారుతోందని జిల్లా న్యాయమూర్తి సునీత పేర్కొన్నారు. వేధింపులు, దాడులు మహిళల్లో అభద్రతను ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీస్తాయన్నారు. శారీరకంగా, మానసికంగా వారిని క్షోభకు గురి చేస్తున్నారని జిల్లా న్యాయమూర్తి పేర్కొన్నారు. గురువారం పోలిస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన మహిళలు పనిచేసే చోట లైంగిక వేధింపులపై అవగాహన సదస్సు నిర్వహించారు. స్త్రీలపై అత్యాచారానికి పాల్పడినా, శారీరక సంబంధం పెట్టుకొమ్మని బలవంతం చేసినా, వారితో అశ్లీల పదజాలం వాడినా, అశ్లీలంగా ఎటువంటి సైగలు చేసినా, అశ్లీల చిత్రాలు తీసినా, చూపించినా, శారీరకంగా గాని మానసికంగా గాని వారిని ఎటువంటి లైంగిక ఇబ్బందులకు గురిచేసినా అవి లైంగిక వేధింపుల క్రిందికి వస్తాయనీ పేర్కొన్నారు. ఏదైనా ప్రభుత్వ కార్యాలయం, ప్రభుత్వరంగ సంస్థ, ప్రైవేటు సంస్థ, ప్రభుత్వ, ప్రైవేటు కర్మాగారం, విద్యాసంస్థ, ప్రభుత్వ, ప్రైవేటు అనుబంధ సంస్థ, సొసైటీ, ట్రస్టు, ఎన్జీవో, సేవలందించే సంస్థ, ఆసుపత్రి లలో మహిళలపై లైంగికంగా వేధిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో లేదా షీ టీమ్,భరోసా కేంద్రాలలో ఫిర్యాదు చేయాలని సూచించారు. మహిళలు పని చేసే చోటు లైంగిక వేధింపులకు గురికాకుండా అందుకు సంబంధించిన పరిశ్రమలు లేదా కార్యాలయంలో కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. పని చేసే చోటు మహిళలకు లైంగిక వేధింపులకు గురి చేసినట్లయితే ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు. మహిళలకు గృహ హింస నుంచి రక్షణ.. గృహ హింస చట్టం ప్రతి మహిళకు గృహ హింస నుంచి రక్షణ కల్పిస్తుందని తెలిపారు.ఈ చట్టం స్త్రీలను వారి భర్త-భార్య సంబంధాలలో హింస నుండి మాత్రమే కాకుండా, వారు గృహ సంబంధంలో ఉన్న వ్యక్తులతో ఒకే ఇంట్లో నివసించే మహిళలను కూడా రక్షిస్తుంది.
స్త్రీలను వివాహం ద్వారా వారి సంబంధాలలో హింస నుండి రక్షిస్తుంది. లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా మహిళలు న్యాయ సలహాలు సూచనలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. సలహాల కోసం 15100 నంబర్ కు ఫోన్ చేసి సలహాలు సూచనలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. అలాగే ప్రస్తుత యువత సోషల్ మీడియాలో వివిధ ఛాయాచిత్రాలు వీడియోలు భద్రంగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఫోటోలు వీడియోల ద్వారా సైబర్ నేరగాళ్లు పన్నాగం వేసి మహిళలను వేధిస్తున్నారని వారి ఖాతా నుంచి డబ్బులు కాజేస్తున్నారని తెలిపారు.ఇలాంటి సైబర్ నేరగాల నుండి వచ్చిన ఫోన్ ఈ చట్టం స్త్రీలు పని చేసే ప్రదేశాలలో వారిపై లైంగిక వేధింపులను అరికట్టడానికి, అదే సమయంలో ఈ చట్టాన్ని దుర్వినియోగ పరుస్తూ తప్పుడు ఫిర్యాదులను చేయవద్దని కోరారు. ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ ఏర్పాటు.. ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలలో పనిచేసే మహిళలు, పది మంది కాని అంతకంటే ఎక్కువ ఉద్యోగులు ఉన్నట్లయితే అక్కడ ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ (%×జజ%) ఏర్పాటు చేయాలి. ఇంటర్నల్ కమిటి సభ్యుల పేర్లు, సెల్ నెంబర్లు, ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలవారి కార్యాలయాల్లో అందరికి కనిపించే విధంగా బోర్డు ఉండాలి. అక్కడ పనిచేసే మహిళ వేధింపులకు గురి అయితే ఆ ఇంటర్నల్ కమిటీకి ఫిర్యాదు చేయవచ్చు.ఈ కమిటీ విచారణ జరిపి వారి సర్వీస్ రూల్స్ ప్రకారం చర్య తీసుకుంటుంది.

ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి పోలీస్ కమిషనర్ సి.హెచ్.సింధు శర్మ, జామాబాదు జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ పి. పద్మావతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కుష్బూ ఉపాధ్యాయ, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ రసూల్ బి, కంప్లైంట్ అథారిటీ చైర్ పర్సన్ నీరజ రెడ్డి, అదనపు డీ.సీ.పీ (అడ్మిన్) జి. బస్వారెడ్డి, అదనపు డీ.సీ.పీ (ఏ ఆర్) కె.రామచంద్ర రావు,నిజామాబాద్ ఏ.సి.పి. రాజ వెంకటరెడ్డి, నిజామాబాద్ స్పెషల్ బ్రాంచ్ ఏ.సి.పి శ్రీనివాసరావు, సి.ఐలు , ఆర్.ఐ,లు ఎస్.ఐలు, ఎఆర్ఎస్.ఐ లు, పోలీస్ మహిళా ఉద్యోగినులు, సి.పి.ఓ ఆఫీస్ మహిళా ఉద్యోగినులు,,ఫారెస్ట్ డిపార్ట్ మెంటు, రెవిన్యూ డిపార్ట్మెంట్, జ్యుడీషియల్ డిపార్ట్మెంట్, వస్త్రా దుకాణాల మహిళా ఉద్యోగినులు, అంగన్వాడి, ఆశా వర్కర్స్ ,జువెలర్స్ షాప్, ఉద్యోగినులందరూ హాజరు కావడం జరిగింది.

## మన్యంకొండ బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

### భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి
### జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

మహబూబ్ నగర్ ప్రతినిధి సాక్ష్యం ఫిబ్రవరి 6: ఈ నెల 7 నుంచి మార్చి 16 వరకు జరుగనున్న మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి



అన్నారు.మన్యంకొండ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గురువారం బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై మన్యం కొండ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు .అనంతరం బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. బ్రహ్మోత్సవాలకు ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ముఖ్యమైన రోజులైన ఫిబ్రవరి 12 న స్వామి వారి గరుడ వాహన సేవ, రథోత్సవం అలాగే ఫిబ్రవరి 26 మహా శివరాత్రి,మార్చి 14 న శ్రీ అమ్మ వారి తిరు కళ్యాణోత్సవం, రాత్రికి గరుడ వాహన సేవ,విమాన రథోత్సవం ముఖ్యమైన రోజుల్లో భక్తులు అధిక సంఖ్యలో రానున్నందున.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ శాఖ తరఫున అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఆర్టీసీ తగినన్ని బస్సులు నడపాలని అన్నారు. బ్రహ్మోత్సవాలు ముఖ్యమైన రోజులు ఫిబ్రవరి 12 రాత్రి,13 న స్వామి వారి గరుడ వాహన సేవ,రథోత్సవం సందర్భంగా కొండ పైకి ఫిట్నెస్ ఉన్న మినీ బస్సులు నిరంతరంగా నడపాలని అర్.టి.సి అధికారులకు సూచించారు., వైద్య ఆరోగ్యశాఖ తరఫున కొండపైన, కొండ దిగువన అలివేలు మంగతాయారు దేవాలయం వద్ద ప్రత్యేక మెడికల్ క్యాంపు, డాక్టర్లు, మందులు ఏర్పాటు చేయాలని, ట్రాన్స్కో ద్వారా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, జనరేటర్ ఏర్పాటు చేయాలని, అగ్నిమాపక శాఖ ద్వారా కొండపైన, దిగువన అవసరమైన అగ్నిమాపక సాధనాలతో సిద్ధంగా ఉండాలని, 5 కిలోమీటర్ల పరిధిలో మద్యపానాన్ని నిషేధించాలని ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఆర్ అండ్ బి ద్వారా అవసరమైన బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, గ్రామీణ నీటి సరఫరా శాఖ భక్తులకు అవసరమైన తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, .శానిటేషన్ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బందిని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పారిశుధ్య సమస్య తలచకుండా చూడాలని డిపిఓ ను ఆదేశించారు .దేవాలయం వద్ద ఏర్పాటు చేసే దుకాణాలలో అమ్మే తిను బండారాలు,ఆహార పదార్థాలు ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీ





నిర్వహించాలని సూచించారు.ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసి అన్ని శాఖల అధికారులు సిబ్బంది ఏర్పాటు చేసి మానిటర్ చేయాలని ఆదేశించారు.కోనేరు వద్ద బట్టలు మార్చుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని దేవాలయ కార్యనిర్వహణ అధికారికి సూచించారు.కోనేరు లో ఎప్పటి కప్పుడు నీటిని శుభ్రం చేయాలని,ప్రతి రోజూ నీటి సరఫరా చేయాలని అన్నారు.కొండ పైన ,క్రింద పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు వేస్తున్నట్లు తెలిపారు. తప్పి పోయిన పిల్లలు ఉంటే ప్రకటించే లా ఏర్పాటు చేయాలని అన్నారు.ప్రస్తుతం ఉన్న 50 టాయిలెట్ లకు గాను పార్కింగ్ ఇతర ప్రదేశాలలో మొబైల్ టాయిలెట్ లు ఏర్పాటు చేయాలని సూచించారు.టాయిలెట్ లు,పార్కింగ్,త్రాగు నీరు ప్రాంతాలు తెలిపేలా సైనేజి బోర్డు లు ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశం అనంతరం కొండ పైన అతిథి గృహాలు,పార్కింగ్,కోనేరు, పరిశీలించి సూచనలు చేశారు.కొండ పైకి వెళ్లే భక్తులకు ఇబ్బంది లేకుండా పార్కింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. బ్రహ్మోత్సవాలను సవ్యంగా నిర్వహించేందుకు శాంతిభద్రత కమిటీ, ఫెస్టివల్ కమిటీ, వాటర్ ,శానిటేషన్ కమిటీ, ఫుడ్ కమిటీ , వంటి కమిటీలను ఏర్పాటు చేశారు.స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు ఎస్పీ రాములు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరాజు జిల్లా అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## గ్రామంలోని పిల్లలు ప్రభుత్వ బడిలోనే చదవాలి

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**
**చీర్లవంచలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ**
**తంగళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ**

తంగళ్లపల్లి, ఫిబ్రవరి 06,( సాక్ష్యం ) : గ్రామంలోని పిల్లలు ప్రభుత్వ బడిలోనే చదివేలా చూడాలని, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. తంగళ్లపల్లి మండలం చీర్లవంచ పరిధి తెనుగువారిపల్లె లోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణ, గ్రామంలోని రోడ్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని పంచాయితీ కార్యదర్శిని ఆదేశించారు. అనంతరం తరగతి గదులు, మధ్యాహ్నం భోజనం సిద్ధం చేస్తుండగా పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు.వాటర్ ప్యూరిఫైర్, ఫ్యాన్లు మరమ్మతులు చేయించి, అందుబాటులోకి



తీసుకురావాలని సూచించారు. కిచెన్ షెడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. పాఠశాలకు మంచి భవనం ఉందని, కానీ విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని పేర్కొన్నారు.గ్రామంలోని పిల్లలందరూ ఇదే పాఠశాలలో చదివేలా చూడాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన, సాంకేతికతతో కూడిన బోధనపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.విద్యార్థులు చదువులో రాణించేలా క్రమశిక్షణతో కూడిన భోధన అందించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కార్తిలాల్ తదితరులు పాల్గొన్నారు.

### 75శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరగాలి

ప్రభుత్వ వైద్యశాలల్లోనే 75 శాతం ప్రసవాలయ్యేలా చూడాలని వైద్యులు, సిబ్బందిని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు తంగళ్ళపల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీ.హెచ్.సీ) కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పీ.హెచ్.సీ ఆవరణలో గడ్డి, నిరుపయోగ మొక్కలు పెరగడంతో వాటిని తొలగించాలని ఎం.పీ.ఓ.ను ఆదేశించారు. పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. సీసీ కెమెరాలకు మరమ్మత్తు చేయించి, వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు.అనంతరం పీ.హెచ్.సీ లోని ఓ.పి. ఇతర రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ల్యాబ్, ఫార్మసీ ఆయా గదులను పరిశీలించి వైద్యులకు పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ దవాఖానల్లో కల్పిస్తున్న సౌకర్యాలపై గర్భిణీలకు అవగాహన కల్పించాలని 75 శాతానికి పైగా ప్రసవాలు ఇక్కడే జరిగేలా చూడాలని ఆదేశించారు. ఏ.ఎన్.ఎం., ఆశా కార్యకర్తలతో నిత్యం సమావేశం ఏర్పాటు చేస్తూ ఏర్పాట్లు చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అఫిజా బేగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎఆర్ ఎస్ఐ ఆత్మహత్య

### కుటుంబ కలహాలే కారణమని అనుమానం

ములుగు,ఫిబ్రవరి6(సాక్ష్యం): గోవిందరావుపేట మండలం ప్రసాలో నివాసం ఉంటున్న ఏఆర్ ఎస్ఐ సుర్ణపాక లక్ష్మీనర్సు (36) ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఎస్ఐ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన జిల్లాలో గురువారం కలకలం సృష్టించింది. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలోని 15వ బెటాలియన్‌కు చెందిన లక్ష్మీనర్సు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బయ్యారం పోలీస్‌స్టేషన్‌లో ఏఆర్ ఎస్ఐగా పని చేస్తున్నారు. కుటుంబంతో ములుగు జిల్లా గోవిందరావుపేట పస్రాలో నివాసం ఉంటున్నారు. ఆయన స్వస్థలం కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు మండలం మాణిక్యారం. ఆయన నివాసంలో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. చుట్టుపక్కలవారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దాంతో పస్రా ఎస్ఐ కమలాకర్ సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం కోసం ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబ కలహాలతోనే ఆయన ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లుగా పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఇదిలా ఉండగా.. మృతుడి భార్య సునీత గోవిందరావుపేట మండలంలోనే ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నది. వీరిద్దరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే, భార్యాభర్తల మధ్య బుధవారం గొడవ జరిగిందని.. దాంతో భార్యను ఇంటి నుంచి ఎస్ఐ గెంటివేశారని.. దాంతో ఆమె హన్మకొండలోని బంధువుల ఇంటికి పిల్లలతో కలిసి వెళ్లినట్లు సమాచారం. ఇందుకు సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## పెళ్లి వేడుకకు వేదికగా రాష్ట్రపతి భవన్

### సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ పూనమ్ గుప్తా వివాహం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి6(సాక్ష్యం): ఎప్పుడూ లేనివిధంగా..తొలిసారిగా రాష్ట్రపతి భవన్ పెళ్లి వేదిక కాబోతోంది. ఈ పెళ్లి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదంతో జరుగబోతోంది. మధ్యప్రదేశ్‌కు చెందిన సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ పూనమ్ గుప్తా వివాహం రాష్ట్రపతి భవన్‌లో జరగనుంది. అందుకు ఈనెల 12న ముహూర్తం కుదిరింది. ద్రౌపది ముర్ము ప్రత్యేకంగా ఈ అవకాశం ఇవ్వడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి. పూనమ్ గుప్తాకు జమ్ముకశ్మీర్‌లో సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్‌గా పనిచేస్తున్న అవ్నీష్ కుమార్‌తో వివాహం ఖరారైంది. ఫిబ్రవరి 12న వీరి వివాహం జరగనుంది. పెళ్లి ఆహ్వానం అందించే సమయంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వారి వివాహం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో వివాహం చేసుకోవాలని సూచించారట. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ వివాహాన్ని రాష్ట్రపతి భవన్‌లోని మదర్ థెరిస్సా క్రౌన్ కాంప్లెక్స్‌లో నిర్వహించుకోవాలని సూచించారు. ఈ అరుదైన అవకాశాన్ని పూనమ్ గుప్తా, అవ్నీష్ కుమార్, వారి కుటుంబ సభ్యులు సంతోషంగా అంగీకరించారు. దీనితో దేశ చరిత్రలో మొదటి సారి రాష్ట్రపతి భవన్‌లో మోగనున్న పెళ్లి భాజా మోగనుంది. పూనమ్ గుప్తా ప్రస్తుతం రాష్ట్రపతి భవన్ భద్రత విభాగంలో పీఎస్ఓ హోదాలో పని చేస్తున్నారు. తన విధుల్లో అత్యంత క్రమశిక్షణ, నిబద్ధతతో పని చేస్తున్న పూనమ్ గుప్తాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పలుమార్లు ప్రశంసించారు. గణతంత్ర దినోత్సవంలో సీఆర్పీఎఫ్ మహిళా దళానికి సారథ్యం వహించిన పూనమ్ గుప్తా రాష్ట్రపతి దృష్టిలో మరింత మంచి స్థానం సంపాదించారు. పూనమ్ గుప్తా విద్య, కెరీర్ ప్రయాణం చూస్తే.. ఆమె చిన్నతనం నుంచే ధైర్యవంతురాలు. నవోదయ విద్యాలయంలో చదివిన పూనమ్ గుప్తా గణితంలో గ్రాడ్యుయేషన్, ఆంగ్ల సాహిత్యంలో మాస్టర్స్ డిగ్రీ చేశారు. గ్వాలియర్‌లోని శివాజీ విశ్వవిద్యాలయంలో బీఈడీ పూర్తి చేశారు. 2018లో యూపీఎస్సీ సీఏపీఎఫ్ పరీక్షల్లో 81వ ర్యాంక్ సాధించి అసిస్టెంట్ కమాండెంట్‌గా చేరారు. మొత్తానికి రాష్ట్రపతి భవన్‌లో పెళ్లి చేసుకునే అరుదైన అవకాశం ఇప్పటి వరకు ఎవరికి కలగలేదు. ఇది పూనమ్ గుప్తా సేవల పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉన్న కృతజ్ఞతను స్పష్టంగా చూపిస్తోంది. ఈ వివాహం రాష్ట్రపతి భవన్‌కు మరింత ప్రత్యేకతను తీసుకరానుంది.

## తెలంగాణలో విజయవంతంగా బీసీ కులగణన

### కాంగ్రెస్ అగ్రనేతలకు మంత్రి సురేఖ లేఖ

హైదరాబాద్,ఫిబ్రవరి6(సాక్ష్యం): ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగణనను విజయవంతంగా చేపట్టిందని తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. తెలంగాణలో బీసీల హక్కులను పరిరక్షించేందుకు, వారికి మరింత న్యాయం జరిగేలా ఈ సర్వే ఎంతో ఉపయోగపడుతుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి మంత్రి కొండా సురేఖ గురువారం లేఖ రాశారు. ఇందులో బీసీ కులగణనను కార్యరూపంలోకి తెచ్చేందుకు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కీలకంగా పనిచేశారని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కట్టుబడి ఉందని, కామారెడ్డి డిక్లరేషన్‌లో పొందుపరిచిన ప్రకటనల ప్రకారం ఈ బీసీ సర్వేను విజయవంతంగా అమలు చేయడం ఇందుకు నిదర్శనమని తెలిపారు. కాంగ్రెస్ జాతీయ నాయకత్వం ఈ మొత్తం ప్రక్రియలో ప్రభుత్వానికి పూర్తి మద్దతుగా నిలిచిందని, పార్టీ అధినేతలు అందించిన సహాయ సహకారాలతోనే ఈ భారీ సర్వే చేపట్టగలిగామని కొండా సురేఖ అభిప్రాయపడ్డారు. బీసీ ప్రజలకు ఈ సర్వే ద్వారా మరింత న్యాయం చేయడానికి అవకాశం లభిస్తుందని, వారి సంక్షేమానికి ఇది ఓ కీలక ముందడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఈ చర్యకు దేశవ్యాప్తంగా గుర్తింపు లభించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ జాతీయ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కొండా సురేఖ, ఈ సర్వే విజయవంతం చేయడంలో సహకరించిన ఏఐసీసీ అగ్రనేతలకు వేర్వేరుగా లేఖలు రాశారు. రాష్ట్రంలో బీసీ సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న ఈ చర్యలు బలమైన ప్రజాస్వామ్య విలువలకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.

## మార్చి 10న ఎడ్‌సెట్

### మార్చి 12న పీఈ సెట్
### తెలంగాణలో పీఈ సెట్, ఎడ్‌సెట్ షెడ్యూల్
### వివరాలు వెల్లడించిన ఉన్నత విద్యామండలి

హైదరాబాద్,ఫిబ్రవరి6(సాక్ష్యం): తెలంగాణలో పీఈ సెట్, ఎడ్ సెట్ షెడ్యూల్‌ను



ఉన్నత విద్యా మండలి ప్రకటించింది. మార్చి 12న పీఈ సెట్ నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. మార్చి 15 నుంచి మే 24 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అపరాధ రుసుంతో మే 30 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకొనేందుకు అవకాశం కల్పించినట్లు ఉన్నత విద్యా మండలి తెలిపింది. జూన్ 11 నుంచి 14 వరకు తెలంగాణ పీఈ సెట్ పరీక్షలు జరగనున్నాయి. తెలంగాణ ఎడ్‌సెట్ నోటిఫికేషన్‌ను కాకతీయ వర్సిటీ విడుదల చేసింది. మార్చి 10న ఎడ్‌సెట్ నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. మార్చి 12 నుంచి మే 13 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వర్సిటీ ప్రకటనలో పేర్కొంది. జూన్ 1న ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్షలు జరగనున్నాయి.

# రెడ్లపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అనుచిత వ్యాఖ్యలు

### షోకాజ్ నోటీసు జారీ చేసిన టీపీసీసీ

హైదరాబాద్,ఫిబ్రవరి6(సాక్ష్యం): రెడ్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు టీపీసీసీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఇటీవల వరంగల్ లో జరిగిన బిసి సభలో మల్లన్న మాట్లాడుతూ.. రెడ్లపై తీవ్ర పదజాలంతో దూషించారు. దీంతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితోపాటు పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, రెడ్డి సంఘాల నేతలు మల్లన్న ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని.. కాంగ్రెస్ పార్టీ, అతడిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేపై కూడా మల్లన్న ఘాటుగానే విమర్శలు చేశారు. ఈ క్రమంలో పీసీసీ క్రమశిక్షణ కమిటీ తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసులు ఇచ్చింది. వరంగల్ సభలో చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని క్రమశిక్షణ కమిటీ కోరింది. కులగణన నివేదికపై



చేసిన వ్యాఖ్యలపై కూడా వివరణ కోరుతూ నోటీసులు జారీ చేసింది. తీన్మార్ మల్లన్న ఇటీవల తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా తన అభిప్రాయాలను పలు సందర్భాల్లో వెల్లడించారు. ప్రభుత్వ కులగణన సర్వేపై పెద్ద ఎత్తున విమర్శలు చేశారు. దీంతో పాటు కాంగ్రెస్ బీసీ ఎమ్మెల్యేలపై కూడా పలు రకాల వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ తాజాగా ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. అలాంటి వ్యాఖ్యలు పార్టీలో విభేదాలు తేవడంతోపాటు ఆందోళనలు కలిగిస్తాయని భావించి నిర్ణయం తీసుకుంది. అంతేకాదు మల్లన్నకు అధికారికంగా నోటీసులు జారీ చేయకముందే కాంగ్రెస్ పార్టీ నోటీసుల గురించి ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ఏమైనా మీ సొంతమా, కాంగ్రెస్ పార్టీ బీసీలదంటూ వ్యాఖ్యానించారు. పార్టీ పేరుతో తనను బెదిరించాలని చూస్తే కుదరదని హెచ్చరించారు. ఈ క్రమంలో బీసీలకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని, ఈ అంశంపై ప్రశ్నించని ఎమ్మెల్యేల పని ప్రజలే చూసుకుంటారని మల్లన్న వ్యాఖ్యానించారు. షోకాజ్ నోటీసుల్లో ఆయన పార్టీ నియమాలు పాటించాల్సిన అవసరం ఉందని గుర్తు చేసింది. తన చర్యలు పార్టీకి నష్టం కలిగించకూడదని వివరణ ఇవ్వాలని కోరింది. మల్లన్నకు ఇచ్చిన ఈ నోటీసులు, పార్టీ విధానాల అనుసరణ, వ్యక్తిగత అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్నారు. ప్రభుత్వ కీలక విషయాలను పబ్లిక్‌గా మాట్లాడడం వంటి చర్యలను తప్పుగా ప్రస్తావించింది. ఈ క్రమంలో పార్టీ తక్షణం చర్య తీసుకొని, కార్యాచరణలపై సమీక్షను ప్రారంభించింది. మల్లన్న అయితే, తన అభిప్రాయాలను వ్యక్తం చేయడంలో తప్పు లేదని అంటున్నారు.

# విలాస జీవితంకోసం నకిలీ దందా

### నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తూ పట్టుబడ్డ యువకులు

హైదరాబాద్,ఫిబ్రవరి6(సాక్ష్యం): విలాసవంతమైన జీవితాలకు అలవాటుపడ్డ పలువురు యువకులు నకిలీ విద్యార్హత పత్రాలను సృష్టిస్తూ అమాయకులను మోసాగిస్తున్నారని సౌత్ ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ స్వామి తెలిపారు. శాలిబండ ప్రాంత వాసి అబ్దుల్ ఖదిర్ (47) చిన్నచిన్న ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడని గురువారం మీడియాతో చెప్పారు. ప్రైవేట్ కంపెనీల్లో సంపాదిస్తున్న నెలవారీ వేతనంతో విలాసవంతమైన జీవితం గడపలేకున్నాడన్నారు. నగరంలో ఉద్యోగ రీత్యా, విదేశాలకు వెళ్లాలనుకునే నిరుద్యోగులకు నకిలీ విద్యార్హత పత్రాలను అంటగట్టి సులువుగా డబ్బులు సంపాదించాలని పథకం వేశాడు. ఇందుకోసం అతని స్నేహితుడైన మహమ్మద్ షకీల్ (37)కు తన ప్లాన్ వివరించి డబ్బులు సంపాదించడానికి సులువైన మార్గమని సూచించాడు. కాన్పూర్ నివాసి సంజయ్ శర్మ అలియాస్ సాహిల్ శర్మతో నిందితులు సంప్రదింపులు జరిపారు. హైదరాబాద్ నగరంలో నిందితులు అమాయకులను గుర్తిస్తూ వారికి దేశంలోని విశ్వవిద్యాలయాల ధ్రువీకరణ పత్రాలు అందిస్తామని చెప్పి, భాదితుల అవసరాల మేరకు నగదును డిమాండ్ చేసే వారు. బాధితుల నుండి నగదు తీసుకున్న నిందితులు సాహిల్ శర్మకు వివరాలు అందించేవారు. సాహిల్ శర్మ బాధితుల వివరాలతో నకిలీ విద్యార్హత పత్రాలను తయారు చేసి వాటిని అబ్దుల్ ఖదిర్‌కు కొరియర్‌లో పంపేవాడు. వాటిని నిందితులు అమాయకులకు అంటగట్టేవారు. నిందితుల గురించి.. నకిలీ విద్యార్హత పత్రాల తయారీ గురించి విశ్వసనీయ సమాచారం అందుకున్న సౌత్ ఈస్ట్ టాస్క్ ఫోర్స్ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ఎనిమిది నకిలీ సర్టిఫికెట్లు, నేషనల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ / సీనియర్ సెకండరీ ఎడ్యుకేషన్ కు చెందిన (10) నకిలీ




పోలీసులు డబీర్ పుర పోలీసులతో కలసి బుధవారం చంచల్‌గూడ న్యూ రోడ్‌లోని డైమండ్ హోటల్‌లో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితులపై హైదరాబాద్‌లోని కంచన్ బాగ్, చంద్రయణ గుట్ట, హుస్సేని ఆలం పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయని తెలిపారు. నిందితుల వద్ద నుండి కాకతీయ విశ్వవిద్యాలయనికి చెందిన నకిలీ సర్టిఫికెట్లు, సర్టిఫికెట్లు,న్యూఢిల్లీ, అన్నామలై విశ్వవిద్యాలయం నకిలీ సర్టిఫికెట్లతోపాటు ఓ ద్విచక్ర వాహనం, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని అదనపు డీసీపీ స్వామి తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిస్తున్నామని వెల్లడించారు. ఈ సమావేశంలో మలక్ పేట్ ఏసీపీ శ్యాంసుందర్‌తోపాటు ఇన్స్పెక్టర్ నాను నాయక్, ఎస్ఐ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కులగణనను రీసర్వే చేయాలి

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని డిమాండ్

హైదరాబాద్,ఫిబ్రవరి6(సాక్ష్యం): ప్రభుత్వం కులగణనను రీ సర్వే చేయాలని, రెండోసారి సర్వే చేస్తే ప్రజల్లో ఎలాంటి అయోమయం ఉండదని బిఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. సికింద్రాబాద్ పద్మారావునగర్‌లో గురువారం పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంతో తలసాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన సర్వే తప్పులతడకగా ఉందన్నారు. సర్వే లెక్కలలో ఎలాంటి స్పష్టత లేదన్నారు.ప్రజలలో అనేక అనుమానాలు ఉన్నాయని తెలిపారు.'2014లో కేసీఆర్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే కంటే 2024 లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన సర్వే లో 62 లక్షల మంది జనాభా తగ్గింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి ఎన్నికల లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. ఎస్సీ వర్గీకరణ విషయంలో ఉన్న అయోమయాన్ని తొలగించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. అని తలసాని అన్నారు.

## డంప్‌యార్డుతో ప్రజల ఆరోగ్యానికి చేటు

### అటవీ ప్రాంతాన్ని కాలుష్యం చేస్తే ఊరుకోం
### బిఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి హెచ్చరిక

సంగారెడ్డి,ఫిబ్రవరి6(సాక్ష్యం): రాష్ట్ర ప్రభుత్వం ప్యారానగర్‌లో 150 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న డంప్ యార్డుని వ్యతిరేకిస్తున్నామని, డంప్ యార్డ్‌తో అక్కడ అడవి మొత్తం కాలుష్యం అవుతుందని ఎమ్మెల్యే సునీత లక్ష్మా రెడ్డి అన్నారు. డంప్ యార్డ్‌కు వ్యతిరేకంగా కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. నల్లవల్లి, ప్యారానగర్ ప్రాంతంలో మంచి పంటలు పండే భూములు ఉన్నాయి. పోలీసుల పహారాలో డంప్ యార్డ్ నిర్మాణం చేస్తున్నారని మండిపడ్డారు. మరో లగచర్ల మాదిరిగా ఇక్కడ పోలీసుల ఒత్తిళ్లు ఉన్నాయి. పచ్చటి అటవీ ప్రాంతాన్ని నాశనం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకుందని మండిపడ్డారు. నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ మాదిరిగా నల్లవల్లి ప్రాంత వాసులకు అనారోగ్య సమస్యలు వస్తాయి. కోర్టు నుంచి ఆదేశాలు ఉన్నా.. అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. రాత్రికి రాత్రి పనులు చేస్తున్నారు. కోర్టు ఆర్డర్ ఉన్నా లెక్కచేయటం లేదన్నారు. అటవీ ప్రాంతంలో రాత్రి సమయాల్లో వందల సంఖ్యలో చెత్త లారీలు వస్తాయి. దానివల్ల ప్రమాదాలు జరుగుతాయి. 150 ఎకరాల్లో డంప్‌కి బదులుగా ఏదైనా పరిశ్రమ పెడితే మేము అభినందిస్తా మన్నారు. నిరసన కార్యక్రమంలో అరెస్ట్ చేసిన రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులను అరెస్ట్ చేయడమే ప్రజా ప్రభుత్వమా? అని నిలదీశారు. డంప్ యార్డుని వెంటనే ఆపాలి. రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలన్నారు. రైతులకు మద్దతు ఇవ్వడానికి వెళ్తే నన్ను కూడా అరెస్ట్ చేశారు. పోలీస్ నిర్బంధాల మధ్య యార్డ్ నిర్మాణం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటవీ అధికారులు యార్డ్ నిర్మాణానికి ఏ విధంగా అనుమతులు ఇచ్చారని ప్రశ్నించారు? రైతులకు రోడ్స్ వేస్తాం అంటే అనుమతులు ఇవ్వలేదు. డంప్ యార్డుకు ఏ విధంగా అనుమతులు ఇస్తారు. వెంటనే అనుమతులు రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# 12 నుంచి మినీ మేడారం జాతర

### 4 రోజులపాటు జాతర సంబురాలు
### పటిష్ట ఏర్పాటు చేసిన అధికారులు

హైదరాబాద్,ఫిబ్రవరి6(సాక్ష్యం): ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క, సారలమ్మ మినీ జాతరకు సమయం ఆసన్నమైంది. మహాజాతర మేడారం జాతరకు అంకురార్పణ జరిగింది. అంటే జాతర ప్రారంభానికి సరిగ్గా వారం రోజుల ముందు గుడి మెలిగె, మండ మెలిగె పండుగను నిర్వహిస్తుంటారు. ఈ నెల 12న జాతర



ముగిసిన ఏడాదికి అదే మాదిరిగా మినీ మేడారం జాతర జరుగుతున్న సంగతి తెలిసిందే. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం ఈ నెల 12 నుంచి మినీ మేడారం జాతర ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు 4 రోజుల పాటు మినీ మేడార జాతర జరగనుంది. బుధవారం మినీ ప్రారంభం కానుండటంతో పూజారులు బుధవారం గుడి మెలిగె పండుగకు శ్రీకారం చుట్టారు. బుధవారం మేడారంలో గల సమక్క ఆలయంలో సిద్ధబోయిన వంశస్థులు, కన్నెపల్లలోని సారలమ్మ ఆలయంలో కాక వంశీయులు గుడి మెలిగె పండుగను నిర్వహించారు. ఈ గుడి మెలిగె పండుగలో భాగంగా పూజారులు గుడిని శుద్ధి చేయడంతో పాటు వారి కుటుంబ సభ్యులతో కలిసి డోలు వాయిద్యాలతో అటవీప్రాంతంలోకి వెళ్లి గుట్టగడ్డిని తీసుకువచ్చారు. గడ్డికి పసుపు, కుంకుమలతో పూజలు చేసిన అనంతరం పూజామందిరాన్ని అలంకరించారు. ఈ మండమెలిగె, గుడి మెలిగె పండుగతో మినీ మేడారం జాతర ప్రారంభమైనట్లేనని పూజారులు వెల్లడించారు. ఇప్పటి నుంచి మినీ జాతర ముగిసే వరకు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. పూజలతో పాటు రాత్రివేళల్లో డోలీలతో కొలుపులు నిర్వహిస్తారు. అదే విధంగా కొండాయిలో గోవిందరాజులు, నాగులమ్మ జాతరను పురస్కరించుకుని మండమెలిగె పండుగను నిర్వహించారు. అలాగే పునుగొండ్లలోని పగిడిద్దరాజు ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేడారంలోని మినీ మేడారం జాతరకు రూ.32 కోట్లతో ఏర్పాట్లు చేస్తోంది. నాలుగు రోజులపాటు జరిగే ఈ జాతరకు దాదాపు 20 లక్షల మందికి పైగా భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మేరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులను కూడా మోహరించనున్నారు.

## మస్తాన్ సాయిని కస్టడీకి ఇవ్వాలని కోరిన నార్సింగి పోలీసులు

హైదరాబాద్,ఫిబ్రవరి6(సాక్ష్యం): మస్తాన్ సాయి కేసులో పోలీసులు దర్యాప్తులో వేగం పెంచారు. దీనిలో భాగంగా మస్తాన్ సాయిని కస్టడీకి ఇవ్వాలని నార్సింగ్ పోలీసులు కోరారు. ఇందులో లోతైన దర్యాప్తు చేయాలని భావిస్తున్న పోలీసులు.. వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోర్టును ఆశ్రయించారు. ఇప్పటికే మస్తాన్ సాయి హార్డ్ డిస్క్‌లో వందలాది వీడియోస్‌ను గుర్తించిన పోలీసులు.. మొబైల్‌ను సీజ్ చేశారు. మస్తాన్ సాయి స్నేహితుడు కాజాను అరెస్ట్ చేసి 41 నోటీసులు జారీ చేశారు. డ్రగ్స్ టెస్ట్‌లోనూ మస్తాన్ సాయికి పాజిటివ్ రిపోర్ట్ వచ్చింది. మస్తాన్ సాయి మొబైల్‌లో వేలాదిమంది అమ్మాయిల కాంటాక్ట్ లిస్ట్ ఉన్నట్లు తెలుస్తోంది. డ్రగ్స్ ఎక్కడి నుంచి కొనుగోలు చేస్తున్నారని ఆరా పోలీసులు ఆరా తీయనున్నారు. నగ్న వీడియోలు, డ్రగ్స్ వ్యవహారంపై నార్సింగి పోలీసులు విచారణ చేస్తున్నారు.

# గాజాను పూర్తిగా స్వాధీనం చేసుకుంటామనలేదు

### కేవలం నిర్మాణ పనులకు మాత్రమే చేస్తామన్నాం
### విమర్శల నేపథ్యంలో శ్వేతసౌదం వివరణ

వాషింగ్టన్,ఫిబ్రవరి6(సాక్ష్యం): గాజాను స్వాధీనం చేసుకొని అభివృద్ధి చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం సర్వత్రా సంచలనం సృష్టించింది. దీనికితోడు అక్కడి పాలస్తీనా వాసులను శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలించేస్తామని బాంబు పేల్చారు. దీనిని పలు వర్గాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో అమెరికా నాలుక కరుచుకుంది. దీనిపై వివరణ ఇచ్చుకుంది. ముఖ్యంగా మిత్ర దేశాలైన సౌదీ, జోర్డాన్‌లు కూడా దీనిని వ్యతిరేకించాయి. దీంతో అమెరికా ప్రభుత్వం నష్టనివారణ చర్యలు చేపట్టింది. తాజాగా శ్వేతసౌధం ప్రతినిధి కారోలైన్ లెవెట్టి దీనిపై స్పందిస్తూ ట్రంప్ వ్యాఖ్యల అర్థాన్ని వివరించారు. తాత్కాలికంగా మాత్రమే వారిని ఇతర ప్రాంతాలకు మారుస్తామని చెప్పారు. 'ట్రంప్ దీనిని చాలా స్పష్టంగా చెప్పారు. పాలస్తీనా శరణార్థులకు ఈ ప్రాంతంలో మా మిత్రదేశాలైన ఈజిప్ట్, జోర్డాన్‌లు ఆశ్రయం ఇస్తాయని ఆశిస్తున్నాను. అప్పుడే వారి ఇళ్లను మేము పునర్‌నిర్మించగలం. ఈ విషయంలో ఇప్పటికే అధ్యక్షుడు ఓ స్పష్టతనిచ్చారు. వారిని తాత్కాలికంగా మాత్రమే గాజా నుంచి బయటకు తరలిస్తారు. ఆ ప్రదేశం మొత్తం శిథిల భవనాలతో నిండిపోయింది. ప్రస్తుతం ఆ ప్రదేశం మనుషులకు నివాసయోగ్యం కాదు. ఇలాంటి పరిస్థితుల్లో వారిని అక్కడే ఉండాలనడం దారుణం. అదే సమయంలో అమెరికా దళాలు అక్కడికి వెళ్ల కూడదన్న దానికి ట్రంప్ కట్టుబడి లేరు. గాజా పునర్నిర్మాణంలో అమెరికా భాగం కావాలని బలంగా కోరుకుంటున్నారు. ఈ ప్రాంతంలో



స్థిరత్వాన్ని కొనసాగించాలనుకొంటున్నారు. అలాగని అమెరికా ప్రజల సొమ్మును ఇక్కడ పెట్టుబడిగా పెడతారని అర్థం కాదు. ట్రంప్ ఈ ప్రపంచంలోనే అత్యుత్తమ డీల్ మేకర్. ఈ ప్రాంతంలోని మా భాగస్వాములతో ఆయన ఓ ఒప్పందం చేసుకొంటారు' అని ఆమె వెల్లడించారు. బందీలు మొత్తాన్ని విడిపించడానికి అమెరికా కట్టుబడి ఉందని ఆమె పునరుద్ఘాటించారు. గాజా నియంత్రణను మరోసారి హమాస్ చేతికి వెళ్లనీయమని తేల్చిచెప్పారు. గాజాలో పరిస్థితిపై చర్చించడానికి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మంగళవారం ట్రంప్‌తో భేటీ అయ్యారు. అనంతరం ఇద్దరూ శ్వేతసౌధంలో సంయుక్తంగా విలేకరులతో మాట్లాడారు. గాజాలో ఉన్న దాదాపు 20 లక్షల మంది పాలస్తీనావాసులంతా పశ్చిమాసియాలోని వేరే ఏదైనా ప్రాంతానికి వెళ్లి శాశ్వతంగా స్థిరపడితే గాజా ప్రాంతానికి అమెరికా బాధ్యత తీసుకుని, దాన్ని పునర్నిర్మించాలని భావిస్తున్నట్లు చెప్పారు.

సాక్ష్యం

హైదరాబాద్
శుక్రవారం, 07 ఫిబ్రవరి 2025



# బాధితులకు అండగా ' భరోసా

## కిషోర్ కుమార్, డీఎస్పీ డిసిఆర్బి

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 6 (సాక్ష్యం)

తెలంగాణ ప్రభుత్వం మహిళా భద్రత లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మహిళలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది మహిళలు యువతులు మరియు వృద్ధులు ఎదుర్కొంటున్న లైంగిక వేధింపులు అత్యాచారాలు వంటి సమస్యలకు సహాయాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకొని ఈ భరోసా కేంద్రాలు బాధితులకు వన్ స్టాప్ సొల్యూషన్ గా పనిచేస్తున్నాయి. మహిళలు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలపై వారికి కౌన్సిలింగ్ నిర్వహించి



వారిలో ధైర్యాన్ని పెంపొందించేందుకు భరోసా కల్పించే దిశగా ములుగు జిల్లా కేంద్రంలోనూ భరోసా కేంద్రం 06-02-2024న ఏర్పాటు చేయబడింది. ఈ కేంద్రం శ్రీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ములుగు జిల్లా పర్యవేక్షణలో డిఎస్పి డిసిఆర్బి ములుగు ఆధ్వర్యంలో విజయవంతంగా సేవలు అందిస్తోంది సంబంధిత కేసుల పరిష్కారంతో పాటు సమర్థవంతమైన సేవలను అందించడంలో ఈ భరోసా కేంద్రం కీలక పాత్ర పోషిస్తుంది మానసిక చికిత్స కౌన్సిలింగ్ మెడికల్ లీగల్ మరియు ప్రాసిక్యూషన్ సేవలను బాధితులకు అందిస్తుంది. ఈ కేంద్రం ఏర్పడిన గత సంవత్సర కాలం నుండి రేప్ కేసుల బాధితులకు పోక్సో కేసులలో సంబంధిత బాధితులకు ఆర్థిక సహాయం అందించింది. కొన్ని సంఘటనల్లో ఆర్థిక పరిస్థితులు సరిగ్గా లేని మహిళ బాధితులకు భరోసా అసిస్టెంట్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. భరోసా సెంటర్ ములుగు వార్షికోత్సవం సందర్భంగా నోడల్ ఆఫీసర్ ఈ కిషోర్ కుమార్ డి.ఎస్.పి డిసిఆర్బి ములుగు మాట్లాడుతూ ములుగు జిల్లాలో భరోసా సెంటర్ ఇన్చార్జ్ ఆఫీసర్ ఎం స్రవంతి ఎస్ఐ మరియు సెంటర్ కోఆర్డినేటర్ జే అనుష గారు మరియు వారి సిబ్బంది వివిధ అవగాహన సదస్సులు నిర్వహిస్తూ యువతులకు మహిళలకు అవగాహన కల్పిస్తున్నారని పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

# బర్డ్ ఫ్లూపై అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి, సాక్ష్యం, ఫిబ్రవరి 6 :

మహారాష్ట్ర లాతూర్ జిల్లాలో బర్డ్ ఫ్లూ ప్రభలినందున జిల్లాలోని కోళ్ళ పెంపకం దారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కోళ్ళ రైతులకు, పశుసంవర్ధక శాఖ సిబ్బందికి కోళ్లలో వచ్చే వివిధ వ్యాధులు




ముఖ్యంగా ఏవియన్ ఇన్ఫ్లుంజ్ గూర్చి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా పౌల్ట్రీ రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, మహారాష్ట్ర సరహద్దున మన కామారెడ్డి జిల్లా ఉన్నందున జిల్లాలోని కోళ్ళ పెంపకం దారులకు అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా.లోని అన్ని మండలాల్లో ఇలాంటి అవగాహన సదస్సులను నిర్వహించాలని తెలియజేసారు. వ్యాధి సోకక ముందు నివారణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. చనిపోయిన కోళ్లను దూరంగా పారవేయాలని (ప్రాపర్ డిస్పోజల్) తెలిపారు. వ్యాక్సినేషన్, ఇమ్యూనిసేషన్ బూస్టర్ వాడాలని తెలిపారు. మహారాష్ట్ర నుండి కోళ్ళ రవాణా జిల్లాలోకి రాకుండా సరిహద్దున చెక్ పోస్టుల్లో తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే మండల పశు వైద్యాధికారిని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖాధికారి కే. సంజయ్ కుమార్, సహాయ సంచాలకులు శ్రీనివాస్, భాస్కరన్, డాక్టర్ ఆర్.దేవేందర్, పశు వైద్యులు, పారా సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఆర్జే శేఖర్‌బాషాపై మరో కేసు నమోదు

హైదరాబాద్,ఫిబ్రవరి6 ):

లావణ్య ఇచ్చిన ఫిర్యాదుతో మస్తాన్ సాయి అరెస్ట్ అయి జ్యూడిషియల్ రిమాండ్‌కు వెళ్లారు. అలాగే బిగ్ బాస్ ఫేమ్,ఆర్జే శేఖర్ భాషాపై కూడా లావణ్య ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా.. శేఖర్ బాషాపై నార్సింగి పోలీస్‌స్టేషన్‌లో మరో కేసు నమోదు అయ్యింది.

శేఖర్ బాషాపై కొరియోగ్రాఫర్ షష్టి వర్మ ఫిర్యాదు చేశారు. కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై షష్టి వర్మ గతంలో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. జానీ మాస్టర్ కేసులో విచారణ జరుగుతుండగా తన వ్యక్తిగత కాల్ రికార్డు లీక్ చేశాడని షష్టి వర్మ ఫిర్యాదులో పేర్కొంది. తన పరువుకు భంగం వాటిల్లేలా, కొన్ని యూట్యూబ్ ఛానెల్స్‌లో మాట్లాడుతున్నాడని మహిళా కొరియోగ్రాఫర్ క్లంపైట్ చేశారు. ఉద్దేశపూర్వకంగా, దురుద్దేశంతో ప్రైవేటు కాల్ రికార్డ్‌లు లీక్ చేశాడని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. శేఖర్ బాషా వ్యక్తిగత మొబైల్‌తో పాటు, అతనితో ఉన్న ఇతర ఎలక్ట్రానిక్ డివైజెస్‌లు సీజ్ చేయాలని బాధితురాలు కోరింది. దీంతో శేఖర్ బాషాపై బీఎన్ఎస్ యాక్ట్ సెక్షన్ 79 ,67, ఐటీ యాక్ట్ 72 కింద పోలీసులు కేసు నమోదు చేశారు. మరోవైపు శేఖర్ బాషాపై లావణ్య ఫిర్యాదు చేయడంతో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు పోలీసులు. లావణ్యను ఉద్దేశపూర్వకంగానే డ్రగ్స్ కేసులో ఇరికించాలని ఇటు మస్తాన్ సాయి, శేఖర్ బాషా ప్రయత్నం చేశారంటూ ఓ ఆడియో పోలీసులకు ఇవ్వడంతో శేఖర్ బాషాపై కేసు నమోదు అయ్యింది. ఓవైపు డ్రగ్స్ కేసు, నగ్న వీడియోల విచారణ కొనసాగుతున్న సమయంలో ఆ కేసులో శేఖర్ బాషాను నిందితుడిగా చేర్చారు. మరోవైపు షష్టి వర్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆర్జే పేరు ఎఫ్ఐఆర్‌లో చేర్చారు.

# మాల వాడల నుంచి కాంగ్రెస్ ను తరమండి

## ఆంసా రాష్ట్ర అధ్యక్షుడు అంగరి ప్రదీప్
## కేంద్ర మంత్రి, సిఎం దిష్టి బొమ్మలు దగ్ధం...

నిజామాబాద్, సాక్ష్యం, ఫిబ్రవరి 6 :

ఎస్సీ వర్గీకరణ మంత్రి మండలి ఆమోదం తెలపడంనీ, అసెంబ్లీలో శమిమ్ అక్తర్ కమిటీ నివేదికను ప్రవేశ



పెట్టడాన్ని నిరసిస్తూ నిజామాబాద్ జిల్లాలోని మాల సంఘాల జే ఏ సి ఆధ్వర్యంలో గురువారం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మలు దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అల్ మాల స్టూడెంట్ అసోసియేషన్ ( ఆంసా) రాష్ట్ర అధ్యక్షుడు అంగరి ప్రదీప్ మాట్లాడుతూ గతంలో ఆరు శాతం మాలలకు రిజర్వేషన్ ఉంటే ఇప్పుడు దానిని 5 శాతానికి తగ్గించడం పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. అలాగే మోడీ కనుసన్నల్లో పని చేస్తున్న కాంగ్రెస్ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఉప వర్గీకరణను చేస్తున్నారని అన్నారు. మాలల భవిష్యత్తును అందకర్రంలోకి నెడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ రాబోయే ఎమ్మెల్సీ ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు వ్యతిరేకంగా పని చేసి కాంగ్రెస్ ఓటమి కోసం మాలలు పని చేయాలని కోరారు. మాల జాతి ద్వారా రాజకీయ చేస్తున్న ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీ లో నోరు విప్పక పోవడ్డాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. మాల ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు వర్గీకరణకు వ్యతిరేకంగా తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఎల్లము మాట్లాడుతూ మాలలు వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీకి స్వచ్ఛందంగా రాజీనామా చేసి బయటకు వచ్చి నిరసన తెలపాలని కోరారు. అనంతరం తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మాల (టీమ్) నాయకులు అలుక కిషన్ దేవదాస్ లు



మాట్లాడారు. అంతకు ముందే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మలు దగ్ధం చేసి నిరసన తెలిపారు. అరగంట పాటు రాస్తారోకో చేసారు. అలుక కిషన్, దేవదాస్, ఉదయ్, నాగరాజు, స్వామిదాస్, ఎల్లం, రాజు తదితరులు పాల్గొన్నారు..

# మినీ మేడారం జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశాం.
## అన్ని శాఖల అధికారులు సమన్వయంతో మినీ జాతరను విజయవంతం చేయాలి.
## జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 6 (సాక్ష్యం)

ఈ నెల 12 నుండి 15 వరకు మేడారం గ్రామంలో జరగనున్న మినీ మేడారం జాతరను విజయవంతం చేయడానికి భక్తులకు అన్ని



సౌకర్యాలను కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు.

గురువారం తాడ్వాయి మండలం లోని మేడారం లో పలు శాఖల అధికారులతో కలిసి వైద్య శిబిరం ఏర్పాటు, జంపన్న వాగు వద్ద స్నాన ఘట్టాలను, మహిళలు బట్టలు మార్చుకోవడానికి ఏర్పాటు చేసిన గదులను పరిశీలించిన అనంతరం గద్దెల ప్రాంతంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతరకు 10 నుండి 20 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో దానికి అనుగుణంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని, నాలుగు రోజులపాటు జరిగే జాతర సందర్భంగా నిరంతరం విద్యుత్ సరఫరా చేయడమే కాకుండా వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని తెలిపారు.వైద్య శాఖ సిబ్బంది అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని, అత్యవసర సమయాలలో ఇబ్బందులకు గురయ్యే వారిని జిల్లా కేంద్రానికి తరలించడానికి వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గద్దెల ప్రాంతంలో క్యూలైన్ల వద్ద తొక్కిసలాట జరగకుండా చోరీ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జంపన్న వాగు, గద్దెల ప్రాంతం, మేడారం పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్మికులచే నిరంతరం శుభ్రం చేయించాలని డిపిఓను ఆదేశించారు. భారీ సంఖ్యలో వాహనాలు వచ్చిన పక్షంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలలో వాహనాలు నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని, నిరంతరం పోలీస్ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రస్తుతం ఎండలు మండిపోతున్న సందర్భంగా గద్దెల ప్రాంతంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా చలువ పందిర్లను ఏర్పాటు చేయడమే కాకుండా మ్యాట్లను ఏర్పాటు చేయాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు.



దాదాపు 5 కోట్ల 30 లక్షల రూపాయలతో వివిధ పనులను పూర్తి చేయడం జరిగిందని వివరించారు. జాతరను పురస్కరించుకొని పలుచోట్ల ప్రత్యేకంగా మరుగుదొడ్లను ఏర్పాటు చేశామని, త్రాగునీటి



కొరత ఏర్పడకుండా నిరంతరం నీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే జాతరను పురస్కరించుకొని ఆర్టీసీ అధికారులు హనుమకొండ జిల్లా కేంద్రం నుండి నిరంతరం బస్సులను మేడారం నడిపించనున్నారని, జాతరకు వచ్చే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. అమ్మవార్లను దర్శించుకోవడానికి వచ్చే భక్తులు తమ మొక్కులను చెల్లించుకొని తిరుగు ప్రయాణం కావాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి రవీందర్, డిపిఓ దేవరాజ్, డి ఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, ఇరిగేషన్ ఈ ఈ నారాయణ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి.

## కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, (ఫిబ్రవర06):

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం



చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం రోజున 1 నుండి 19 సంవత్సరాల వయసు గల వారందరికీ నులిపురుగులను నివారించే ఆల్బెండజోల్ మాత్రలను అందించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ , గిరిజన ఆశ్రమ పాఠశాలలు మరియు వసతి గృహాలలో ప్రతి విద్యార్థులకు మాత్రలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ మాత్రల ద్వారా పిల్లల్లో రక్తహీనత, బుద్ధిమధ్యం నివారించవచ్చు, చదువుల పట్ల ఏకాగ్రత పెంపొందుతుందన్నారు. విద్యాశాఖ, ఏఎన్ఎం, అంగన్వాడీలు సమన్వయంగా పనిచేసి జిల్లాలోని విద్యార్థులందరికీ మాత్రలను అందివ్వాలి అన్నారు. ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, అంగన్వాడి పిల్లలకు మాత్రలు అందించాలన్నారు. అంగన్వాడి టీచర్లకు శిక్షణ ఇచ్చి వయసుల వారీగా మాత్రల డోస్ ఇవ్వాలన్నారు. భోజనం తర్వాతనే ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలన్నారు. మాత్రలు వేసే ప్రదేశంలో తగినంత త్రాగునీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జిల్లాలో 336,212 మంది ఒకటి నుంచి 19 సంవత్సరాల వయసు గల వారు ఉన్నారని వారి అందరికీ ప్రత్యేక షెడ్యూల్ ని ఏర్పరచుకొని నులిపురుగుల నిర్మూలన మాత్రలు అందివ్వాలన్నారు. ప్రజలకు అల్బెండజోల్ మాత్రల ఉపయోగాలపై కళా జాతర బృందాలు మరియు మహిళా సమాఖ్యల ద్వారా విస్తృత అవగాహన కల్పించి, పిల్లలందరూ మాత్రలు తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు. 10వ తేదీన మాత్రలు తీసుకొని వారికి 17వ తేదీన మాప్ ఆఫ్ డే నిర్వహించి మాత్రలు అందించాలన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలు అన్ని విద్యార్థులకు మాత్రలు అందేలా చూడాలని, అనంతరం నివేదికలు సమర్పించాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి నులిపురుగుల నిర్మూలనకు కృషి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, డిసిహెచ్ఓ రవిబాబు, మహిళా, శిశు వయోవృద్ధుల సంక్షేమ అధికారి స్వర్ణలత లెనీనా, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, ఎస్సీ డెవలప్మెంట్ అధికారి అనసూయ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు , తదితరులు ,పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు 15 నామినేషన్లు

## గ్రాడ్యుయేట్ స్థానానికి 12
## ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి 3

కరీంనగర్, ఫిబ్రవరి 06,( సాక్ష్యం) :

మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి గురువారం 15 నామినేషన్లు దాఖలయ్యాయి. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి 12 మంది నామినేషన్ వేయగా టీచర్స్




ఎమ్మెల్సీకి ముగ్గురు నామినేషన్లు దాఖలు చేశారు. అభ్యర్థుల నుండి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నామినేషన్లు స్వీకరించారు.

### పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి..

సంగారెడ్డి జిల్లా కంది మండలానికి చెందిన లంటు చంద్రశేఖర్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీకి నామినేషన్ వేయగా కరీంనగర్ లోని విద్యానగర్ కు చెందిన యాదగిరి శేఖర్ రావు తరఫున పచ్చునూరి సురేందర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి నామినేషన్ దాఖలు చేశారు.

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం చింతగూడ గ్రామానికి చెందిన మేకల అక్షయ్ కుమార్, నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం చిట్టాపూర్ కు చెందిన అబ్బగోని అశోక్ గౌడ్, నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం పడగల్ గ్రామానికి చెందిన దేవతి శ్రీనివాస్, నల్గొండ జిల్లా కట్టంగూరు మండలం పెరుందేవి గూడేనికి రైకల సైదులు, జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం గుండం పల్లికి చెందిన గుయ్య సాయి కృష్ణమూర్తి, కరీంనగర్ నగరానికి చెందిన ఎడ్ల సాయి కృష్ణప్రియ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి నామినేషన్లు దాఖలు చేశారు.సంగారెడ్డి జిల్లా సదాశివపేటకు చెందిన దొడ్ల వెంకటేశం, మంచిర్యాల జిల్లా తిరుమలగిరి కాలనీకి చెందిన కొమిరెడ్డి మహేష్, నిజామాబాద్ కు చెందిన గడ్డం శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం కొసునూరు పల్లికి చెందిన వేముల విక్రమ్ రెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ కి నామినేషన్ వేశారు.

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి..

మెదక్ జిల్లా టేకుమల్ మండలం ఎల్లుపేట గ్రామానికి చెందిన మామిడి సుధాకర్ రెడ్డి, సికింద్రాబాద్ ఈస్ట్ మారేడుపల్లికి చెందిన మల్కా కొమురయ్య, సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం న్యూ మల్కాపూర్ కు చెందిన వై. అశోక్ కుమార్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీకి నామినేషన్ దాఖలు చేశారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి ఇదివరకే నామినేషన్ వేసిన ఆదిలాబాద్ జిల్లా యాపల్ గూడాకు చెందిన మంచి కట్ల ఆశమ్మ మరో రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు.ఇదివరకే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి నామినేషన్ వేసిన మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయిగూడేనికి చెందిన కంటే సాయన్న మరో సెట్ నామినేషన్ సమర్పించారు.ఉపాధ్యాయుల ఎమ్మెల్సీకి ఇదివరకే నామినేషన్ దాఖలు చేసిన కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన సిలివేరి శ్రీకాంత్ మరో సెట్ నామినేషన్ అందజేశారు.తేది: 06.02.2025 నాటికి పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలకు కలిపి మొత్తం 28 మంది నామినేషన్ దాఖలు చేశారు. ఇందులో 21 మంది గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి, ఏడుగురు టీచర్స్ ఎమ్మెల్సీకి నామినేషన్ వేశారు.

# నకిలీ యాప్స్‌తో మోసాలు

## ఖాతాదారులను హెచ్చరించిన ఎల్ఐసి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి6 : ఫేక్ యాప్స్‌తో అప్రమత్తంగా ఉండాలంటూ ప్రభుత్వరంగ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎల్ఐసి తన పాలసీదారులకు సూచించింది. తమ పేరు మీద నకిలీ యాప్స సర్క్యులేట్ అవుతున్నట్లు దృష్టికి రావడంతో తాజాగా పబ్లిక్ అడ్వైజరీని జారీ చేసింది. అలాంటి యాప్స్ వలలో పడొద్దని సూచించింది. 'ఎల్ఐసీ ఇండియా పేరు మీద కొన్ని నకిలీ మొబైల్ అప్లికేషన్లు చెలామణి అవుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. కాబట్టి పాలసీహోల్డర్లు, కస్టమర్లు అప్రమత్తంగా ఉండాలి. ఎల్ఐసీ ఇండియా అధికారిక వెబ్‌సైట్, ఎల్ఐసీ డిజిటల్ యాప్, ఎల్ఐసీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఇతరమార్గాల ద్వారా లావాదేవీలు జరపాలి' అని సూచించింది. ఇతర మార్గాల ద్వారా చేసే చెల్లింపులకు ఎల్ఐసీ బాధ్యత వహించబోదని స్పష్టంచేసింది. ఎల్ఐసీ అధికారిక యాప్‌ను గుర్తించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటే.. వెబ్‌సైట్‌లోకి వెళ్లి సంబంధిత లింక్‌పై క్లిక్ చేసి మీకు కావాల్సిన యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపింది. నకిలీ యాప్స్ అని గమనిస్తే ఫిర్యాదు చేయాలని సూచించింది.

# వేసవిలో 24 గంటల సరఫరాకు అధికారులు చర్యలు

## తుక్కుగూడ విద్యుత్ ఎడీఈ శంకర్

హైదరాబాద్,ఫిబ్రవరి6 :

వేసవి సీజన్‌లో ప్రజలకు 24 గంటలు నిరంతరంగా నాణ్యమైన కరెంటు సరఫరా చేసేందుకు ముందుస్తుగా పకడ్బందీ, ప్రణాళికాబద్ధంగా చర్యలకు సన్నద్ధమవుతున్నామని తుక్కుగూడ విద్యుత్ ఎడీఈ శంకర్ అన్నారు. ఒక్క క్షణం పాటు విద్యుత్ పంపిణీ లోపాలు, అంతరాయం లేకుండా వినియోగదారులకు అందించడమే లక్ష్యంగా తమ సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు.

ఈ మేరకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇతర సీజన్ల కంటే వేసవిలో ఒక్కసారిగా వాతావరణం మార్పు, ఎండల తీవ్రత పెరగడం, సుమారు 30 శాతం కరెంట్ అధికంగా ప్రజలు వినియోగిస్తారన్నారు. ఇళ్లు, ఆఫీసుల్లో ఫ్యాన్లు, కూలర్లు, ఏసీల ఇతరత్రా వాడకం తీవ్రత పెరుగుతోందన్నారు. వేసవి సీజన్‌లో కరెంట్ పంపిణీకి సంబంధించి ఎలాంటి డోకా ఉండదని తెలిపారు. ఈ దిశగా కరెంట్ డిమాండుకు తగ్గట్టుగా విద్యుత్ పంపిణీ సామర్థ్యాన్ని పెంచేందుకు తన పరిధిలో చర్యలు చేపట్టామన్నారు. తుక్కుగూడ సెక్షన్లలో కరెంట్ తాకిడి తీవ్రతను తట్టుకునేందుకు అదనంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఆయా చోట్ల బిగిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఈ మేరకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించగా మంజూరు లభించిందని పేర్కొన్నారు. ప్రాంతాలను గుర్తించామని, త్వరలో వీటిని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వేసవికాలం ముగిసే వరకూ 24 గంటల పాటు తమ సిబ్బంది విధులు నిర్వహిస్తారని పేర్కొన్నారు.

సమస్యాత్మక బస్తీలు, కాలనీల్లో కరెంట్ సమస్యల గురించి ఫిర్యాదులు రాగానే సిబ్బంది అక్కడకు వెళ్లి మరమ్మతుల ద్వారా కరెంట్ సరఫరాను పునరుద్ధరిస్తున్నామన్నారు. ఏ వేళలో అయినా కరెంట్ లోపాలు, సమస్యలు వస్తే కందుకూరు, మహేశ్వరం, తుక్కు గూడ, జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని వారు మామిడిపల్లి, మల్లాపూర్, బాలాపూర్, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్‌కు ఫిర్యాదులు చేయవచ్చన్నారు. అంతేకాకుండా కరెంట్ డిమాండు దృష్టిలో పెట్టుకుని అత్యవసర వేళలో ప్రజల సౌకర్యార్థం సంచార ట్రాన్స్‌ఫార్మర్లను అందుబాటులో ఉంచుతామని ఏడీఈ శంకర్ వివరించారు. ఎక్కడైన కరెంట్ సమస్యలు వస్తే వెంటనే 9490153575 ఫోన్ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## క్రీడాకారులకు ప్రోత్సాహకాలు విడుదల

### నగదు ప్రోత్సాహకాలు ప్రకటించిన ఎపి ప్రభుత్వం
### శాప్ చైర్మన్ రవి నాయుడు వెల్లడి

అమరావతి,ఫిబ్రవరి6(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. క్రీడల శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డితోపాటు శాప్ చైర్మన్ రవినాయుడు విజ్ఞప్తితో క్రీడా ప్రోత్సాహకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. క్రీడాకారులకు ప్రోత్సహకాలు విడుదల చేయడంపై శాప్ చైర్మన్ రవి నాయుడు గురువారం అమరావతిలో విలేకర్లతో మాట్లాడుతూ.. గత వైసీపీ పాలనలో రూ.11,68,62,288 క్రీడా ప్రోత్సాహకాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ ప్రోత్సాహకాలు అందక దాదాపు 224 మంది రాష్ట్రంలోని క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. 189 మంది క్రీడాకారులకు రూ.7,96,62,289 నగదును కూటమి ప్రభుత్వం ఈ రోజు విడుదల చేసిందన్నారు. క్రీడాకారులకు ప్రోత్సహకాలు విడుదల చేయడంతో సీఎం చంద్రబాబుతోపాటు మంత్రి నారా లోకేష్‌కు శాప్ చైర్మన్ రవినాయుడు కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు..ప్రోత్సహకాలు విడుదల చేయడంపై క్రీడాకారులతో పాటు క్రీడా సంఘాలు సైతం హర్షం వ్యక్తం చేశాయి. రాష్ట్రంలోని క్రీడాకారుల సమస్యలను ఇటీవల సీఎం చంద్రబాబు దృష్టికి రవి నాయుడు తీసుకు వెళ్లిన విషయం విదితమే. గత వైసీపీ ప్రభుత్వంలో క్రీడాకారులకు ఎటువంటి ప్రోత్సహాకాలు అందజేయలేదు. దీంతో వందలాది మంది క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ?న్నారు. ఇక ఎన్నికలకు కొద్ది రోజుల ముందు ఆడుదాం ఆంధ్ర పేరుతో అట్టహసంగా క్రీడలను ఏర్పాటు చేశారు. క్రీడాకారుల కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం వివరణ ఇచ్చింది. అందుకోసం భారీగా నిధులు సైతం కేటాయించారు. కానీ ఇది సైతం అంతగా సక్సెస్ కాలేదు. అంతేకాదు.. ఇందులో భారీ కుంభకోణం చోటు చేసుకుందంటూ ఆరోపణలు సైతం వెల్లువెత్తిన సంగతి తెలిసిందే.

## అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించిన జగన్

### ఇరిగేషన్ డైరీ అవిష్కరణలో మంత్రి నిమ్మల

విజయవాడ,ఫిబ్రవరి6(సాక్ష్యం): ఏపీ ఇరిగేషన్ ఎన్జీవోస్ అసోసియేషన్ డైరీను మంత్రులు నిమ్మల రామానాయుడు, సత్య కుమార్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గత అయిదేళ్ళ పాలనలో ఇరిగేషన్ శాఖతో పాటు అన్ని వ్యవస్థలనూ వైసీపీ భ్రష్టుపట్టించిందని మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో ముఖ్యమంత్రి




చేయని విధ్వంసం గత ఐదేళ్లలో జరిగిందన్నారు. డ్రెయిన్స్ , గేట్లు, షట్టర్లు, లాక్స్, రోప్స్ కు గ్రీజు వంటి కనీస మైంటనేన్స్ కూడా చేయలేదన్నారు. గత పాలనలో జరిగిన నష్టాలు పూడ్చుడానికి మంత్రులు, ఉద్యోగులు డబుల్ వర్క్ చేయాల్సి వస్తోందని అన్నారు. ఈ క్రమంలోనే 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఒకటి రెండు సంవత్సరాల్లో హంద్రీనీవా, వెలిగొండ, చింతలపూడి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వంటి ప్రాధాన్యత ప్రాజెక్టులు పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చే శక్తి ఇరిగేషన్ శాఖకే ఉందని పేర్కొన్నారు.


## ఏపీ ప్రబలుతున్న వింత వ్యాధి

అమరావతి,ఫిబ్రవరి6(సాక్ష్యం): తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని కోళ్లలో ప్రస్తుతం ఒక వింత వ్యాధి వ్యాపిస్తోంది. దాదాపు 4 లక్షల కోళ్లు ప్రభావితమయ్యాయి. సమాచారం అందుకున్న పశువైద్య శాఖ అధికారులు కోళ్ల ఫారాలలో తనిఖీలు నిర్వహించారు. కోళ్ల నుండి రక్త నమూనాలను సేకరించి విజయవాడ, భోపాల్‌లోని పరీక్షా కేంద్రాలకు పంపారు. గత మూడు వారాల్లో, ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి ప్రాంతంలో తెలియని వైరస్ కారణంగా లక్షకు పైగా కోళ్లు చనిపోయాయి. మరణానికి ఖచ్చితమైన కారణం ఇంకా తెలియలేదు. అధికారులు ఇది వైరస్ అయి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. టీకాలు లేకపోవడం, సరైన నిర్వహణ లేకపోవడం వల్లే ఈ మరణాలు సంభవించి ఉండవచ్చని నివేదికలు సూచిస్తున్నాయి. గుడ్లు పెట్టిన నిమిషాల్లోనే కొన్ని కోళ్లు చనిపోయాయని రైతులు తెలిపారు. ఈ వైరస్ ఇతర కోళ్లలో వేగంగా వ్యాపించి, కోళ్ల పెంపకందారులకు పెద్ద నష్టాన్ని కలిగించింది. ఈ విషయంపై ఏలూరు జిల్లా డిప్యూటీ డైరెక్టర్ టి. గోవింద రాజు మాట్లాడుతూ, గత మూడు వారాలలో ఒకే ప్రాంతంలో 35,000 కోళ్లు చనిపోయాయన్నారు. చనిపోయిన కోళ్లను సురక్షితంగా పూడ్చిపెట్టడానికి పశువైద్య అధికారులను వెంటనే పంపించినట్లు తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లోని నివాసితులు కోళ్ల మాంసం తినకూడదని సూచించారు.

## రాజకీయాల్లో వ్యక్తిత్వం ముఖ్యం

### విజయసాయి రాజీనామాపై జగన్

అమరావతి,ఫిబ్రవరి6(సాక్ష్యం): వైకాపాను వీడిన రాజ్యసభ ఎంపీలపై ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ స్పందించారు. రాజకీయాల్లో వ్యక్తిత్వం, విశ్వాసం




ముఖ్యమన్నారు. ప్రలోభాలకు లొంగో, భయపడో వ్యక్తిత్వం తగ్గించుకుంటే ఎలా.. అని ప్రశ్నించారు. విజయసాయిరెడ్డి సహా పార్టీ నుంచి వెళ్లిపోయిన అందరికీ ఇదే వర్తిస్తుందన్నారు. ఇంకా ఒకరో.. అరో వెళ్లిపోయేవాళ్లుంటే వాళ్లకైనా అంతేనని వ్యాఖ్యానించారు. వైకాపా నేడు ఉందంటే అది నాయకుల వల్ల కాదని చెప్పారు. ఇటీవల విజయసాయిరెడ్డి వైకాపా ప్రాథమిక సభ్యత్వానికి, ఎంపీ పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. రాజకీయాల నుంచి పూర్తిగా వైదొలుగుతున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ నేపథ్యంలో జగన్ స్పందించారు.



# ఎన్నికల హామీలకు కట్టుబడి ఉన్నాం

### రానున్న రోజుల్లో విద్యుత్ ఛార్జీలు పెరగవద్దు
### సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాలను వేగవంతం చేయాలి
### జనంలోకి వెళ్లే పథకాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల
### మంత్రులకు సిఎం చంద్రబాబు సూచన

అమరావతి,ఫిబ్రవరి6(సాక్ష్యం): ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో విద్యుత్ ఛార్జీలు పెరగటానికి వీల్లేదని సీఎం తేల్చి చెప్పారు. సమగ్ర పవర్ మేనేజ్‌మెంట్‌తో రానున్న రోజుల్లో విద్యుత్ ఛార్జీలు వీలైతే తగ్గాలే తప్ప పెరగటానికి వీల్లేదన్నారు. సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాలను వేగవంతం చేసేలా కలెక్టర్లు, విద్యుత్ ఎస్ఈలకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. విద్యుత్ సంస్కరణల్లో భాగంగా 7.5 లక్షల ఉద్యోగాల హామిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.కేబినెట్ భేటీ ముగిసిన తర్వాత ఆయన కొద్దిసేపు మంత్రులతో మాట్లాడారు. వచ్చే మూడు నెలలు జనంలోకి వెళ్లే పథకాలపై ప్రత్యేక




దృష్టి పెట్టాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మంత్రులు కీలకంగా వ్యవహరించి ప్రచారం నిర్వహించాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోనే తల్లికి వందనం పథకం అమలుపై మంత్రులతో చర్చించారు. ఏప్రిల్‌లో మత్స్యకార భరోసా ఇవ్వడంపై దృష్టి పెట్టాలని మంత్రులకు సూచించారు. అన్నదాత సుఖీభవకు సంబంధించి విధివిధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కేంద్రం ఇచ్చే రూ.6 వేలకు రాష్ట్రం మరో రూ.14 వేలు కలిపి ఇచ్చే అంశంపై దృష్టి పెట్టాలన్నారు. కేంద్రంతోపాటు మూడు విడతలుగా రాష్ట్రం ఆర్థిక సాయం ఇవ్వాలని యోచిస్తున్నట్లు తెలిపారు. బడులు తెరిచే నాటికి డీఎస్సీ పోస్టులు భర్తీ చేయాలని ఆదేశించారు. ఎన్ని పెట్టుబడులు అమల్లోకి వచ్చాయో ఎప్పటికప్పుడు పరిశీలించి అందుకు తగ్గట్టు ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలలు పునః ప్రారంభం అయ్యేలోగా డీఎస్సీ నియామకాలు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. నకిలీ రిజిస్ట్రేషన్లను అరికట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. శాఖల పరంగా మంత్రుల పనితీరు మెరుగుపడాలని సీఎం అన్నారు. అందరూ గేరు మార్చాలని సూచించారు. 'మొదటి ఆరు నెలలు మంత్రుల పనితీరును అంతగా పట్టించుకోలేదు. ఇకపై ఎవరినీ ఉపేక్షించను. నిరంతర పర్యవేక్షణ ఉంటుంది. ఆప్కోస్ ద్వారా కాకుండా ఔట్ సోర్సింగ్ సిబ్బందిని శాఖల వారీగా తీసుకోవచ్చు. వాట్సప్ గవరెన్స్‌కు మంచి స్పందన వస్తోంది. వివిధ పథకాల అమలు తీరుపై చేయిస్తోన్న సర్వేల్లో సానుకూల స్పందన వస్తోంది' అని అన్నారు. ఇకపై నాణ్యమైన, పోషక విలువలు కలిగి సన్న బియ్యంతో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై కేబినెట్‌లో చర్చ జరిగింది. మెనూలో చేసిన మార్పులపై సమావేశంలో లోకేశ్ వివరించారు. ప్రాంతాల వారీగా పిల్లలు ఇష్టపడి తినే విధంగా మెనూలో తీసుకొచ్చిన మార్పులను లోకేశ్ ప్రస్తావించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలుకు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సహకారాన్ని లోకేశ్ కోరారు. ఈ పథకం అమలుకు అవసరమైన నాణ్యమైన పోషకాలు కలిగిన సన్న బియ్యం పౌరసరఫరాల శాఖ వద్ద అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ తెలిపారు.

# కష్టాలు వచ్చినప్పుడే ధైర్యంగా ఉండాలి

### కావాలనే వైసీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు
### లిక్కర్ కేసులో మిథున్‌రెడ్డికి ఏం సంబంధం
### విలేకరుల సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్

అమరావతి,ఫిబ్రవరి6(సాక్ష్యం): కష్టాలు అందరికీ వస్తాయి, కానీ కష్టాలు తట్టుకుంటేనే ఇంకా రెట్టింపు మంచి రోజులు వస్తాయని ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు. వైసీపీ రాజ్యసభ సభ్యులు పార్టీని వీడటం సహా.. పార్టీ నేతలు, కార్యకర్తలపై నమోదవుతున్న కేసులపైనా కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. తమ పార్టీ నేతలపై చంద్రబాబు సర్కార్ తప్పుడు కేసులు పెడుతోందని ఆరోపించారు. అంతేకాదు.. లిక్కర్ విషయంలో మిథున్ రెడ్డి పేరును తీసుకురావడంపైనా ఆయన తీవ్రంగా స్పందించారు. లిక్కర్ కేసులో మిథున్ రెడ్డికి ఏం సంబంధం అని ప్రశ్నించారు. మిథున్ రెడ్డి తండ్రి ఏ శాఖ మంత్రి.. ఆయనకు మద్యానికి సంబంధం ఏంటి? అని ప్రశ్నించారు. ఎవరో ఒకరిని ఇరికించడం, కేసు పెట్టడం ద్వారా వైసీపీని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని జగన్ ఆరోపించారు. 'ఎవరైనా డబ్బులు ఎందుకు ఇస్తారు.. మద్యం రేట్లు మేము పెంచామా.. మద్యం బేసిక్ రేట్లు పెంచి.. సరఫరా తగ్గించినందుకు నాకు లంచాలు ఇస్తారా.. రేట్లు పెంచి సరఫరా పెంచిన చంద్రబాబుకు మామూళ్లు ఇస్తారా.. నాలాగా ఎందుకు చంద్రబాబు బటన్ నొక్కలేకపోతున్నారు.. నాకు డబ్బుపై వ్యామోహం లేదు.. అందుకే డీబీటీలో రెండున్నర లక్షల కోట్లు



ఇచ్చాం.' అని వైఎస్ జగన్ తాను చేసిన పనులను చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో వైసీపీని వీడుతున్న రాజ్యసభ సభ్యుల అంశాన్ని జగన్ ప్రస్తావించారు. ముఖ్యంగా.. విజయసాయి రెడ్డి అంశాన్ని పేర్కొన్నారు. 'వైసీపీ నుంచి బయటకు వెళ్లే ప్రతి రాజ్యసభ సభ్యుడికి విశ్వసనీయత ఉండాలి. ప్రలోభాలకు లొంగో.. భయపడో లేక రాజీపడో అటు పోతే.. విశ్వసనీయత సంగతేంటి.. రాజకీయాల్లో కష్టాలు ఉంటాయి. ఐదేళ్లు కష్టపడితే మన టైమ్ వస్తుంది. విశ్వసనీయత ముఖ్యం. ఇది విజయసాయిరెడ్డికైనా మిగతా వారికైనా వర్తిస్తుంది.' అని జగన్ అన్నారు. ఇక అసెంబ్లీకి రావడంపైనా జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి వస్తే తమకు మాట్లాడే సమయం ఇస్తారా? అని జగన్ ప్రశ్నించారు. అసెంబ్లీలో సీఎంకు ఎంత సమయం ఇస్తారో తమకూ అంతే సమయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష హెూదా ఇవ్వకపోతే అసెంబ్లీకి వెళ్లేది లేదని తేల్చి చెప్పారు జగన్. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తరువాత జగన్ అసెంబ్లీ ముఖం చేసింది లేదు. వైసీపీ తరఫున 11 మంది ఎమ్మెల్యేలు మాత్రమే గెలుపొందడం.. అసెంబ్లీలో అధికారపక్షాన్ని ఎదుర్కోలేమోననే భయంతో.. జగన్ అసెంబ్లీకి రావడం లేదు. అసెంబ్లీకి రాకుండా ఉండేందుకు.. ప్రతిపక్ష హెూదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగు పెడతామంటూ మెలిక పెట్టి కూర్చున్నారు జగన్. వాస్తవానికి ఆయన పార్టీ గెలిచిన ఎమ్మెల్యేల లెక్క ప్రచారం అసెంబ్లీలో ప్రతిపక్ష హెూదా రాదు. అయినప్పటికీ తనకు ప్రతిపక్ష హెూదా ఇవ్వాలని జగన్ కోరడం.. రాజకీయ విశ్లేషకులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

## తలసేమియా బాధితుల కోసం 15న మ్యూజికల్ నైట్

అమరావతి,ఫిబ్రవరి6(సాక్ష్యం): తలసేమియా బాధితుల సహాయం కోసం ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఈ నెల 15న విజయవాడలో మ్యూజికల్ నైట్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ ఆధ్వర్యంలో మ్యూజికల్ నైట్ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమాల వివరాలను నారా భువనేశ్వరి, తమన్ మీడియాకు వివరించారు. విజయవాడలో జరగనున్న మ్యూజికల్ నైట్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హాజరుకానున్నారు ఈ షో తాను చేయడం చాలా సంతోషంగా ఉందని మ్యూజిక్ డైరెక్టర్ తమన్ అన్నారు. నారా భువనేశ్వరి ఈ కార్యక్రమం చేయాలి అని తనను అడిగారని.. తలసేమియా భాదితులకు సహాయం కోసం అని చెప్పగానే తాను వెంటనే ఈ కార్యక్రమంకి వస్తా అని చెప్పానన్నారు. నారా భువనేశ్వరి తనపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద కార్యక్రమం తనకు అప్పగించారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రం కోసం పగలు రాత్రి పని చేస్తున్నారని, ఈ షో ద్వారా వచ్చే ప్రతి రూపాయి తలసేమియా భాదితులకు వెళ్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ ఆధ్వర్యంలో ఈనెల 15 న విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో యుఫోరియా మ్యూజికల్ నైట్ జరుగుతుందని నారా భువనేశ్వరి తెలిపారు. తలసేమియా బాధితుల సహాయార్థం ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేడుక నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ హాజరవుతున్నారని చెప్పారు. సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు అని ఎన్టీఆర్ నమ్మారని, ఎన్టీఆర్ స్ఫూర్తితో ఎన్టీఆర్ ట్రస్టు ఏర్పాటు జరిగిందని ఆమె అన్నారు. రక్తదానం చాలా మంది జీవితాలను నిలబెడుతుందని.. రక్తదానం కార్యక్రమాల్లో అందరూ పాల్గొనాలని ఆమె పిలుపిచ్చారు. తలసేమియా బాధితులు శ్వాస తీసుకోడానికి కూడా ఇబ్బంది పడతారని నారా భువనేశ్వరి అన్నారు. వారి కోసమే ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆమె మరొకసారి స్పష్టం చేశారు.




## ఫైళ్ల క్లీయరెన్స్‌లో మంత్రి ఫరూఖ్ ఫస్ట్

### ఆరోస్థానంలో సిఎం చంద్రబాబు
### పదోస్థానంలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

అమరావతి,ఫిబ్రవరి6(సాక్ష్యం): డిసెంబరు వరకు దస్త్రాల క్లియరెన్స్‌లో మంత్రుల పనితీరును ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రివర్గ సమావేశంలో వెల్లడించారు. తాను 6వ స్థానంలో ఉన్నట్టు సీఎం చెప్పారు. దస్త్రాలు వేగంగా క్లియర్ చేయాలని మంత్రులకు సూచించారు. దస్త్రాల క్లియరెన్స్‌లో



మొదటి స్థానంలో ఎన్ఎండీ ఫరూఖ్ నిలిచారు. రెండో స్థానంలో కందుల దుర్గేశ్, మూడో స్థానంలో కొండపల్లి శ్రీనివాస్, నాలుగో స్థానంలో నాదెండ్ల మనోహర్, ఐదో స్థానంలో డోలా బాలవీరాంజనేయస్వామి, ఆరోస్థానంలో సీఎం చంద్రబాబు, ఏడో స్థానంలో సత్యకుమార్, ఎనిమిదో స్థానంలో నారా లోకేశ్, తొమ్మిదో స్థానంలో బీసీ జనార్ధన్‌రెడ్డి, పదో స్థానంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పదకొండో స్థానంలో సవిత, 12వ స్థానంలో కొల్లు రవీంద్ర 13 వస్థానంలో గొట్టిపాటి రవికుమార్, 14వ స్థానంలో నారాయణ, 15వ స్థానంలో టీజీ భరత్, 16వ స్థానంలో ఆనం రామనారాయణరెడ్డి, 17వ స్థానంలో అచ్చెన్నాయుడు, 18వ స్థానంలో రాంప్రసాద్‌రెడ్డి, 19వ స్థానంలో గుమ్మడి సంధ్యారాణి కొనసాగుతున్నారు. 20వ స్థానంలో వంగలపూడి అనిత, 21వ స్థానంలో అనగాని సత్యప్రసాద్, 22వ స్థానంలో నిమ్మల రామానాయుడు, 23వ స్థానంలో కొలుసు పార్థసారథి, 24వ స్థానంలో పయ్యావుల కేశవ్, చివరి స్థానంలో వాసంశెట్టి సుభాష్ ఉన్నారు.

## తొలి మ్యాచ్‌లోనే సారథిగా ..

- జింబాబ్వే టెస్ట్ క్రికెట్ చరిత్రలో నయా రికార్డు
- జోనాథన్ కాంప్‌బెల్ టెస్టుల్లో అరంగేట్రం
- అరంగేట్ర మ్యాచ్‌లోనే జాతీయ జట్టుకు కెప్టెన్‌గా ఎంపిక

జింబాబ్వే–ఐర్లాండ్ మధ్య ఏకైక టెస్టు మ్యాచ్ సిరీస్ జరగనున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ మ్యాచ్ ప్రారంభమైంది. అయితే ఈ మ్యాచ్‌లో ఓ సంచలనం నమోదైంది. ఈ మ్యాచ్ తో అరంగేట్రం చేసిన ఓ క్రికెటర్.. తన తొలి మ్యాచ్ లోనే సారథిగా వ్యవహరించడం విశేషం. ఈ మ్యాచ్‌కు కొన్ని గంటల ముందు రెగ్యులర్ కెప్టెన్ క్రెయిగ్ ఎర్విన్ తప్పుకున్నాడు. వ్యక్తిగత కారణాల వల్ల అతడు ఈ మ్యాచ్ కు దూరమయ్యాడని అక్కడి క్రికెట్ బోర్డు తెలిపింది. అయితే ఇదే సమయంలో ఈ మ్యాచ్ తో జింబాబ్వే దిగ్గజ క్రికెటర్ అలస్టెయిర్ క్యాంప్‌బెల్ తనయుడు జోనాథన్ కాంప్‌బెల్ టెస్టు అరంగేట్రం చేశాడు. అతడే ఇప్పుడు తన అరంగేట్ర మ్యాచ్‌లోనే జాతీయ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించే అవకాశం దక్కించుకున్నాడు. అలా తన ఎంట్రీ మ్యాచ్ లోనే సారథ్య బాధ్యతలు అందుకున్న కాంప్‌బెల్.. ఓ అరుదైన ఘనతను కూడా వేసుకున్నాడు. గత 148 ఏళ్లలో.. జింబాబ్వే టెస్ట్ క్రికెట్ చరిత్రలో తండ్రి, కొడుకు.. ఇద్దరూ సారథులుగా వ్యవహరించిన తొలి ద్వయంగా నిలిచారు. మొత్తంగా టెస్ట్



క్రికెట్ చరిత్రలో తండ్రి, కొడుకు.. ఇద్దరూ సారథులుగా వ్యవహరించిన నాలుగో ద్వయంగానూ నిలిచారు. ఇంకా అరంగేట్ర మ్యాచ్ లోనే జింబాబ్వే జట్టుకు టెస్ట్ కెప్టెన్‌గా ఎంపికైన రెండో ప్లేయర్‌గా కాంప్‌బెల్ ఘనత సాధించాడు. అంతకుముందు దిగ్గజ క్రికెటర్ డేవ్ హౌటన్.. 1992లో హరారే వేదికగా టీమిండియాతో జరిగిన ఓ టెస్టు మ్యాచ్ లో జింబాబ్వే సారథిగా వ్యవహరించాడు. గత 50 ఏళ్లలో ఇలాంటి ఘతన అందుకున్న మూడో ప్లేయర్ గా నిలిచాడు. 21వ శతాబ్దంలో అరంగేట్రంలోనే టెస్టు కెప్టెన్‌గా వ్యవహరించిన ఐదో ప్లేయర్‌గానూ జోనాథన్ రికార్డు సాధించాడు. ఈ 21 శతాబ్దంలో అతడి కన్నా ముందు న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ లీ జెర్మాన్ (1995లో), నైమూర్ రెహమాన్ (2000లో బంగ్లాదేశ్), విలియం పోర్టర్‌ఫీల్డ్ (2018లో), అస్గర్ ఆఫ్ఘన్ (2018లో) ఈ ఘనత సాధించారు. జోనాథన్ కు ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో మంచి రికార్డే ఉంది. 34 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన అతడు 1,913 పరుగులు చేశాడు. అందులో నాలుగు సెంచరీలు ఉన్నాయి. బౌలింగ్‌లోనూ 42 వికెట్లు తీశాడు.

# టీమిండియా ఘన విజయం!

### వన్డేల సిరీస్‌లో టీమిండియా శుభారంభం



నాగ్‌పూర్‌లోని వీసీఏ స్టేడియంలో జరిగిన తొలి వన్డేలో భారత జట్టు సూనాయసంగా గెలిచింది. ఇంగ్లండ్ అందించిన 249 పరుగుల లక్ష్యాన్ని కేవలం 38.4 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. దీంతో భారత్ 4 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ జట్టును ఓడించింది. నాగ్‌పూర్‌లోని వీసీఏ స్టేడియంలో మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 47.5 ఓవర్లలో 248 పరుగులకు ఆలౌట్ అయింది. భారత్ 38.4 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. రెండో వన్డే ఫిబ్రవరి 9న కటక్‌లోని బారాబాటి స్టేడియంలో జరుగుతుంది.

- తొలి వన్డేలో సమష్టిగా రాణించిన భారత్
- 248 పరుగులకే కుప్పకూలిన ఇంగ్లండ్
- ఇంగ్లండ్ వెన్నువిరిచిన జడేజా, పేసర్ హర్షిత్ రాణా
- 38.4 ఓవర్లలో భారత్ సునాయస విజయం
- 6 వికెట్లు కోల్పోయి విజయాన్నందుకున్న టీమిండియా



ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా శుభారంభం చేసింది. నాగ్‌పూర్ వేదికగా గురువారం జరిగిన తొలి వన్డేలో సమష్టిగా రాణించిన భారత్ 4 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసింది. బౌలింగ్‌లో హర్షిత్ రాణా, జడేజా సత్తా చాటగా.. బ్యాటింగ్‌లో శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్ రాణించారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 47.4 ఓవర్లలో 248 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ జోస్ బట్లర్(67 బంతుల్లో 4 ఫోర్లతో 52), జాకోబ్ బెతెల్(64 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 51) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా(3/26), అరంగేట్ర పేసర్ హర్షిత్ రాణా(3/53) మూడేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ షమీ, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం భారత్ 38.4 ఓవర్లలో 6 వికెట్లకు 251 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. శుభ్‌మన్ గిల్(96 బంతుల్లో 14 ఫోర్లతో 87 ), అక్షర్ పటేల్(47 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 52 ) శ్రేయస్ అయ్యర్(36 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 59) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఇంగ్లండ్ బౌలర్లలో సకీబ్ మహ్మూద్(2/47), ఆదిల్ రషీద్(2/49) రెండేసి వికెట్లు తీయగా.. జోఫ్రా ఆర్చర్, జాకోబ్ బెతెల్ తలో వికెట్ పడగొట్టారు.సూపర్ ఫీల్డింగ్‌తో ఫిల్ సాల్ట్‌ను రనౌట్ చేసిన శ్రేయస్ అయ్యర్.. బ్యాటింగ్‌లో రెండు కీలక వికెట్లు కోల్పోయిన తర్వాత దూకుడుగా ఆడి మ్యాచ్‌ను భారత్‌వైపు మలుపు తిప్పాడు. ఇంగ్లండ్ పేలవ ఫీల్డింగ్ కూడా భారత్‌కు కలిసొచ్చింది. ఈ గెలుపుతో మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా 1–0తో ఆధిక్యంలో నిలిచింది. రెండో వన్డే ఆదివారం కటక్ వేదికగా జరగనుంది. స్వల్ప లక్ష్యఛేధనకు దిగిన భారత్‌కు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఓపెనర్లు యశస్వి జైస్వాల్(15), రోహిత్ శర్మ(2) తీవ్రంగా నిరాశపరిచారు. ఆర్చర్ బౌలింగ్‌లో తీవ్రంగా తడబడ్డ యశస్వి జైస్వాల్.. కీపర్ క్యాచ్‌గా వెనుదిరిగాడు. ఆ వెంటనే రోహిత్ శర్మ అనవసర షాట్‌తో వికెట్ పారేసుకున్నాడు. దాంతో భారత్ 19 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్, శుభ్‌మన్ గిల్ దూకుడుగా ఆడాడు. గిల్ ఆచితూచి ఆడినా.. అయ్యర్ బౌండరీలతో చెలరేగాడు. దాంతో భారత్ పవర్ ప్లేలో 2 వికెట్ల నష్టానికి 71 పరుగులు చేసింది. అనంతరం అదే జోరు కొనసాగించిన అయ్యర్ 30 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. గిల్ కూడా బ్యాట్ ఝులిపించడంతో భారత్ 14 ఓవర్లలోనే 100 పరుగులు పూర్తి చేసుకుంది. క్రీజులో ప్రమాదకరంగా మారిన ఈ జోడీని జాకోబ్ బెతెల్ విడదీసాడు. అయ్యర్‌ను ఎల్బీగా పెవిలియన్ చేర్చాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 94 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అయ్యర్ ఔటైనా.. క్రీజులోకి వచ్చిన అక్షర్ పటేల్‌తో కలిసి శుభ్‌మన్ గిల్ ఆచితూచి ఆడాడు. ఈ క్రమంలో అతను 60 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరోవైపు అక్షర్ పటేల్ తనదైన షాట్లతో ఇంగ్లండ్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. 46 బంతుల్లో అతను కూడా హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. భారత్ విజయం లాంఛనమే అన్న పరిస్థితుల్లో అక్షర్ పటేల్‌ను ఆదిల్ రషీద్ క్లీన్ బౌల్డ్ చేశాడు. దాంతో నాలుగో వికెట్‌కు నమోదైన 108 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి వచ్చిన కేఎల్ రాహుల్(2) తీవ్రంగా నిరాశపరిచాడు. ఆదిల్ రషీద్‌కు రిటర్న్ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. సెంచరీ చేయాలనే ఆలోచనతో దూకుడుగా ఆడిన శుభ్‌మన్ గిల్ క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. హార్దిక్ పాండ్యా(9నాటౌట్)తో కలిసి జడేజా(12 నాటౌట్) విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.

ముందుగా.. రవీంద్ర జడేజా(3/26), అరంగేట్ర పేసర్ హర్షిత్ రాణా(3/53) మూడేసి వికెట్లు తీయడంతో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 47.4 ఓవర్లలో 248 పరుగులకు కుప్పకూలింది. కెప్టెన్ జోస్ బట్లర్(67 బంతుల్లో 4 ఫోర్లతో 52), జాకోబ్ బెతెల్(64 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 51) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో హర్షిత్ రాణా, రవీంద్ర జడేజాతో పాటు మహమ్మద్ షమీ, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ తలో వికెట్ తీసారు. యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్ సంచలన ఫీల్డింగ్‌తో ఇంగ్లండ్ పతనాన్ని శాసించారు. దూకుడు మీదున్న ఓపెనర్లను తమ ఫీల్డింగ్‌తో పెవిలియన్ చేర్చారు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్‌కు ఓపెనర్లు ఫిల్ సాల్ట్(26 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 43), బెన్ డకెట్(29 బంతుల్లో 6 ఫోర్లతో 32) అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. విధ్వంసకర బ్యాటింగ్‌తో భారత బౌలర్లపై విరుచుకుపడిన ఈ జోడీ 6 ఓవర్లలోనే 50 పరుగులు చేసింది. ఎడాపెడా బౌండరీలు బాదుతూ వేగంగా పరుగులు చేసింది. క్రీజులో సెట్ అయిన తర్వాత అనవసరం తప్పిదంతో ఫిల్ సాల్ట్ వికెట్ పారేసుకున్నాడు. శ్రేయస్ అయ్యర్ స్టన్నింగ్ ఫీల్డింగ్‌తో రనౌట్‌గా వెనుదిరిగాడు. బౌండరీ లైన్ వద్ద అద్భుతంగా బంతిని ఆపిన అయ్యర్ వేగంగా త్రో వేసి ఫిల్ సాల్ట్‌ను పెవిలియన్ చేర్చాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 75 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.

హర్షిత్ రాణా మరుసటి ఓవర్‌లోనే బెన్ డకెట్..యశస్వి జైస్వాల్ స్టన్నింగ్ క్యాచ్‌కు వెనుదిరిగాడు. ఇదే ఓవర్ చివరి బంతికి హ్యారీ బ్రూక్(0) కీపర్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేరాడు. దాంతో 2 పరుగుల వ్యవధిలోనే ఇంగ్లండ్ మూడు వికెట్లు కోల్పోయింది. ఆచితూచి ఆడిన జోరూట్‌ను జడేజా వికెట్ల ముందు బోల్తాకొట్టించాడు. ఈ పరిస్థితుల్లో జాకోబ్ బెతెల్‌తో కలిసి జోస్ బట్లర్ జట్టును ఆదుకున్నాడు. ఆచితూచి ఆడిన ఈ జోడీ వీలు చిక్కిన బంతిని బౌండరీకి తరలించాడు. ఈ క్రమంలోనే అతను 58 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అతన్ని అక్షర్ పటేల్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో ఐదో వికెట్‌కు నమోదైన 59 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి వచ్చిన లివింగ్ స్టోన్(5), బ్రైడన్ కార్స్(10) నిరాశపరిచారు. ఓవైపు వికెట్లు పడుతున్నా మరోవైపు జాకోబ్ బెతెల్ 62 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. అతన్ని జడేజానే ఎల్బీగా పెవిలియన్ చేర్చాడు. ఆదిల్ రషీద్)8)ను జడేజా క్లీన్ బౌల్డ్ చేయగా.. సకీబ్ మహ్మూద్‌ను కుల్దీప్ యాదవ్ పెవిలియన్ చేర్చి ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌కు తెరదించాడు.

## 2 పరుగులకే అవుటైన హిట్ మ్యాన్

టీమిండియా టెస్టు, వన్డే జట్ల సారథి రోహిత్ శర్మ గత కొంతకాలంగా ఫామ్ లో లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు. ఫామ్ లో లేని కారణంగా ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్ లో ఓ మ్యాచ్ కు అతడిని పక్కనబెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. బ్యాటింగ్ లో లయను అందిపుచ్చుకోవడం కోసం ఇటీవల రంజీ క్రికెట్ బరిలో దిగినా కథ మారలేదు. ఇప్పుడు ఇంగ్లండ్ తో తొలి వన్డేలోనూ రోహిత్ ది అదే తీరు! ఓపెనర్ గా బరిలో దిగిన రోహిత్ శర్మ 7 బంతులు ఎదుర్కొని కేవలం 2 పరుగులు చేశాడు. ఇంగ్లండ్ బౌలర్ సకిబ్ మహ్మద్ బౌలింగ్ లో ఫ్లిక్ షాట్ కొట్టబోయి లివింగ్ స్టన్ కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఇంగ్లండ్ తో మూడు వన్డేల సిరీస్ లో మిగతా మ్యాచ్ ల్లోనూ రోహిత్ ఇదే విధంగా ఆడితే... ఛాంపియన్స్ ట్రోఫీ నాటికి పరిస్థితి ఏమిటన్నది సందేహంగా మారింది. ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుండగా... రోహిత్ శర్మ నాయకత్వంలో ఇప్పటికే భారత జట్టును ప్రకటించారు. వరుసగా విఫలమవుతున్న రోహిత్ శర్మ... ఓపెనర్ గా శుభారంభం ఇవ్వకపోతే ఆ ప్రభావం తర్వాత వచ్చే బ్యాటర్లపై పడుతుంది. ఛాంపియన్స్ ట్రోఫీ వంటి మెగా ఈవెంట్లలో ఆ ప్రభావం తీవ్రస్థాయిలో ఉంటుంది. ఈ నేపథ్యంలో, ఇంగ్లండ్ తో మిగిలిన రెండు వన్డేల్లో హిట్ మ్యాన్ ఎలా ఆడతాడో చూడాలి. ఇక, నేటి మ్యాచ్ విషయానికొస్తే... నాగపూర్ లో జరుగుతున్న ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ మొదట బ్యాటింగ్ చేసింది. 47.4 ఓవర్లలో 248 పరుగులకే ఆలౌట్ అయింది. 249 పరుగుల లక్ష్యఛేదనకు బరిలో దిగిన భారత జట్టు 21 ఓవర్లు ముగిసే సరికి 3 వికెట్లకు 143 పరుగులు చేసింది. శుభ్ మాన్ గిల్ 38, అక్షర్ పటేల్ 20 పరుగులతో క్రీజులో ఉన్నారు. శ్రేయాస్ అయ్యర్ చకచకా 59 పరుగులు చేసి అవుటయ్యాడు. అయ్యర్ 36 బంతులు ఎదుర్కొని 9 ఫోర్లు, 2 సిక్సర్లు కొట్టాడు. ఓపెనర్ యశస్వి జైస్వాల్ 22 బంతులాడి 15 పరుగులు చేసి ఆర్చర్ బౌలింగ్ లో అవుటయ్యాడు.

## జడ్డూ అద్భుత రికార్డ్

ఇంగ్లాండ్ పై అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ గా ఘనత టీమిండియా స్టార్ రవీంద్ర జడేజా చరిత్ర సృష్టించాడు. వన్డేల్లో ఇంగ్లాండ్ పై అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ గా నిలిచాడు. ప్రస్తుతం ఇంగ్లాండ్ తో జరుగుతోన్న తొలి వన్డే లో ఈ ఘతన సాధించాడు. ఈ మ్యాచ్ లో మూడు వికెట్లు తీసిన అతడు.. జాకోబ్ బెథెల్ వికెట్ పడగొట్టడంతో అత్యధిక వికెట్ల మార్క్ ను టచ్ చేశాడు. మొత్తంగా అతడు ఇంగ్లాండ్ పై ఇప్పటి వరకు 41 వికెట్లు తీశాడు.

ఇంకా ఈ మ్యాచ్ లో మరో రికార్డు కూడా సాధించాడు జడేజా. అంతర్జాతీయ క్రికెట్‌లో 600 వికెట్లు తీసిన 5వ భారత బౌలర్‌గా, 4వ భారత స్పిన్నర్ గానూ ఘనత సాధించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అనిల్ కుంబ్లే (401 మ్యాచుల్లో 953 వికెట్లు), రవిచంద్రన్ అశ్విన్ (287 మ్యాచుల్లో 765 వికెట్లు), హర్భజన్ సింగ్ (365 మ్యాచుల్లో 707 వికెట్లు), కపిల్ దేవ్ (356 మ్యాచుల్లో 687 వికెట్లు) భారత్ తరుపున అత్యధిక వికెట్లు పడగొట్టారు.మొత్తంగా ప్రస్తుతం జరుగుతోన్న మ్యాచ్‌లో 9 ఓవర్లు బౌలింగ్ చేసిన అతడు 1 మెయిడిన్ ఓవర్ వేసి.. కేవలం 26 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు.

**వన్డేల్లో ఇంగ్లాండ్ పై అత్యధిక వికెట్లు తీసింది వీరే**

41 రవీంద్ర జడేజా
40 జేమ్స్ అండర్సన్
37 యాండ్రూ ఫ్లింటాఫ్
36 హర్భజన్ సింగ్
35 జవగళ్ శ్రీనాథ్, అశ్విన్



## ఆర్‌సీబీ జట్టుకు భారీ ఎదురుదెబ్బ

### ఆస్ట్రేలియన్ ఫాస్ట్ బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ దూరం?

### ఇప్పటికే ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి నిష్క్రమణ



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఐపీఎల్ 2025కి ముందు ఆ జట్టుకు ఊహించని షాక్ తగిలింది. ఐపీఎల్ వేలంలో ఆస్ట్రేలియన్ ఫాస్ట్ బౌలర్ జోష్ హేజిల్‌వుడ్‌ను ఆర్‌సీబీ జట్టు అత్యంత ఖరీదైన బౌలర్‌గా చేసి రూ. 12.50 కోట్లకు కొనుగోలు చేసింది. కానీ, ఐపీఎల్ 2025కి ముందు, అతను గాయం కారణంగా శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఇటువంటి పరిస్థితిలో, అతను ఇప్పటికే ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి నిష్క్రమించాడు. కానీ ఇప్పుడు ఈ బౌలర్ ఐపీఎల్ 2025 నుంచి కూడా తప్పుకోవచ్చని చెబుతున్నారు. ఈ ఆటగాడిని పొందడానికి జట్టు కోల్‌కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జెయింట్స్, ముంబై ఇండియన్స్‌తో పోరాడింది. కానీ ఇప్పుడు గాయం, ఆ తర్వాత శస్త్రచికిత్స తర్వాత, ఈ ఆటగాడు 2025 సీజన్‌లో ఆడటం కష్టమని చెబుతున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు నాయకత్వం వహించనున్న ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమ్మిన్స్ కూడా ఐపీఎల్ 2025లో ఆడే అవకాశం లేదని తెలుస్తోంది. పాట్ కమ్మిన్స్ చీలమండ గాయంతో బాధపడుతున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడటం అతనికి కష్టంగా అనిపిస్తుంది. ఇటువంటి పరిస్థితిలో, అతను ఛాంపియన్స్ ట్రోఫీకి దూరంగా ఉంటే, ఈ బౌలర్ కూడా ఐపీఎల్‌కు దూరంగా ఉండవచ్చు. అయితే, ఇప్పటివరకు ఏదీ స్పష్టంగా తెలియలేదు. క్రికెట్. కామ్ ఆస్ట్రేలియా నివేదిక ప్రకారం, పాట్ కమ్మిన్స్, జోష్ హాజిల్‌వుడ్ కోలుకోవడానికి చాలా సమయం పట్టవచ్చు. వారిద్దరూ పూర్తిగా ఫిట్ అయ్యే వరకు ఆడటం కష్టం. ఇటువంటి పరిస్థితిలో, వారిద్దరూ ఐపీఎల్‌లో కూడా పాల్గొనడం కష్టంగా అనిపిస్తుంది. కాలి గాయం కారణంగా హాజిల్‌వుడ్ బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ రెండవ అర్ధభాగానికి దూరమయ్యాడు. గాయం కారణంగా శ్రీలంకతో జరిగిన రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు కూడా అతను దూరంగా ఉన్నాడు. కానీ, ఇప్పుడు మరో గాయం అతన్ని బాధపెడుతోంది. ఇంతలో, కామెరాన్ గ్రీన్ ఇప్పటికే 2025 ను కోల్పోతున్నానని ధృవీకరించాడు. మిచెల్ మార్ష్ కూడా గాయపడి ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమయ్యాడు. ఇటువంటి పరిస్థితిలో, అతను ఆడటం కష్టంగా అనిపిస్తుంది.

## రిటైర్మెంట్ ప్రకటించిన మార్కస్ స్టోయినిస్

### సోషల్ మీడియా వేదికగా వెల్లడి



ఆస్ట్రేలియా టీ20 కెప్టెన్ మిచెల్ మార్ష్ గాయం కారణంగా ఇప్పటికే ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి తప్పుకున్నాడు. అలాగే వన్డే కెప్టెన్ పాట్ కమ్మిన్స్, జోష్ హాజిల్‌వుడ్ ఇద్దరు కూడా టోర్నమెంట్‌కు దూరంగా ఉంటారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియాకు మరో భారీ షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ ఆల్ రౌండర్ మార్కస్ స్టోయినిస్ వన్డే క్రికెట్ నుంచి అనూహ్యంగా తప్పుకున్నాడు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ప్రకటించాడు. 'నా ఈ నిర్ణయం అంత సులభం కాదు. కానీ వన్డే క్రికెట్ నుంచి వైదొలిగి నా కెరీర్‌లోని తదుపరి అధ్యాయంపై పూర్తిగా దృష్టి పెట్టడానికి ఇదే సరైన సమయం అని నేను నమ్ముతున్నాను' అని మార్కస్ స్టోయినిస్ పేర్కొన్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభానికి ఇంకా కొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉండగానే స్టోయినిస్ ఆశ్చర్యకరమైన నిర్ణయం తీసుకున్నాడు. అందువల్ల, ఆస్ట్రేలియన్ క్రికెట్ బోర్డు రాబోయే టోర్నమెంట్ కోసం ప్రత్యామ్నాయ ఆల్ రౌండర్‌ను ఎంచుకోవలసి ఉంటుంది. అంతకుముందు, ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపికైన 15 మంది సభ్యుల ఆస్ట్రేలియా జట్టులో మార్కస్ స్టోయినిస్‌కు చోటు లభించింది. అయితే, స్టోయినిస్ ఇప్పుడు తన వన్డే అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌ను ముగించనున్నట్లు ప్రకటించాడు. 35 ఏళ్ల మార్కస్ స్టోయినిస్ వన్డే క్రికెట్ కు వీడ్కోలు పలికినప్పటికీ, తాను టీ20 అంతర్జాతీయ క్రికెట్ ఆడటం కొనసాగిస్తానని చెప్పాడు. రాబోయే రోజుల్లో ఫ్రాంచైజ్ లీగ్‌పై మరింత దృష్టి పెట్టాలని కూడా అతను నిర్ణయించుకున్నాడు. మార్కస్ స్టోయినిస్ ఆస్ట్రేలియా తరపున 71 వన్డేలు ఆడాడు. మొత్తం 64 ఇన్నింగ్స్‌లలో బ్యాటింగ్ చేసి, 1 సెంచరీ, 6 అర్ధ సెంచరీలతో సహాయంతో 1495 పరుగులు సాధించాడు. అలాగే 48 వికెట్లు కూడా పడగొట్టాడు.

## డుప్లెసిస్ కళ్లు చెదిరే క్యాచ్

దక్షిణాఫ్రికా టీ20 లీగ్‌లో జోబర్గ్ సూపర్ కింగ్స్ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ కళ్లు చెదిరే క్యాచ్ అందుకుని అందరినీ ఒక్క క్షణం ఆశ్చర్యంలో ముంచెత్తాడు. అమాంతం గాల్లోకి ఎగిరి అతను పట్టిన ఆ క్యాచ్



చూస్తే స్టన్ కావాల్సిందే. డుప్లెసిస్ సూపర్ మ్యాన్ ఫీట్ చూస్తే ఔరా అనాల్సిందే. ఇమ్రాన్ తాహిర్ వేసిన బంతిని సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ బ్యాటర్ బేడింగ్‌హామ్ మిడాఫ్ వైపు మంచి షాట్ ఆడాడు. అయితే, దూరంగా వెళుతున్న ఆ బంతిని డుప్లెసిస్ పక్షిలా గాల్లోకి ఎగిరి రెండు చేతులతో ఒడిసి పట్టుకున్నాడు. అంతే.. అటు బ్యాటర్‌తో పాటు మైదానంలో ఉన్న ప్రేక్షకులంతా షాక్ అయ్యారు. 40 ఏళ్ల వయసులోనూ డుప్లెసిస్ ఇలా అద్భుతమైన ఫీల్డింగ్ చేయడం గమనార్హం. ఇక ఐపీఎల్ లో మొన్నటి వరకు ఆర్‌సీబీకి ప్రాతినిధ్యం వహించిన అతడిని ఇటీవల జరిగిన మెగా వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ రూ. 2కోట్లకు దక్కించుకున్న విషయం తెలిసిందే.

## తెలుగు సినిమా పుట్టిన రోజు సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకున్న

# ఫిల్మ్ చాంబర్

తెలుగు సినిమా పుట్టిన రోజు సందర్భంగా సీనియర్ రైటర్ పరుచూరు గోపాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఛాంబర్ ప్రెసిడెంట్ దామోదర ప్రసాద్ మాట్లాడుతూ.. ''తెలుగు ఫిల్మ్ ఛాంబర్ తరఫున తెలుగు సినిమా దినోత్సవం మొదటిసారి చేయడం జరుగుతుంది. అంతకు ముందు కొన్ని సంస్థలు చేశాయి. ఈయేడాది నుంచి ఛాంబర్ తరపు నుంచి చేయాలని నిర్ణయించుకున్నాం. సినిమా అనేది మా అందరికీ తల్లి లాంటిది. తెలుగు సినిమా ఛాంబర్ మదర్ బాడీ ఇక నుంచి ప్రతి సంవత్సరం చేయాలని డిసైడ్ చేశాం. మొదటి యేడాది కాబట్టి ఈ సారి నార్మల్ గా చేస్తున్నాం. నెక్ట్స్ ఇయర్ నుంచి గ్రాండ్ గా నిర్వహించబోతున్నాం. పాత తరం కళాకారులకు మరిన్ని సన్మానాలు చేస్తాం. సినిమా హిస్టరీ గురించి చెబితే.. సినిమా అనేది ఫస్ట్. బర్త్ ఆఫ్ సినిమా ముఖ్యం. చాలామంది ఎన్నో చరిత్రలు క్రియేట్ చేశారు. కానీ బర్త్ ఆఫ్ సినిమా అనేది ముఖ్యం. రాబోయే తరాలు కూడా ఇది గుర్తుంచుకోవాలి. జనాలు వస్తుంటారు పోతుంటారు. కానీ పుట్టుక అనేది చాలా ఇంపార్టెంట్. ప్రతి ఒక్కరూ ఇది గుర్తుంచుకోవాలి. ఇక ఈ రోజును గురించి పాతికేళ్ల పాటు రీసెర్చ్ చేసి మొదటి తెలుగు టాకీ సినిమా డేట్ ను ఖచ్చితంగా గుర్తించి ప్రపంచానికి తెలియజేసిన సీనియర్ జర్నలిస్ట్ రెంటాల జయదేవ్ గారికి థ్యాంక్స్ చెబుతున్నాను '' అన్నారు. ఛాంబర్ సెక్రెటరీ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ.. ''ఇవాళ సినిమా పుట్టిన రోజు. ఫస్ట్ టాకీ ఫిల్మ్ భక్త ప్రహ్లాద. ఈచిత్రానికి హెచ్.ఎమ్ రెడ్డి దర్శకుడు. ఈ చిత్రానికి ముందు వేరే వేరే డేట్ అనుకునేవాళ్లం. రెంటాల జయదేవ్ గారు పరిశీలించి ఈ రోజు అని చెప్పడంతో సెలబ్రేట్ చేసుకుంటున్నాం. భక్త ప్రహ్లాద కంటే ముందే కాళిదాసు అనే సినిమా 1931లో వచ్చింది. కాళిదాసు చిత్రంలో నాలుగు రీళ్లు తెలుగులోనే పాటలు, డైలాగులు ఉండి.. తెలుగు దర్శకుడు హెచ్.ఎమ్ రెడ్డి దర్శకుడు.. తెలుగువాడైన గంగాధర్ హీరోగా నటించారు. తర్వాత మూడు రీళ్లు తమిళ్ లో ఉండటం కనిపిస్తుంది. ఈ కారణంగా కాళిదాసును తమిళ్ వాళ్లు వాళ్ల సినిమాగా చెప్పుకుంటున్నారు. కానీ వాస్తవంగా కాళిదాసు మన తెలుగు సినిమా. ఫస్ట్ హిందీ టాకీ మూవీ ఆలం ఆరా లో మన ఎల్వీ ప్రసాద్ గారు నటించారు. తెలుగు ఫస్ట్ టాకీ భక్త ప్రహ్లాద, తెలుగు, తమిళ్ ఫస్ట్ టాకీ కాళిదాసు.. ఈ మూడు చిత్రాల్లోనూ ఎల్వీ ప్రసాద్ గారు నటించారు. ఆయన ఆ రోజుల్లో మూకీ నుంచి టాకీ వరకూ యాక్ట్ చేసి.. చాలా కష్టపడి.. ఏడు రోజులు భోజనం లేకుండా బ్రతికి ఈ రోజు ఇంత స్థాయికి వచ్చిన గొప్ప వ్యక్తి ఎల్వీ ప్రసాద్. ఆయనే ఎన్టీ రామారావుగారిని పరిచయం చేశారు. ఇవాళ ప్యాన్ ఇండియా అంటున్నాం. కానీ ఆ రోజుల్లో పాతాళ భైరవి ఎన్టీఆర్ నటించిన 6వ సినిమా. ఇది ఆ రోజుల్లోనే తెలుగు, తమిళ, హిందీ భాషల్లోనూ సూపర్ హిట్ అయ్యి ప్యాన్ ఇండియా సినిమా అనిపించుకుంది. మొదటి తరాల్లో సన్నగా ఉన్నవారికే అవకాశాలు అనుకున్నారు. కానీ తర్వాత ఎన్టీఆర్ లాంటి భారీ మనుషులు, నాగేశ్వరరావు లాంటి వ్యక్తులు వచ్చినప్పుడూ కొన్ని విమర్శలు వచ్చినా.. తర్వాత ఆ ఇద్దరూ తెలుగు సినిమాకు రెండు కళ్లుగా మారడం అనే చరిత్ర చూశాం. ఇక రాజకీయాల్లో ఎన్టీఆర్ సృష్టించిన చరిత్ర గొప్పదే. ఎలా చూసినా ప్రపంచ వ్యాప్తంగా తెలుగు సినిమా గొప్పదనం వ్యాపించి ఉన్న విషయాన్ని మనం గర్వంగా చెప్పుకుందాం.. '' అన్నారు. సీనియర్ నటులు, నిర్మాత మురళీ మోహన్ మాట్లాడుతూ.. ''అందరికీ నమస్కారం. ఇవాళ సంతోషకరమైన దినం. ఎప్పటి నుంచో చేసుకోవాల్సిన పండగ. ఇప్పటికైనా నిర్వహిస్తున్నందుకు సంతోషం. మనమంతా ఇండస్ట్రీ మీద బ్రతుకుతున్నవాళ్లం. ఒకప్పుడు నాగేశ్వరరావుగారు ఒక మాట అన్నారు. మేం వచ్చినప్పుడు చాలా పెద్ద పోటీ ఉండేది. మాకు సంస్కృతం మాట్లాడటం రాదు.. అప్పుడు వాళ్లు పాటలు కూడా పాడుకున్నారు. మాకు అవేవీ రాకున్నా.. ఎంతో హార్డ్ వర్క్ చేసి తర్వాత తరాలకు ఓ రోడ్ వేశాం. దానిపై మీరంతా హ్యాపీగా వెళుతున్నారు అన్నారు. అది నిజం. అలాంటి మహనీయులు చేసిన కృషే ఇది. మనం గర్వంగా చెప్పుకోదగ్గ వ్యక్తుల్లో ఎల్వీ ప్రసాద్ గారు ఆద్యుడు అని చెప్పాలి. ఆయనతో పాటు ఎందరున్నా.. ఎల్వీ ప్రసాద్ గారు హిందీ, బెంగాలీ చిత్రాల్లోనూ నటించి దర్శకుడు గానూ రాణించి సినిమా స్థాయిని పెంచారు. ఇవాళ రాజకీయ నాయకులకంటే సినిమా వాళ్లకే ప్రజల్లో ఆదరణ ఎక్కువ. రాజకీయ నాయకుడు పదవికాలం పూర్తయ్యాక ప్రజల్లో ఆదరణ ఉండదు. క్రీడాకారులకు కూడా ఆదరణ అంతంత మాత్రమే. సినీ నటులు మాత్రం ఎప్పుడు ప్రేక్షకుల హృదయాల్లో ఉంటారు. ఫిబ్రవరి 6న తెలుగు సినిమా దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనందంగా ఉంది. మద్రాసులో ఉన్నప్పుడు మేం సినిమా కులమని గర్వంగా చెప్పుకునేవాళ్లం. అలాంటి సినిమాకు సంబంధించి ప్రతి సంవత్సరం పండగ చేసుకోవాలి. ఇప్పటికైనా చేస్తున్నందుకు అందరినీ అభినందిస్తున్నాను. సినిమా పరిశ్రమలో అన్ని విభాగాల వాళ్లు సమన్వయం చేసుకుని నిర్వహిస్తే ఇంకా బావుంటుంది. తెలుగు సినిమాకు సంబంధించి భక్త ప్రహ్లాద ఫైనల్. ఫిబ్రవరి 6 అనే డేట్ బావుంది. మనమంతా సినిమా ప్రపంచంలో ఉన్నాం అని చెప్పుకోవడానికి గర్వపడాలి. ఎంతోమంది నిర్మాతల కృషి వల్లే మనమంతా ఈ స్థాయిలో ఉన్నాం. వచ్చే యేడాది ఈ పండగను గ్రాండ్ గా నిర్వహించుకుందాం.. '' అన్నారు.

మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మాదాల రవి మాట్లాడుతూ.. ''అందరికీ నమస్కారం. ఒక మనిషి పుట్టిన రోజునే గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకుంటారు. సిల్వర్ జూబ్లీ అని గోల్డెన్ జూబ్లీ అని. అలాంటిది ఒక పెద్ద పరిశ్రమ.. సినిమా పుట్టిన రోజు. మొట్టమొదటిసారిగా ఒక తెలుగు సినిమా థియేటర్ లో విడుదలైన రోజు. భక్త ప్రహ్లాద రిలీజ్ అయిన రోజు అంటే ఫిబ్రవరి 6న తెలుగు సినిమా పుట్టిన రోజుగా జరుపుకోవాలని నిర్ణయించడం గొప్ప విషయం. నాటి నుంచి నేటి వరకూ ఎందరో గొప్ప నటులు వచ్చారు. ఎన్టీఆర్, ఏఎన్నార్ ఇండస్ట్రీ రెండు కళ్లు అని చెప్పుకుంటాం. వీరిలాంటి ఎందరో మహా నటులు, దర్శకులు, రచయితలు, నిర్మాతలు, గాయకులు.. మొత్తం 24 క్రాఫ్ట్స్ లో లెజెండ్స్ తో నిండిపోయింది. తెలుగు సినిమా ఇవాళ దశదిశలా వ్యాపించింది. తెలుగు సినిమా ఇప్పుడు ప్రపంచ సినిమా అయింది. అందుకు కారణం గొప్ప టెక్నీషియన్స్, దర్శకుల వల్లే అయింది. ఒకప్పుడు మనల్ని మదరాసీలు అనేవాళ్లు. అలాంటిది మన సినిమా వైపు యావత్ ప్రపంచ చూస్తోంది. ఈ ఖ్యాతిని పెంచడానికి ఎన్టీఆర్ కాలంనాటి నుంచి ప్రయోగాలు జరుగుతూనే ఉన్నాయి. తెలుగు సినిమా ఈ వందేళ్లో రంజింప చేయడమే కాదు.. ఆలోచింప చేయడంతో పాటు చైతన్యం తీసుకు వచ్చే ప్రయత్నమూ చేసింది. సమాజం మార్పు సినిమా వల్ల తెలుస్తుంది. ఇలాంటి ఎన్నో గొప్ప అంశాలతో ముడిపడి ఉన్న తెలుగు సినిమా పుట్టిన రోజును అన్ని సంఘాలూ కలిసి గ్రాండ్ గా నిర్వహించుకోవాలని.. ఈ పుట్టిన రోజు సందర్భంగా మా మా అసోసియేషన్ నుంచి అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను..'' అన్నారు.

దర్శకుల సంఘం అధ్యక్షుడు వీర శంకర్ మాట్లాడుతూ.. ''మన తెలుగు టాకీ సినిమా పుట్టిన రోజు శుభాకాంక్షలు. థియేటర్స్ లోని గేట్ కీపర్స్ నుంచి మేకర్స్ వరకూ అందరికీ ఇది పెద్ద పండగ. ఈ యేడాది ఛాంబర్ ఈ పండగను నిర్వహించాలని నిర్ణయించడం గొప్ప విషయం. మన దేశం నుంచి ఆగస్ట్ 15 ను ఎంత గొప్పగా జరుపుకుంటామో.. అలా తెలుగు సినిమా పుట్టిన రోజును కూడా జరుపుకోవాలని కోరుకుంటున్నాను. అలాగే వచ్చే యేడాది గ్రాండ్ గా నిర్వహించాలని నిర్ణయించిన సందర్భంగా మా దర్శకుల సంఘంకి ఎలాంటి బాధ్యత ఇచ్చినా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఈ రోజును వెలికి తీసే పరిశోధన చేసిన రెంటాల జయదేవ్ గారికి కృతజ్ఞతలు. కాళిదాసును తెలుగు సినిమా అని చెప్పుకోవడంలో కొంత వెనకబడ్డాం అనే చెప్పాలి. మొదటిసారిగా తెలుగు డైలాగులు స్క్రీన్ పైన వినిపించిన చిత్రం కాళిదాస్ కాబట్టి ఆ చిత్రాన్ని కూడా మనం ఓన్ చేసుకోవాలి. తెలుగు సినిమాకు పితామహుడైన హెచ్.ఎమ్ రెడ్డి ఆ రోజున చేసిన ప్రయత్నమే ఈ పండగకు ఆద్యం.

సినిమా చాలా శక్తివంతమైనది. ఒకప్పుడు రైతుబిడ్డ అనే చిత్రాన్ని చల్లపల్లి రాజా వారు నిర్మించారు. ఆ సినిమా చూసిన జనం రాజా వారిపైనే తిరుగుబాటు చేశారు. సినిమాకు అంత శక్తి ఉంది. క్రైమ్ సినిమాకు ముందు తర్వాత ఉంది. సినిమాల వల్ల క్రైమ్ పెరగడం లేదు. మనుషుల్లో ఉన్న నేర ప్రవృతినే సినిమాల ద్వారా చూపిస్తున్నాం. సినిమాలు సమాజాన్ని చెడగొట్టవు. సినిమా వాళ్ల గురించి తక్కువగా మాట్లాడే వారిపై ఫిల్మ్ ఛాంబర్ , నిర్మాతల మండలి కఠినంగా వ్యవహరించాలని కోరుకుంటున్నా'' అన్నారు.

తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ కార్యదర్శి అనుపమ్ రెడ్డి మాట్లాడుతూ.. ''అందరికీ తెలుగు సినిమా పుట్టిన రోజు శుభాకాంక్షలు. ఇది సాధారణంగా నిర్వహించాం. ఇవాళ బీజం వేశాం. రాబోయే రోజుల్లో మహా వృక్షంగా మారి అందరికీ తెలుగు సినిమా గొప్పదనం తెలిసేలా నిర్వహిస్తాం. ఈ సందర్భంగా రెంటాల జయదేవ్ గారికి ధన్యవాదాలు'' అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ భరత్ భూషణ్, ముత్యాల రాందాస్, నిర్మాత ఆచంట గోపీనాథ్, తుమ్మలపల్లి రామ సత్యనారాయణ, పద్మజ, సీనియర్ ప్రొడ్యూసర్ వేమూడు సత్యనారాయణ, నిర్మాత సాంబశివ రావు, ఫైటర్స్ యూనియన్ సెక్రటరీ అలెక్స్, శ్రీనివాస్, బి. బాపిరాజు, కే అమ్మిరాజు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఫిబ్రవరి 6.. తెలుగు సినిమా పుట్టిన రోజుగా చేయాలని నిర్ణయించింది తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్. ఇకపై ప్రతి యేడాది ఈ రోజును తెలుగు సినిమా పుట్టిన రోజుగా నిర్వహించాలని నిర్ణయించారు. ప్రభుత్వం అందించే అవార్డులతో పాటు, ఛాంబర్ తరఫు నుంచి వివిధ కేటగిరీల్లో అవార్డులు కూడా అందించాలనే నిర్ణయం జరిగింది. తెలుగు సినిమా పుట్టినరోజున ప్రతి సినిమా నటుడు ఇంటిపై, థియేటర్ల వద్ద ప్రత్యేకంగా జెండా ఆవిష్కరించాలని నిర్ణయం జరిగింది. ఈ జెండా రూపకల్పన బాధ్యతను సీనియర్ రచయిత పరిచూరి గోపాలకృష్ణకు అప్పగించింది ఫిల్మ్ ఛాంబర్. తొలి తెలుగు టాకీ సినిమాకు సంబంధించి వివరాలను ఎంతో రీసెర్చ్ చేసి భక్త ప్రహ్లాద గురించి తెలిపిన సీనియర్ జర్నలిస్ట్ రెంటాల జయదేవ కృషిని గుర్తు చేసుకుంటూ.. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ భరత్ భూషణ్ ఆధ్వర్యంలో ఇదే వేదికపై ఆయన రచించిన 'మన సినిమా ఫస్ట్ రీల్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది.




## అందరూ దయతో ఉండండి
## రష్మిక ఇంట్రెస్టింగ్ పోస్ట్

ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే రష్మిక తాజాగా పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. తన సినిమా విశేషాలు పంచుకునే ఆమె తాజాగా దయగా ఉండండి అంటూ పోస్ట్ పెట్టారు. 'ఈ రోజుల్లో అందరిలో దయ తగ్గిపోతోంది. నేను మాత్రం అందరినీ ఒకేలా చూస్తాను. మీరంతా కూడా అలానే ఉండండి. ఒకరిపై ఒకరు దయతో ఉండండి' అని రాసుకొచ్చారు. తాను ధరించిన టీ షర్ట్ మీద కూడా దయ అనే రాసి ఉంది. దీంతో ఈ పోస్ట్‌పై నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు. తాజాగా రష్మిక, విజయ్ దేవరకొండ జిమ్‌లో కలిసి కనిపించిన వీడియో వైరలైన విషయం తెలిసిందే. అయితే, జిమ్‌లో నుంచి బయటకు వచ్చిన విజయ్ కారులో కూర్చోగా.. రష్మిక కాలికి ఉన్న గాయం కారణంగా ఇబ్బందిపడుతూ కారు ఎక్కారు. ఈ వీడియోపై కొందరు విజయ్‌ను విమర్శిస్తున్నారు. రష్మికకు సాయం చేయొచ్చు కదా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రష్మిక పోస్ట్ వైరల్‌గా మారింది. ఇక సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం రష్మిక నటించిన ఛావా విడుదలకు సిద్ధమైంది. ఛత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడు శంభాజీ మహారాజ్ జీవితాధారంగా రూపొందుతున్న చిత్రమే 'ఛావా'. శంభాజీ మహారాజ్‌గా విక్కీ కౌశల్, ఆయన భార్య పాత్రలో రష్మిక నటించారు. ఫిబ్రవరి 14న సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. దీనితో పాటు సల్మాన్ ఖాన్ సరసన 'సికందర్'లో నటిస్తున్నారు. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో ఇది రానుంది. అలాగే వీటితో పాటు 'థామ', 'కుబేర', 'ది గర్ల్‌ఫ్రెండ్', 'రెయిన్ బో' చిత్రాలతోనూ రష్మిక బిజీగా ఉన్నారు.

## 'రానా నాయుడు 2', 'టెస్ట్' వంటి అద్భుతమైన కంటెంట్‌తో అలరించేందుకు రెడీ అయిన నెట్ ఫ్లిక్స్



నెట్ ఫ్లిక్స్ నుంచి ఈ ఏడాది అద్భుతమైన వెబ్ సిరీస్, అందరినీ అలరించే కంటెంట్ రాబోతోంది. ఈ ఏడాదిలో తమ నుంచి వచ్చే ప్రాజెక్టుల వివరాల్ని నెట్ ఫ్లిక్స్ ప్రకటించింది. కామెడీ, ఫ్యామిలీ, యాక్షన్, రొమాన్స్, స్పోర్ట్స్ డ్రామా ఇలా అన్ని జానర్లను టచ్ చేస్తూ నెట్ ఫ్లిక్స్ ఈ ఏడాది ఊహించని స్థాయిలో వినోదాన్ని పంచేందుకు రెడీగా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా 700 మిలియన్లకు పైగా వీక్షకులను సంపాదించుకున్న నెట్ ఫ్లిక్స్ ఈ ఏడాది సరి కొత్త కంటెంట్‌ను పంచేందుకు రెడీ అయింది. మాధవన్, సిద్దార్థ్, నయనతార, మీరా జాస్మిన్ వంటి అద్భుతమైన తారాగణంతో ఎస్. శశికాంత్ 'టెస్ట్' అనే సిరీస్‌ను తెరకెక్కిస్తున్నారు. ఏ వైనాట్ స్టూడియో బ్యానర్ మీద చక్రవర్తి రామచంద్ర, ఎస్. శశికాంత్ నిర్మిస్తున్నారు. జీవితమే ఓ ఆట అనే కాన్సెప్ట్‌తో ఈ 'టెస్ట్' రాబోతోంది. భిన్న మనస్తత్వాలు, భిన్న దారుల్ని ఎంచుకున్న ముగ్గురు వ్యక్తుల జీవితాల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. లవ్, అంతులేని కలలు, లక్ష్యాలు, కోరికలు, క్రికెట్ వంటి ఎమోషన్స్ చుట్టూ ఈ సిరీస్ తిరుగుతుంది. నెట్ ఫ్లిక్స్‌తో కలిసి ఈ సిరీస్‌ను అందరికీ అందిస్తుండటం ఆనందంగా ఉందని నెట్ ఫ్లిక్స్ ఇండియా కంటెంట్ వైస్ ప్రెసిడెంట్ మోనిక షెర్గిల్ అన్నారు.




## రానా నాయుడు సీజన్-2 కూడా రెడీ అయింది

రానా నాయుడు ఫస్ట్ సీజన్‌కు వచ్చిన ఆదరణ అందరికీ తెలిసిందే. ఇక ఈ రెండో సీజన్‌లో రానా నాయుడికి ఎదురైన కొత్త సమస్య ఏంటి? తన ఫ్యామిలీని రక్షించుకునేందుకు రానా నాయుడు ఏం చేశారు? గతంలో చేసిన పనుల వల్ల ఏర్పడిన ఈ కొత్త సమస్యలు ఏంటి? అనే ఆసక్తికరమైన అంశాలతో రెండో సీజన్ ఉంటుంది. లోగో మోటివ్ గ్లోబల్ మీడియా నిర్మాత సుందర్ అరోన్ మాట్లాడుతూ.. 'రానా నాయుడు రెండో సీజన్‌ను అందరి ముందుకు తీసుకు వస్తున్నందుకు నాకు ఆనందంగా ఉంది. ఫస్ట్ సీజన్ కంప్లీట్ అయిన వెంటనే ఈ రెండో సీజన్ పనులు ప్రారంభించాం. ఈ రెండో సీజన్ స్టోరీ, స్క్రీన్ ప్లే, పెట్టిన బడ్జెట్ చూసి ఆడియెన్స్ ఫిదా అవుతారు. నెట్ ఫ్లిక్స్ సహకారంతో ఈ రెండో సీజన్‌ను అద్భుతంగా తెరకెక్కించాం. ఈ రెండో సీజన్ చూసిన తరువాత ఆడియెన్స్ అంతా ఆశ్చర్యపోతారు. ఎదురు చూపులకు తగ్గ ప్రతిఫలం దక్కిందని చెబుతారు' అని అన్నారు.

## లవ్‌యాపా అంటూ వస్తోన్న ఖుషీ కపూర్

'లవ్‌యాపా' అంటూ యూత్‌ఫుల్ లవ్‌స్టోరీతో పలకరించనున్నారు ఖుషీ కపూర్. ఆమె ప్రధానపాత్రలో నటించిన ఈ చిత్రం ఫిబ్రవరి 7న విడుదల కానుంది. తాజాగా ఈ చిత్రబృందానికి విషెస్ చెప్పిన జాన్వీకపూర్ తన చెల్లి ఖుషీని చూస్తుంటే గర్వంగా ఉందన్నారు. 'ఎంత కష్టమైనప్పటికీ నీకు నచ్చిన దాన్ని చాలా నిజాయితీగా, శ్రద్ధగా చేస్తున్నందుకు నిన్ను చూస్తుంటే ఎంతో గర్వంగా ఉంది ఖుషీ. వినోదం, హాస్యంతో పాటు ఎమోషనల్ సన్నివేశాలతో కూడిన ఈ రొమాంటిక్ కామెడీ చిత్రం 7 నుంచి అన్ని థియేటర్‌లలో సందడి చేస్తుంది. నేను ఈ సినిమా చూసి కచ్చితంగా భావోద్వేగానికి గురవుతాను. ఎందుకంటే ఎమోషనల్ సీన్స్‌లలో నా ఖుషీ ఏడవడం బిగ్‌స్క్రీన్‌పై చూసినప్పుడు తట్టుకోలేను' అని రాసుకొచ్చారు. 'లవ్‌యాపా' స్పెషల్ టీ షర్ట్ వేసుకున్న జాన్వీ.. తన సినిమాల విడుదల తేదీలలో ఖుషీని కూడా తన ఫొటో ఉన్న టీ షర్ట్ ధరించాలని కోరారు. 2023లో 'ది ఆర్చిస్'తో హీరోయిన్‌గా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చారు ఖుషీ కపూర్ . ఆ చిత్రంతో ప్రశంసలు అందుకున్నారు. ఇప్పుడు 'లవ్‌యాపా' అంటూ పలకరించేందుకు సిద్ధమయ్యారు. ప్రదీప్ రంగనాథన్ స్వీయ దర్శకత్వంలో తమిళంలో సూపర్‌హిట్ అందుకున్న చిత్రం 'లవ్ టుడే' . నేటితరం యువతీ యువకుల ప్రేమకథతో దీనిని రూపొందించారు. ఇప్పుడిదే చిత్రానికి రీమేక్‌గా 'లవ్‌యాపా' సిద్ధమైంది. అద్వైత్ చందన్ దర్శకత్వం వహించారు. ప్రదీప్ రంగనాథన్ నిర్మాతగా వ్యవహరించారు.



## కోబలితో మరో విజయం అందుకున్న నిర్మాత తిరుపతి శ్రీనివాసరావు

టి ఎస్ఆర్ మూవీ మేకర్స్ అధినేత తిరుపతి శ్రీనివాసరావు నిర్మించిన కొబలి వెబ్ సిరీస్ ఈ నెల 4 నుంచి డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ అవుతోంది ఏడు భాషల్లో విడుదలైన కోబలి.. అన్ని భాషల్లోనూ సూపర్ హిట్ అనిపించుకుంటోంది. ఈ సిరీస్ కు ఇంత మంచి రెస్పాన్స్ రావడం పట్ల నిర్మాత తిరుపతి శ్రీనివాసరావు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.కోడూరు గ్రామానికి చెందిన తిరుపతి శ్రీనివాస రావు టిఎస్ఆర్ అనే బ్యానర్ ను స్థాపించి ఇంతకు ముందు 'తికమక తాండ'అనే చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రంతో ఆయన కొడుకులను హీరోలుగా పరిచయం చేస్తూ నిర్మించిన తికమకతాండ రెండు తెలుగు రాష్ట్రాల్లో 130కి పైగా థియేటర్స్ లో విడుదలై మంచి విజయం సాధించింది. తర్వాత స్ట్రీమింగ్ పార్టనర్ ఆహాలోనూ ఆకట్టుకుంటోంది.మొదటి సినిమా ఇచ్చిన ఉత్సాహంతోనే కోబలి వెబ్ సిరీస్ ను నిర్మించారు. ఈ సిరీస్ ప్రపంచ వ్యాప్తంగా ఏడు భాషల్లో విడుదలైంది. వీటిలో తెలుగు , హిందీ , తమిళ్ , మలయాళం , కన్నడ , బెంగాలీ , మరాఠీ భాషల్లో డిస్నీ హాట్ స్టార్ లో స్ట్రీమ్ అవుతోందిప్పుడు. 'కోబలి' సిరీస్ లో రవి ప్రకాష్, రాకీ సింగ్, తరుణ్ రోహిత్, శ్రీతేజ్, శ్యామల, యోగి ఖత్రి తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఫ్యాక్షన్ డ్రాప్ లో రివెంజ్ యాక్షన్ డ్రామాగా రూపొందిన ఈ సిరీస్ కు ఆడియన్స్ నుంచి గొప్ప స్పందన వస్తోంది. డిస్నీ ప్లస్ లో ఇలాంటి కంటెంట్ ఇంతకు ముందు చూడలేదు అనేలా యాక్షన్ సీక్వెన్స్ లను రూపొందించారు. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో సాగే ఈ రివెంజ్ డ్రామాలోని ఇంటెన్స్ కు ప్రేక్షకులకు ఫిదా అవుతున్నారు. రేవంత్ లెవక డైరెక్ట్ చేసిన ఈ సిరీస్ తో ఇన్నాళ్లూ క్యారెక్టర్ ఆర్టిస్ట్ గానే కనిపించిన రవి ప్రకాష్ మెయిన్ లీడ్ కు వచ్చి అద్భుతంగా ఆకట్టుకున్నాడు. యాక్షన్, ఎమోషనల్ సీన్స్ లో అతని నటన కట్టిపడేస్తుంది. ఫ్యాక్షన్ నేపథ్యంలో సినిమాల్లో రివెంజ్ అనేది కామన్ గానే ఉన్నా.. ఈ సిరీస్ లోని రివెంజ్ కు సంబంధించిన ప్లాట్ సరికొత్తగా ఉండటంతో ప్రేక్షకులు మరింత థ్రిల్ అవుతున్నారు.



### బలగం వేణు. .ఎల్లమ్మకు సర్వం సిద్ధం

బలగం సినిమాతో దర్శకుడిగా మారి తోలి ప్రయత్నంలోనే సూపర్ హిట్ కొట్టి బలగం వేణుగా గుర్తింపు తెచ్చుకున్నాడు. 2023 లో విడుదలైన ఈ సినిమా ప్రశంసలతో పాటు కాసుల వర్షం కురిపించింది . వేణు ఈ చిత్రానికి గాను జాతీయ అవార్డు సైతం అందుకున్నాడు. ఇదిలా ఉండగా ఈ సినిమా రిలీజ్ అయి చాలా కాలం అవుతున్నా కూడా మరో సినిమాను పట్టాలెక్కించలేదు ఈ దర్శకుడు. బలగం సినిమాను నిర్మించిన దిల్ రాజు బ్యానర్ లోనే తన రెండవ సినిమా చేయాల్సి ఉ ంది.అయితే ఈ కథ అందరి చుట్టూ తిరిగి ÷నైల్ గా యంగ్ హీరో నితిన్ దగ్గరకు వచ్చి చేరింది. పలు మార్పులతో మొత్తానికి ఈ సినిమా అక్కడ ఓకే అయింది. ఈ కథకు నిర్మాత దిల్ రాజు ఇప్పటికే యల్లమ్మ అనే టైటిల్ ను రిజిస్టర్ చేసి ఉంచారు. ప్రస్తుతం నితిన్ చేస్తున్నరాబిన్ హుడ్, తమ్ముడు సినిమాలు చివరి దశ షూట్ లో ఉన్నాయి. ఇక ఇప్పుడు వేణు దర్శకత్వంలో ఎల్లమ్మ సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్లేందుకు రెడీ అవుతున్నాడు నితిన్.



## వరుస ప్రాజెక్టులతో దూసుకు పోతోన్న తిరువీర్

జార్జ్ రెడ్డి, పలాస 1978 వంటి చిత్రాలలో తన దైన నటనతో ప్రేక్షకుల హృదయాల్లో మంచి స్థానాన్ని సంపాదించుకున్నారు తిరువీర్. ఆ తరువాత మసూద, పరేషన్ వంటి చిత్రాలలో ప్రధాన పాత్రలో ప్రేక్షకులను మరింతగా మెప్పించారు. ఇక తిరువీర్ కెరీర్‌లో మసూద బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ప్రస్తుతం తిరువీర్ పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం తిరువీర్ 'ది గ్రేట్ ప్రీ-వెడ్డింగ్ షో' అనే చిత్రంలో ఫోటోగ్రాఫర్ పాత్రలో కనిపించనున్నారు. రాహుల్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్టైనర్‌గా ఉండబోతోంది. తిరువీర్ తన కొత్త చిత్రం గురించి మాట్లాడుతూ.. "వెడ్డింగ్ ఫోటోగ్రాఫర్ పాత్రను పోషించడం చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. మొబైల్‌తో చాలాసార్లు ఫోటోలు తీశాను. కానీ ఇలా ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్‌గా నటించడం చాలా కొత్తగా, ఛాలెంజింగ్‌గా అనిపిస్తోంది. స్టిల్స్ ఎలా పెట్టించాలి, కెమెరాను ఎలా పట్టుకోవాలి ఇలా చాలా విషయాల్ని నేర్చుకున్నాను. అందరినీ ఎంటర్టైన్ చేసేలా ఈ చిత్రం ఉంటుంద'ని అన్నారు. రీసెంట్‌గా ఈ మూవీ షూటింగ్ అరకులో జరిగింది. అక్కడి చలి తీవ్రతను తట్టుకుని మరి టీం అంతా ఎంతో కష్టపడి సినిమాను షూట్ చేశారు. ఈ సినిమాతో పాటుగా తిరువీర్ 'భగవంతుడు' అనే మరో ప్రాజెక్ట్‌ని కూడా చేస్తున్నారు. ప్రస్తుతం ఈ రెండు చిత్రాలకు సంబంధించిన షూటింగ్‌తో తిరువీర్ ప్రస్తుతం బిజీగా ఉన్నారు. తిరువీర్ తన కొత్త సినిమాల గురించి మాట్లాడుతూ..'మసూద తర్వాత చాలా సెలెక్టివ్‌గా సినిమాల్ని, కథల్ని ఎంచుకుంటున్నాను. నాకు సరిపోయే కథల్ని మాత్రమే సెలెక్ట్ చేసుకుంటున్నాను. నేను స్టేజ్ ఆర్టిస్ట్‌ని కావడంతో ఆయా పాత్రలకు న్యాయం చేయగలుగుతున్నాను. దర్శకనిర్మాతలు నా కోసం పాత్రలు, కథలు రాస్తుండటం ఆనందంగా ఉంది. ఇదే ఓ నటుడికి గొప్ప విజయం' అని అన్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756